సప్తగిరి రియల్ ఎస్టేట్
క్లియర్ టైటిల్ డీలింగ్ మా ప్రత్యేకత.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

సప్తగిరి శ్రీనిలయ
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 19 | సంచిక : 66 | వెల : 4 | బుధవారం 19 ఫిబ్రవరి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

## సైబర్ సెక్యూరిటీ కాంక్లేవ్‌ను
# ప్రారంభించనున్న సీఎం

**హైదరాబాద్:** ప్రతిష్టాత్మక సైబర్ సెక్యూరిటీ కాంక్లేవ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం ప్రారంభించనున్నారు. సీఎంతోపాటు ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సీనియర్ పోలీస్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో సైబరాబాద్ పోలీస్ సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగుతుంది. రెండు రోజుల పాటు జరగనున్న ఈ కార్యక్రమంలో డిజిటల్ భద్రత, భవిష్యత్తుపై సైబర్ సెక్యూరిటీ కాంక్లెవ్‌లో చర్చ జరుగుతుంది. ఈ చర్చల్లో సైబర్ సెక్యూరిటీ నిపుణులు, లా ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు, విద్యార్థులు పాల్గొననున్నారు. గత ఏడాది దేశ వ్యాప్తంగా రూ. 22,812 కోట్ల రూపాయల సైబర్ క్రైమ్ జరిగింది. ఒక్క తెలంగాణ లోనే లక్షా 20 వేల 869 మంది సైబర్ నేరాల బారినపడ్డారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ద్వారా 17,912 మంది బాధితులకు రూ.183 కోట్లను




తిరిగి ఇప్పించారు. తెలంగాణలో పెరుగుతున్న సైబర్ నేరాలు హెచ్చరికలా తీసుకోవాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర డిజిటల్ మౌలిక సదుపాయాలను భద్రపరచడం చాలా కీలకం. సైబర్ నేరాల నివారణ కోసమే ప్రవేశపెట్టింది. జనవరి 27న షీల్డ్ 2025 ప్రకటన జరిగింది. ప్రారంభ ఎడిషన్, షీల్డ్ 2025 ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సంయుక్తంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ ఎకోసిస్టమ్‌ను మెరుగుపరచడానికి ఒక పరివర్తన వేదికగా పనిచేయాలని లక్ష్యంగా పెట్టుకు ంది.తెలంగాణ డిజిటల్ సెక్యూరిటీ ల్యాండ్‌స్కేప్‌ను మెరుగు పరచడానికి ఒక సంఘటిత ప్రయత్నానికి నాంది పలికింది. ఇందులో న్యాయ శాస్త్ర నిపుణులు, విద్యాసంస్థలు, ఎన్జీవోలు, సంస్థలు, గ్లోబల్ టెక్నాలజీ లీడర్‌లు, ప్రభుత్వ సంస్థలు భాగస్వా మ్యంగా ఉన్నాయి. బ్లాక్‌చెయిన్, డిజిటల్ ఫోరెన్సిక్స్, రాన్స మ్‌వేర్, క్రిప్టోకరెన్సీ, డీప్ ఫేక్‌లు, సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం, సైబర్‌క్రైమ్‌లకు ఆల్-డ్రైవెన్ సొల్యూషన్స్, నేషన్ అండ్ ఇండస్ట్రీ ల్యాండ్-స్టేట్ నటీనటుల కోసం సైబర్‌సెక్యూరిటీ పునరుద్ధరణ వంటి క్లిష్టమైన అంశాలను ఇందులో కవర్ చేస్తారు.

## ఏపీ జలదోపిడిని అడ్డుకోండి..
### వెంటనే కేంద్రానికి ఫిర్యాదు చేయండి:సీఎం రేవంత్



**హైదరాబాద్:** కృష్ణా నది నుంచి కేటాయించిన వాటా కంటే ఎక్కువ నీటిని తీసుకున్నందుకు ఆంధ్రప్రదేశ్ పై కేంద్రానికి ఫిర్యాదు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయిం చింది. ఏపీ చర్యను తీవ్రంగా పరిగణించించిన సీఎం రేవంత్ రెడ్డి.. కృష్ణానీటిని అధికంగా వినియోగిం చిన ందుకు ఆంధ్రపదేశ్ పై కేంద్రానికి ఫిర్యాదు చేయాలని సోమవారం నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఏపీ తనవాట కంటే ఎక్కువ నీటిని వినియోగించకుండా ఆపాల్సిన బాధ్యత కేంద్రం తీసుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు. టెలిమెట్రీ వ్యవస్థే పరిష్కారం నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డితో జరిగిన సమీక్షా సమావేశంలో.. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నుంచి కృష్ణా నీటిని వినియోగి ంచుకోవడంలో మరింత అప్రమత్తంగా ఉండాలని ఆయన నీటి పారుదల శాఖ అధికారులను కోరారు. ఆంధ్రప్రదేశ్ తన నిర్దేశించిన కోటా కంటే ఎక్కువ నీటిని వినియోగించకుండా నిరోధించడానికి టెలిమెట్రీ వ్యవస్థ మాత్రమే పరిష్కారమని ఆయన భావించారు. టెలిమెట్రీ వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన నిధులలో ఏపీ ప్రభుత్వం తన వాటాను చెల్లించడానికి ముందుకు రావడం లేదని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. టెలిమెట్రీ వ్యవస్థ అమలుకు అవసరమైన అన్ని నిధులను తెలంగాణ ప్రభుత్వం చెల్లిస్తోందని, టెలిమెట్రీకి అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని తెలియజేస్తూ కృష్ణా నది నిర్వహణ బోర్డుకు వెంటనే లేఖ రాయాలని నీటిపారుదల ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జాను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## మీకు ముందుంది మృత్యుకుంభ్...
### మమతకు అఖిల భారత సంత్ సమితి వార్నింగ్



**పశ్చిమబెంగాల్ :** ప్రయాగ్‌రాజ్‌లో కనీవినీ ఎరుగని రీతిలో జరుగుతున్న మహాకుంభ్‌ను 'మృత్యు కుంభ్'గా సంబోధిస్తూ అసెంబ్లీలో తీవ్ర వ్యాఖ్యలు చేసిన పశ్చిమబెంగాల్ ముఖ్య మంత్రి మమతా బెనర్జీ పై విమర్శలు వెల్లువె త్తున్నాయి. బీజేపీతో పాటు పలు హిందూ ధార్మిక సంస్థలు మమత వ్యాఖ్యలను ఖండి స్తున్నాయి. మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలపై అఖిల్ భారతీయ సంత్ సమితి తీవ్ర ఆక్షేపణ తెలిపింది. మమతా బెనర్జీ రాజకీయ ఆశలకు రాబోయే పశ్చిమబెంగాల్ ఎన్నికలే చివరివవుతాయని హెచ్చరించింది.పశ్చిమబెంగాల్, జారా?ండ్, బీహార్, ఒడిశా హిందువులంతా మహాకుంభ్ అమృత స్నానాలకు తరలివచ్చారని, ఇంత పెద్దఎత్తున మహాకుంభ్‌రకు వస్తుండటంతో సహజంగానే మమతకు దిక్కుతోచడం లేదని అఖిల్ భారతీయ సంత్ సమితి చీఫ్ స్వామి జితేంద్రానంద సరస్వతి వ్యాఖ్యానించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలు ఆమె రాజకీయ ఆకాంక్షలకు 'మృత్యుకుంభ్' అవుతాయని హెచ్చరించారు. మమత ఏమన్నారు?పశ్చిమబెంగాల్ అసెంబ్లీలో మమతా బెనర్జీ మంగళవారంనాడు మాట్లాడుతూ, ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభ మేళా నిర్వహణలోపాలపై కూడా అక్కడి బిజేపీ ప్రభుత్వాన్ని, కేంద్ర ప్రభుత్వాన్ని మమత తప్పుపట్టారు. నిర్వహణా లోపాల వల్ల మహాకుంభ 'మృత్యుకుంభ్'గా మారుతోందంటూ విమర్శించారు. "ఇది మృత్యుకుంభ్... నేను మహాకుంభ్‌ను గౌరవిస్తాను, గంగామాతను

## సీఎం రేవంత్ రెడ్డి
# నిజాయితీ గల మోసగాడు
### - కేటీఆర్



**హైదరాబాద్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలం గాణ సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరి గారు. రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమన్‌గల్‌లో నిర్వహించిన రైతు మహాధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. పదేండ్ల పాటు కేసీఆర్ హయాంలో రైతు ఒక రాజులాగా బ్రహ్మాండంగా బతికాడు అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనతో ఏ వర్గమూ సంతోషంగా లేదని విమర్శి ంచారు. సీఎం రేవంత్ రెడ్డి నిజాయితీగల్ల మోసగాడు అని సెటైర్లు వేశారు.కేసీఆర్ హయాంలో రైతు రాజులా బతికాడని.. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక సోనియాగాంధీ పుట్టిన రోజు రెండుసార్లు వచ్చింది.. కానీ రుణమాఫీ 25 శాతం కూడా కాలేదని దుయ్యబట్టారు. 35 సార్లుఢిల్లీ విమానం ఎక్కారు.. 35 పైసలూ తీసుకురాలేదు. అప్పులు కట్టలేదని రైతుల తలుపులు ఎత్తుకెళ్లారు.. రేపో మాపో మహిళల పుస్తెలతాడు కూడా లాక్కెళ్లిపోతారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

మహిళలు స్కూటీలు ఏమైనయ్ అని ప్రశ్నించాలని.. స్కూటీలు లేవు కానీ లూటీ మాత్రం బాగా నడుస్తుందని అన్నారు.ంవంత్ రెడ్డికి రియల్ ఎస్టేట్ తప్ప స్టేట్ గురించి తెలియదని.. సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్‌తో పాటు సొంత ఊరు, అత్తగారి ఊరు కల్వకు ర్తిలో ఏమైనా చేశారా? అని అడగడానికి ఇక్కడకు వచ్చానన్నారు. కులగణన పేరుతో బీసీలను రేవంత్‌రెడ్డి మోసం చేశారని కేటీఆర్ ఆరోపించారు.

## పెద్దగట్టుకు ఎమ్మెల్సీ కవిత చౌడమ్మ తల్లికి బోనం



**సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా పెద్దగట్టు లింగమంతు స్వామి జాతర సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బోనం సమర్పించారు. మంగళవారం దురాజ్‌పల్లి సమీపాన జరుగుతున్న జాతరలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోన ం ఎత్తుకుని పెద్దగట్టుకు వెళ్లి చౌడమ్మ అమ్మ వారికి బోనం సమర్పించారు.బోనం సమర్పి ంచడం నా అదృష్టంచౌడమ్మ అమ్మవారి బోనం చెల్లించడం తన అదృష్టమని ఎమ్మెల్సీ కవిత అన్నారు. తెలంగాణ ప్రజలకు లింగమంతుల జాతర సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆ లిస్ట్ లో ఉన్నవారికే ఇందిరమ్మ ఇళ్లు..
# తొలిసారి జియో ఫెన్సింగ్..



**హైదరాబాద్:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలపై ఫోకస్ పెట్టింది. హామీ ఇచ్చినట్లుగానే ఒక్కో పథకాన్ని అమలు చేస్తూ వస్తోంది. ఇప్పటికే ఫ్రీ బస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు భరోసా అమలు చేయగా.. తాజాగా ఇందిరమ్మ ఇళ్ల పథకంపై రేవంత్ సర్కార్ దృష్టి సారించింది. జనవరి 21న ఈ పథకం ప్రారంభం అయింది. తాజాగా ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేసింది. ఇప్పటికే ఈ స్కీం కోసం దరఖాస్తులు భారీగా వచ్చాయి. దీంతో వచ్చిన అప్లికేషన్స్ ను మూడు భాగాలుగా చేశారు అధికారులు. సొంత స్థలం ఉండి ఇళ్లు లేనివాళ్లను ఎల్ 1 కేటగిరి, సొంత స్థలం లేనివారిని ఎల్-2, సొంత ఇల్లు ఉండీ ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్న వారిని ఎల్-3 కేటగిరీలో చేర్చారు.మొదటి ప్రాధాన్యం వారికే..ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా.. మొదటి దశలో సొంత స్థలం ఉండి ఇళ్లు లేని వాళ్లకు ప్రాధాన్యం ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం పథకాన్ని ప్రారంభించిన రోజే ప్రకటించింది. ఈమేరకు ఇటీవల సర్వే చేసిన అధికారులు సొంత స్థలం ఉన్న నిరుపేదలతో కూడిన ఎల్1 జాబితాను సిద్ధం చేశారు. ఇళ్లు కట్టే స్థలాన్ని సర్వే సమయంలోనే చూపించారు. ఇప్పుడా స్థలం జియో ఫెన్సింగ్ చేయనున్నారు. ఆ స్థలంలోనే ఇంటి నిర్మాణానికి ముగ్గు పోయాల్సి ఉంటుంది.ఇంటి నిర్మాణం కోసం ముగ్గు పోసే రోజు గ్రామ కార్యదర్శికి, వార్డు అధికారికి సమాచారం ఇవ్వాలి.

## హైడ్రా చీఫ్ రంగనాథ్ కృషితో
# బతుకమ్మ కుంటలో జలధాం



**హైదరాబాద్ :** బతుకమ్మ కుంట బతికే ఉంది. మోకాలు లోతు మట్టి తీయగానే బిరబిరా గంగమ్మ బయటకొచ్చింది. ఇక అంతే అక్కడి స్థానికులలో ఆనందం పెల్లుబికింది. బతుకమ్మ కుంట కాదు.. ఇది మా స్థలమంటూ ఇప్పటివరకూ నమ్మబలికిన వారు ఇప్పుడేమంటారు అని అక్కడి స్థానికులు ప్రశ్నిస్తు న్నారు .మహానగరంలో చెరువుల పునరుద్ధరణకు నడుం బిగించిన హైడ్రా ( ఆ దిశగా చర్యలను ముమ్మరం చేసింది. అంబర్‌పేటలోని బతుక మ్మకుంటలో పునరుద్ధరణ పనులను మొదలుపెట్టగా.. మోకాలిలోతు తవ్వగానే నీరు ఉబికివ చ్చింది. దీంతో హైడ్రా అధికారులతోపాటు స్థానికులు ఆశ్చర్యం వ్యక్తంచేశారు. బతుకమ్మకుంట మళ్లీ ప్రాణం పోసుకుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ పుష్పాలతో స్వాగతించారు. హైడ్రా తవ్వకాల్లో పైపులైన్ పగలడం వల్లే నీరు బయటికి వస్తోందని ప్రచారం జరగ్గా .. జలమండలి అధికారులు అక్కడికి చేరుకొని పరిశీలించారు. ఎలాంటి పైపులైన్ లేదని, పూర్తిగా భూగర్భంలో నుంచి వచ్చిన నీళ్లేనని నిర్ధరించారు.కబ్జాల చెరలో చెరువు ఆనవాళ్లను కోల్పోయిన చెరువుకు ప్రాణం పోయమని స్థానికులు హైడ్రాను ఆశ్రయించిన విషయం విధితమే. ఈ మేరకు అక్కడి ముల్ల పొదలను తొలగించితవ్వకాలు చేపట్టిన హైడ్రాకు గంగమ్మ స్వాగతం పలికింది.

## 26న చిట్టచివరి స్నాన ఘట్టం
# హై అలర్ట్



**మహాకుంభ్ నగర్:** ప్రయాగ్‌రాజ్‌లో వైభవంగా కొనసాగుతున్న కుంభమేళా మరి కొద్దిరోజుల్లో చివరి ఘట్టానికి చేరుకుంటోంది. మంగళవారం సాయంత్రానికి 55 కోట్ల మందికి పైగా భక్తులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేసినట్టు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా వెల్లడించింది. ఫిబ్రవరి 26వ తేదీ నాటికి ఈ సంఖ్యం 60 కోట్లు దాటే అవకాశం ఉందని అంచనా వేస్తోంది. ఇదే సమయంలో 26వ తేదీతో ఆధ్యాత్మిక సంబరం ముగియనుండటం, అదే రోజు చివరి షాహి స్నాన్ (పవిత్ర స్నానం) కావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు.

## వైద్య, ఆరోగ్య శాఖకు అధిక నిధులు కేటాయిస్తాం
# ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్ :** పేద, మధ్యతరగతి వర్గాలు అత్యధికంగా ఆధారపడే వైద్య, ఆరోగ్య శాఖకు నిధుల కేటాయింపులో అత్యంత ప్రాధాన్యత ఇస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. క్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో నేడు జరిగిన వైద్య, ఆరోగ్యశాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రీ బడ్జెట్ సమావేశంలో సమావేశంలో భట్టి , వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులకు పలు సూచనలు చేశారు. గత దశాబ్ద కాలంగా డ్రగ్స్, ఫుడ్ సేఫ్టీ, మెడికల్ ఎడ్యుకేషన్ విభాగాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని మంత్రులు అభిప్రాయపడ్డారు. ప్రజా ప్రభుత్వం లో ఈ మూడు విభాగాలకు ప్రాధాన్యత ఇచ్చి రాబోయే రోజుల్లో బలోపేతం చేస్తామని తెలిపారు. డ్రగ్స్, ఫుడ్ సేఫ్టీ విభాగాలను ఆధునికీకరణ చేస్తాం అన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ కి రానున్న బడ్జెట్లో సమృద్ధిగా నిధులు కేటాయించి, పేద, మధ్యతరగతి వర్గాలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి



తీసుకొస్తాం అన్నారు. రానున్న ఏడాది కాలంలో రాష్ట్రంలో వైద్య కళాశాల భవనాలు, ఆసుపత్రుల నిర్మాణం పనులు పూర్తవుతాయని మంత్రులు తెలిపారు. కేంద్ర ప్రాయోజిత పథకాలను పెద్ద సంఖ్యలో వినియోగిం చుకునేందుకు అధికారులు కృషి చేయాలని మంత్రులు ఆదేశించారు. జిల్లా కేంద్రాల్లో సైన్స్ అండ్ టెక్నాలజీ ప్లాంటోరియంలు నిర్మించే ఆలోచనలో ఉన్నట్టు మంత్రులు తెలిపారు. ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టియాన చొంగతా, సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ సెక్రెటరీ అహ్మద్ నదీమ్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఆర్థిక శాఖ జాయింట్ సెక్రెటరీ హరిత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ హైకోర్టులో
# న్యాయవాదికి గుండెపోటు



**హైదరాబాద్, ఫిబ్రవరి 18:** తెలంగాణ హైకోర్టులో విషాదం నెలకొంది. హైకోర్టులో సీనియర్ న్యాయవాది వేణుగోపాల్‌రావు గుండెపోటుకు గురయ్యారు. హైకోర్టులో కేసును వాదిస్తున్న సమయంలో న్యాయవాది ఒక్కసారిగా కుప్పకూలారు. వెంటనే ఆస్పత్రికి తరలించే లోపే మార్గ మధ్యలోనే వేణుగోపాల్ రావు మృతి చెందారు. న్యాయవాది మృతికి సంతాపంగా హైకోర్టులో అన్ని బెంచ్‌లలో జడ్జిలు విచారణను నిలిపివేశారు. అన్ని కోర్టులో విచారణలు రేపటికి వాయిదా వేశారు న్యాయమూర్తులు. హైకోర్టులో ఈరోజు (మంగళవారం) మధ్యాహ్నం లంచ్ విరామం తర్వాత ఓ కేసు విషయంలో వేణుగోపాల్ తన వాదనలు వినిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో వాదనలు వినిపిస్తూ ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. వెంటనే స్పందించిన తోటి న్యాయవాదులు సీపీఆర్ చేసినప్పటికీ కూడా లాయర్ అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. దీంతో ఆయనను స్థానిక ఆస్పత్రికి తరలించేందుకు ప్రయత్నించగా మార్గ మధ్యలోనే వేణుగోపాల్ రావు ప్రాణాలు కోల్పోయారు. కేసు వాదిస్తూ పడిపోయిన సమయంలో కళ్లు తిరిగి పడిపోయారని అంతా భావించారు. వెంటనే ఆస్పత్రిక తరలించగా గుండెపోటుతో న్యాయవాది మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సిర్పూర్ పేపర్ మిల్లులో కార్మికులకు న్యాయం జరగాలంటే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాల్సిందే తెలంగాణ సిర్పూర్ పేపర్ మిల్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు కొంగ సత్యనారాయణ

## పేపర్ మిల్లు గుర్తింపు కార్మిక సంఘాల ముఖ్య నాయకులతో సమావేశం





**సిర్పూర్**
నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు గారి ఆదేశాలతో కొంగ సత్యనారాయణ గారు ఈరోజు తన నివాసంలో సిర్పూర్ పేపర్ మిల్లులో పరిపాలనలో ఉన్న గుర్తింపు కార్మిక సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు సమావేశంలో దాదాపు అన్ని కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు గుర్తింపు కార్మిక సంఘాల ఐక్య వేదికగా సిర్పూర్ పేపర్ మిల్లులో కార్మికులకు న్యాయం జరగాలంటే గుర్తింపు సంఘం ఎన్నికలు అనివార్యమని సిర్పూర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు గారితో విన్నవించామని వచ్చేనెల అసెంబ్లీ సమావేశాల ఏర్పాటు సమయంలో హైదరాబాదులోని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారిని లేబర్ కమిషన్ గార్లను కలవడానికి తగిన సమయము తీసుకుంటామని చెప్పారని కావున గుర్తింపు సంఘం ఎన్నికలు వచ్చే వరకు కార్మిక సంఘాల నాయకులందరం కలిసి పోరాటం చేద్దామని అందరం కలిసి కార్మికులకు న్యాయం చేసే దిశగా స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కలిసి పోరాడుదాం అని నిర్ణయించామని దాదాపు అన్ని సంఘాలు సహకరిస్తున్నాయని కార్మిక అధికారుల పైన ఎస్పిఎం కంపెనీ యాజమాన్యం పైన ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందని అందుకు గాను ఏ పోరాటానికి అయినా సిర్పూర్ పేపర్ మిల్లులో పరిపాలనలో ఉన్న గుర్తింపు సంఘాల నాయకులు అందరూ ఒకే తాటిపైన వచ్చి పోరాటం చేయడానికి సిద్ధమని తెలియజేశారు గుర్తింపు సంఘాల ఐక్య వేదిక సమావేశంలో పాల్గొన్న సీనియర్ మురళి గారు, బి ఎం ఎస్ నాయకులు వెంకటేష్ గారు, అన్నం రాజన్న గారు, ట్రేడ్ యూనియన్ నాయకులు కలికోట రమణయ్య గారు, అంబాల ఓదెలు గారు, గోగర్ల కన్నయ్య గారు, గోలెం వెంకటేశం గారు,గోగర్ల రాములు గారు, షబ్బీర్ హుస్సేన్ గారు, పెరిస్సింగుల శ్రీనివాస్ గారు, గోగర్ల శ్యామ్ రావు గారు,చిట్టవేణి రాజేష్ యాదవ్ గారు, బండి శ్రీనివాస్ గారు జాడి అశోక్ గారు లింగంపల్లి శ్రీనివాస్ గారు సారంగపాణి గారు ఎస్ పి ఎం కార్మిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ గారి తల్లి గారైన అరూరి వెంకటమ్మ









**హన్మకొండ జిల్లా,:18-02-2025.**
గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ గారి తల్లి గారైన అరూరి వెంకటమ్మ గారు ఇటీవల మరణించగా నేడు బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ గారు అరూరి రమేష్ గారిని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వీరి వెంట నల్గొండ, ఖమ్మం, వరంగల్ బిజెపి పార్టీ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి, అదిలాబాద్ ఎంపీ నగేష్, వరంగల్ అర్బన్ కో-అపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, మాజీ ఎంపీ సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, హన్మకొండ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, రావు పద్మ, గంట రవి గార్లు తదితర నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ఎక్కడ

## అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే





**మంథని, ఫిబ్రవరి -18 (న్యూస్ 9):**
మంథని మండలంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు కొనసాగుతున్నాయి. పని ప్రదేశంలో తమకు కనీస సదుపాయాలు కరువయ్యాయని ఏక్లాస్ పూర్ ఉపాధి హామీ కూలీలు వాపోయారు. ఎక్లాస్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పెద్ద మడుగు వద్ద ఉపాధి హామీ కూలీలు సుమారు 30 మంది మట్టి పనులు చేస్తున్నారు.తాము ఇంటి నుంచే తాగునీళ్లు తెచ్చుకుంటున్నామని పని ప్రదేశంలో టెంట్ గాని, నీటి సౌకర్యం గాని, ఫస్ట్ ఎయిడ్ కానీ లేవని మోత్కూరి రాధమ్మ, గంధం వజ్రమ్మ, నాతి రాజేశ్వరి, మోత్కూరి రమేష్, చింతపండు మల్లమ్మ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి ఒంటిగంట వరకు పనులు చేస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న గిట్టుబాటు కూలి తమకు దక్కడం లేదని అన్నారు. తమకు 15 రోజులకు ఒకసారి ఉపాధి హామీ కూలీ డబ్బులు ఇవ్వాలని ఏక్లాస్ పూర్ సబ్ స్టేషన్ నర్సరీ పక్కన పని చేస్తున్న నెల్లిపల్లి కి చెందిన మేకల జయమ్మతో పాటు ఇతర కూలీలు కోరారు. ఎక్లాస్పూర్ గ్రామపంచాయతీ పరిధిలో రెండు చోట్ల పనులు జరుగుతుండగా ఎక్కడ కూడా ఫీల్డ్ అసిస్టెంట్ జాడ కనిపించలేదు. కూలీలను అడిగితే ఇప్పుడే వచ్చి పోయాడని చెప్పారు. తప్ప ఫీల్డ్ అసిస్టెంట్ మాత్రం కనిపించలేదు. రెండు చోట్ల పనులు జరుగుతుండగా ఇక్కడ కూలీలను అడిగితే అక్కడ ఉన్నాడని,అక్కడి కూలీలను అడుగుతే ఇక్కడ ఉన్నాడని తెలిపారు తప్ప ఎక్కడ ఉన్నాడో జాడ తెలియ రాలేదు.ఎండాకాలం ను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా ఉపాధి హామీ కూలి పనులకు వచ్చేవారికి పని ప్రదేశం లో తగిన సౌకర్యం లు కల్పించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదే...! చేతులు కాలాక ఆకులు పట్టుకునే చందంగా కాకుండా ముందే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధి హామీ కూలీలు కోరుతున్నారు.

# గుండెపోటుతో శ్రీవారి భక్తుడు మృతి



**( షాద్ నగర్ న్యూస్ 9) ఫిబ్రవరి 18**
షాద్ నగర్ కు చెందిన వెంకటేశ్ గా గుర్తింపు శ్రీవారి మెట్టు మార్గంలోని 200 మెట్టు వద్ద ఘటన. నడక దారిన దర్శనానికి వెళుతున్న భక్తుడు 200 మెట్టు వద్ద కుప్పకూలిన వైనం. హుటాహుటిన చంద్రగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు. ఇప్పటికే మృతి చెందినట్లు వైద్యులు వెల్లడి.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ చెందిన వెంకటేష్ గా గుర్తింపుఅతని స్వస్థలము చౌదరిగుడా మండల్ ఇంద్ర నగర్ గ్రామం

# మాచర్ల లో జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమం



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** స్కూల్ ఎడ్యుకేషన్, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ విభాగం వారి ఆధ్వర్యంలో పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర మరియు బాలికల హై స్కూల్ నందు జ్ఞాన జ్యోతి120 రోజుల సర్టిఫికెట్ కోర్స్ పై అంగన్వాడి టీచర్లకు శిక్షణ కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి -2 అల్లి సురేష్ ప్రారంభించారు. మండల పరిధిలో 83 అంగన్వాడీ కేంద్రాల టీచర్లకు మూడు రోజులపాటు శిక్షణ తరగతులు జరుగుతాయన్నారు. జ్ఞాన జ్యోతి శిక్షణ వారికి పునాదిలాంటిది అన్నారు. అభ్యసనను బలోపేతం చెయ్యటం, పిల్లలు ఆటలు, పాటల ద్వారా అభ్యాసం చేయడం, తల్లిదండ్రుల కు సమాజం భాగస్వామ్యం, ఎన్ ఈ పి, ఎస్ ఏ ఎల్ టి, ఈ సి సి ఈ, ఎన్ సి ఎఫ్, ఎన్ ఐ పి యు ఎన్ గురించి, తదితర అంశాలపై కోర్స్ డైరెక్టర్ అల్లి సురేష్ ఎం ఈ ఓ-2 అవగాహన కల్పించారు, టీచర్లకు శిక్షణ కార్యక్రమం మండల విద్యాశాఖ ఈ శిక్షణ కార్యక్రమంలో డిఆర్పిఎస్ గా కె. కేశవరెడ్డి,బి. నాగరాజు, దాశ్రు నాయక్, రఘు, మాచర్ల ఐసీడీస్ ప్రాజెక్ట్ సిడిపిఓ సరళ సూపర్వైజర్ లీలావతి, జ్యోతి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రెండ్ క్రియేట్ చేస్తున్న లక్ష్మీపురం గ్రామ గరిమళ్ల మోక్షజ్ఞ



**విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)**
తిరువూరు శాసనసభ్యులు గౌరవ శ్రీ కొలికపూడి శ్రీనివాసరావు గారు, నియోజకవర్గ సమన్వయకర్త చట్టా బత్తిన శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్పర్సన్ దేగల ప్రభాకర్, విస్సన్నపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మట్టా వేణు గార్లతో తెలుగుదేశం పార్టీ కోసం అనతి కాలం నుండి పనిచేస్తున్న సీనియర్ నాయకులు గరిమళ్ళ లోకేశ్వరరావు కుమారుడు కూడా తండ్రి బాటలో తెలుగుదేశం పార్టీ కోసం పని చేస్తున్న రామ్మోహన్ తన తనయుడు తాతకు తగ్గ మనవడుగా తెలుగుదేశం పార్టీ అంటే అత్యంత ప్రీతి కలిగివాడై చదువులో ప్రతిభ కనబరుస్తూనే ఏ కొద్ది సమయం దొరికినా పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనటంతో తెలుగుదేశం పార్టీ నాయకులందరికీ పరిచయస్తుడైనాడు,ఇప్పుడు మోక్షజ్ఞ అంటే తెలియని వారు ఉన్నారు అంటే అతిశయోక్తి లేదనే చెప్పాలి తనకంటూ ఒక ప్రత్యేక మార్క్ ఏర్పరచుకోవడం ఇప్పుడు ప్రజల్లో ట్రెడ్ గా నిలిచింది,ఇది ఇలాగే కోన సాగితే నూతన రాజకీయాలలో ప్రాధాన్యత కలిగిన భాద్యతలు అధిరోహించటం సీనియర్ నాయకులు గరిమళ్ళ పెద్ద కష్టం కాదని విశ్లేషకులు చర్చించుకుంటున్నారు,అయితే మోక్షజ్ఞ తో మీడియా మిత్రుడు మాట్లాడుతూ భవిష్యత్తులో కావాలనుకున్నావు అని అడిగితే చటుక్కున మండల ముందు చదువు తరువాత నాకు ఇష్టమైన పార్టీ వ్యవహారాలు అని తడుముకోకుండా చెప్పటం ఆచర్యానికి గురిచేసింది,ఇప్పటి నుండే భవిషత్తు పై అవగాహన కలిగి ఉండటంతో మోక్షజ్ఞ భవిషత్తు ఉన్నత శిఖరాలను అధిరోహించటం పెద్ద విషయం కాదని రాజకీయ మేధావులు తెలియజేస్తున్నారు. చిన్న వయసులోనే అందిపుచ్చుకొని భవిష్యత్తు ముందుగానే గ్రహిస్తూ,తాతకే సూచనలు సలహాలు ఇవ్వడం గర్వించదగ్గ విషయం,మోక్షజ్ఞ ప్రతిభ పాటవాలను గమనిస్తే కచ్చితంగా ఎవరెస్ట్ శిఖరం అంత ఉన్నత స్థితి సాధిస్తాడని ఇట్టే అర్థమవుతుంది.

# నిరుద్యోగ యువతకు ఉద్యోగంఉపాధి కల్పించడమే తమ లక్ష్యం

## శాంత స్ఫూర్తి సేవా ఫౌండేషన్



**తిరుపతి,ఫిబ్రవరి 18 (న్యూస్9 ప్రతినిధి)**
చదువుకున్న యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించడమే తమ లక్ష్యం అని "శాంతస్ఫూర్తి సేవా ఫౌండేషన్"వ్యవస్థాపక అధ్యక్షుడు లోకాచారి సురేష్ తెలిపారు. మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ..తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు 45 రోజులపాటు స్కిల్ డెవలప్మెంట్ కోర్సుతో ఉచితంగా శిక్షణ కల్పించి కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా డిసెంబర్ నెలలో 29 మందితో స్థానిక తనపల్లి క్రాస్ వద్ద గల తాజ్ హొటల్ నందు శిక్షణా తరగతులు ప్రారంభించడం జరిగిందన్నారు. కోర్సు పూర్తి చేసుకున్న 29 మంది యువతకు వివిధ ప్రైవేట్ కార్పొరేట్ సంస్థల్లో ఇంటర్వ్యూ ద్వారా సెలెక్ట్ అయ్యి ఉద్యోగం పొందడం ఆనందంగా ఉందన్నారు. ఇందులో తిరుపతిలోని తాజ్ హొటల్ నందు హాస్పితాలిటీ సెక్టర్ నందు ఐదు మంది, రిలయన్స్ ట్రెండ్స్ రిటైల్ నందు నలుగురు, జూడియో రిటైల్ నందు ఇద్దరు,ఏ2బి హొటల్ లోని హాస్పిటల్ నందు 6 మంది,వర్క్ ఫ్రం హొం బిపిఓగా ఒకరు, మ్యానుఫ్యాక్చరింగ్ ఇండస్ట్రీ గాజుల మండ్యంలో ఒకరు, సెల్ఫ్ ఆంట్రి పెనర్గా ఒకరు, చెన్నై లో ఆల్ సెట్ బిజినెస్ బిపిఓ లుగా ముగ్గురు, బెంగళూరులోని కేఫ్ ఉడిపి రుచి హాస్పిటల్ నందు ఐదు మందితో కలిపి మొత్తం 29 మంది ఉద్యోగ ఉపాధి పొందడం జరిగిందని ఆయన వివరించారు. ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయ్యి ఉద్యోగంలో జాయిన్ అవుతున్న వారందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు. అలాగే వారందరికీ చక్కటి శిక్షణ కల్పించి ఉద్యోగం రావడానికి కృషిచేసిన మధుసూదన్, అదేవిధంగా ఈ అవకాశాన్ని కల్పించిన ట్రస్ట్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలుపుతున్నామని లోకాచారి సురేష్ అన్నారు.

# నర్సాపూర్ నియోజకవర్గం





**నర్సాపూర్**
శివంపేట మండలం చెన్నాపూర్ గ్రామంలో శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి జాతర ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి సునితాలక్ష్మారెడ్డి గారు మరియు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారులిశివంపేట మండలంలి చెన్నాపూర్ గ్రామంలో శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి జాతర ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి సునితాలక్ష్మారెడ్డి గారు%ౌ%మరియు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు

# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి: మంత్రి, ఎమ్మెల్యే

## దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి, ఎమ్మెల్యే



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని విద్యుత్ శాఖ మంత్రి, పల్నాడు జిల్లా ఇన్చార్జి గొట్టిపాటి రవికుమార్, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి అన్నారు. కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి తిరుణాల సందర్భంగా మంగళవారం విచ్చేసి... దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రమంతా అభివృద్ధి దిశలో పరిగెడుతుందని అన్నారు. రాష్ట్రంలో వ్యవస్థలన్నీ గాడిలో పెట్టామన్నారు.

# పోలవరం- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుతో మారనున్న ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రం

**కె.ఆర్.ఎం.బి. ప్రధాన కార్యాలయం అమరావతిలో పెట్టాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాంసాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు**



**విజయవాడ : అమరావతి.**
పోలవరం బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుతో ఆంధ్రప్రదేశ్ లోని మెట్ట ప్రాంతాలు అభివృద్ధి చెంది ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రం మారనుందని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. విజయవాడలోని ప్రెస్ క్లబ్ లో పోలవరం - బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు ఆవశ్యకత, కృష్ణా జలాల్లో ఆంధ్రప్రదేశ్ కు ప్రస్తుతం వున్న 66 శాతం వాటా కొనసాగింపు, కృష్ణానదీ యాజమాన్య బోర్డు ప్రధాన కార్యాలయం అమరావతిలో ఏర్పాటు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం ఆంధ్రప్రదేశ్ లోని నాగార్జునసాగర్ ఎడమకాలువ 3వ జోన్ లో ప్రస్తుతం సాగుచేసిన ఆరుతడి పంటలను రక్షించటానికి పూర్తి స్థాయిలో సాగునీటిని విడుదల చేయటం తదితర విషయాలమీద ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు నేతృత్వంలో కృష్ణా బేసిన్ లోని నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు (ఎన్.టి.ఆర్. జిల్లా) కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ పంతాని మురళీధరరావు (బాపట్ల జిల్లా), కృష్ణా తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ దేవబోయిన వెంకటేశ్వరరావు (కృష్ణాజిల్లా), ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్లు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులతో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పూర్తి వివరాలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ గోదావరి వరద జలాల ఆధారంగా పోలవరం- బనకచర్ల లింక్ ప్రాజెక్టు అనుసంధానంతో తరచూ కరువు కాటకాలకు గురయ్యే రాష్ట్రంలోని రాయలసీమ, ఉమ్మడి జిల్లాలైన ప్రకాశం, నెల్లూరు, గుంటూరు జిల్లాల లోని మెట్ట ప్రాంతం సస్యశ్యామలమై అన్నదాతల జీవన ప్రమాణాలు పెరిగి ఆర్థిక భరోసా వస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్టుతో ఆంధ్రప్రదేశ్ లో వివిధ జిల్లాల్లో 7.5 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు, వెలుగొండ నాగార్జునసాగర్ కుడికాలువ కండలేరు సోమశిల ప్రాజెక్టుల క్రింద ప్రస్తుతం వున్న 22 లక్షల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని 20 టి.ఎం.సి.ల నీరు పారిశ్రామిక అవసరాలకు తరహాలో పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు కూడా నిధులు కేటాయించాలని కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టు మీద రాష్ట్రంలో కొంతమంది మేధావులు, రైతు సంఘాల ముసుగుతో కనీసం పూర్వాపరాలు తెలుసుకోకుండా ఈ ఆలోచన మానాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయటాన్ని తీవ్రంగా ఖండించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం 2014 ప్రకారం 2014-2019లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం, 2019-2024 లో గత వై.సి.పి. ప్రభుత్వం కేంద్ర జలశక్తి శాఖ మధ్య జరిగిన ప్రత్యుత్తరాలను పరిగణనలోనికి తీసుకుని ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణానది క్రింద వున్న 30 లక్షల ఆయకట్టుకు అందుబాటులో రైల్, రోడ్డు, విమాన కనెక్టివిటీ వుండి కృష్ణా బేసిన్ లోని అమరావతిలో కృష్ణానదీ యాజమాన్య బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి స్వాగతం పలుకుతున్నామని, ఈ సహేతుకమైన నిర్ణయం తీసుకున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రివర్యులు డా? నిమ్మల రామానాయుడుకు ఆంధ్రప్రదేశ్ లోని 6వేల మంది సాగునీటి సంఘాల అధ్యక్షుల తరపున ధన్యవాదాలు తెలిపారు. అలాగే బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు కేటాయించిన 811 టి.ఎం.సి. లలో బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ అమలులోకి వచ్చేవరకు ఆంధ్రప్రదేశ్ కు 512 టి.ఎం.సి.లు, తెలంగాణకు 299 టి.ఎం.సి.లు వాడుకునేలా కె.ఆర్. ఎం.బి. దగ్గర 2015లో తాత్కాలిక ఒప్పందం జరిగిందని, దీని ప్రకారం కృష్ణాజలాల్లో ఆంధ్రప్రదేశ్ కు 66 శాతం, తెలంగాణకు 34 శాతం యదాతథంగా కొనసాగించటానికి ఈనెల 19న బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు జరిగే వాదనల్లో మన రాష్ట్ర ప్రభుత్వ వాదనను సమర్థవంతంగా వినిపించాల్సిన అవసరం వుందని డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ లు దేవరబోయిన వేంకటేశ్వర రావు, పంతాని మురళీధరరావు మాట్లాడుతూ పోలవరం- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు మొదటి దశలో గోదావరి వరద జలాల అధారంగా 6,020 కోట్ల తో కృష్ణానది మీద 10 టి.ఎం.సి. లతో వైకుంఠపురం బ్యారేజ్, అక్కడినుండి ఎత్తిపోతల ద్వారా 7000 క్యుసెక్కులు తీసుకువెళ్ళి నాగార్జునసాగర్ కుడికాలువ 80వ కి.మీ. నకిరేకల్ దగ్గర అనుసంధానం చేయటం జరుగుతుందని దీనివలన గుంటూరు, ప్రకాశం, పల్నాడు, బాపట్ల జిల్లాల పరిధిలోని నాగార్జునసాగర్ కుడికాలువ ఆయకట్టు 9.61 లక్షల ఎకరాలు స్థిరీకరణ జరుగుతుందని చెప్పారు. నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోట వీరబాబు మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆంధ్రప్రదేశ్ కు 32 టి.ఎం.సి.లు వాటా వుందని గత డిసెంబరులో కె.ఆర్.ఎం.బి. నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3వ జోన్ లోని 2.36 లక్షల ఎకరాల్లో సాగుచేసిన మిర్చి, పొగాకు, పత్తి, జొన్న, మొక్కజొన్న, మామిడి తదితర ఆరుతడి పంటలను రక్షించటానికి 12 టి.ఎం.సి.లు కేటాయించిందని, కానీ పైన వున్న తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి వరకు 7 టి.ఎం.సి.లు మాత్రమే విడుదల చేసి అరకొరగా 500 క్యుసెక్కులే విడుదల చేస్తోందని దీనిని 1700 క్యుసెక్కులకు పెంచి ఆరుతడి పంటలను రక్షించటానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్లు,వినిపించాల్సిన అవసరం వుందని డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ లు దేవరబోయిన డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ సాగునీటి సంఘాల ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్లకు జిల్లా పరిషత్, డి.డి.ఆర్.సి. సమావేశాల్లోను, డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులను మండల పరిషత్ సమావేశాల్లోను, నీటి సంఘాల అధ్యక్షులను గ్రామ పంచాయితీ సమావేశాల్లోను ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొనటానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ఇటీవల జరిగిన సాగు నీటి సంఘాల ఎన్నికల లో రాష్ట్ర వ్యాప్తంగా 49,000 ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు, 6,000 సాగు నీటి వినియోగదారుల సంఘాల అధ్యక్షులు, 245 డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్ లు, 56 ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ లుగా రైతులకు సేవ చేసే అవకాశం రైతు ప్రతినిధులకు ఇచ్చినందుకు ఎన్.డి.ఏ. ప్రభుత్వానికి సాగు నీటి సంఘాల సమాఖ్య తరుపున ధన్య వాదాలు తెలియచేశారు.

# ఏపీలో ఈ నెల 27న ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సెలవు

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
ఏపీలో గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఓటర్లుగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు ఈ నెల 27న స్పెషల్ క్యాజువల్ లీవ్ ఉండనుంది. ఉమ్మడి కృష్ణా-గుంటూరు, ఉబయ గోదావరి పట్టభద్రులు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ ఉనివర్గాల్లోని వారికి ఈ సెలవు వర్తిస్తుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ ఆదేశాలలు ఇచ్చారు. ప్రైవేటు ఉద్యోగులు కూడా ఓటు వేసేందుకు



వీలుగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

# 27 ఎర్రచందనం దుంగలు స్వాధీనం -ఒకరు అరెస్ట్

**తిరుపతి,ఫిబ్రవరి 18 (న్యూస్9 ప్రతినిధి)**
కడప జిల్లా ఉద్దిమడుగు అటవీ ప్రాంతంలో చొరబడుతున్న కొందరు వ్యక్తులను రెడ్ శాండర్స్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది అడ్డుకుని,ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి,27 ఎర్రచందనం దుంగలతో పాటు,ఒక మోటారు సైకిల్ ను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్.సుబ్బారాయుడు సూచనలు మేరకు, టాస్క్ ఫోర్స్ ఎస్పీ పి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ జి.బాలిరెడ్డి మార్గనిర్దేశకత్వంలో ఆర్ ఐ (ఆపరేషన్స్) చిరంజీవి కి చెందిన ఆర్ ఎస్ ఐ మురళీధర్ టీమ్,కడప జిల్లా ఉద్దిమడుగు అటవీ ప్రాంతంలో స్థానిక అటవీ శాఖ అధికారులు పి.ఇందిర,జి.కిషోర్ కుమార్ లతో కలసి కూంబింగ్ చేపట్టారు. వీరు ఉద్దిమడుగు వైపు గల ఎర్రచందనము ఎంట్రీ, ఎగ్జిట్,డంపింగ్, లోడింగ్ పాయి%శీ%ట్లను తనిఖీ చేసుకొంటూ వెళ్ళుచుండగా, భాకరాపేట ఫారెస్ట్ సెక్షన్ పరిధి లో జామాయిల్ ప్లాంటేషన్ వద్ద కొందరు వ్యక్తులు ఎర్రచందన




మొద్దులను మోసుకుని వెళుతూ కనిపించారు. వీరిని టాస్క్ ఫోర్స్ టీమ్ చుట్టుముట్టే ప్రయత్నం చేయగా వారు పారి పోయారు. వారిని వెంబడించినన టాస్క్ ఫోర్స్ సిబ్బంది ఒకరిని అరెస్టు చేశారు. ఆ ప్రాంతంలో 27 ఎర్రచందనం దుంగలు, మోటార్ సైకిల్ స్వాదీనం చేసుకున్నారు. పారిపోయిన వారికోసం గాలింపు చర్యలు చేపట్టారు. పట్టుబడిన వ్యక్తిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు. ఈ కేసును ఎస్ఐ రఫీ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# శిక్షణా తరగతులతో కళకళలాడుతున్న మహిళా ప్రాంగణం

**తిరుపతి,ఫిబ్రవరి 18 (న్యూస్9 ప్రతినిధి)**
స్థానిక తిరుచానూరు రోడ్డులోని నందమూరి తారకరామారావు నైపుణ్యాభివృద్ధి మరియు మహిళా సాధికార కేంద్రం (మహిళా ప్రాంగణం) ఉచితంగా స్వయం ఉపాధి కోసం శిక్షణ తీసుకునే మహిళలతో కళకళలాడుతోంది. చదువుకున్న నిరుద్యోగ మహిళలు, అలాగే చదువు లేని మహిళలకు చేతి వృత్తుల ద్వారా వారిని ఆర్థికంగా బలోపేతం చేయడానికి మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ ఫర్జానా ఆధ్వర్యంలో ఉచిత శిక్షణా తరగతులు నిర్వహిస్తుంటారు. ఇందులో భాగంగా ఈనెల 5వ తేదీ కలెక్టర్ నేతృత్వంలోని "సంకల్ప్"వారి సహకారంతో జనరల్ డ్యూటీ అసిస్టెంట్ ట్రైనీ, ఏడవ తేదీ బ్యూటీ అండ్ వెల్నెస్ కన్సల్టెంట్, పదవ తేదీన ఫ్యాబ్రిక్ కట్టర్ కోర్సులకు మూడు బ్యాచులు ప్రారంభమయ్యాయి. ఒక్కో బ్యాచ్ కు 30 మంది చొప్పున మొత్తం మూడు బ్యాచ్ లకు కలిపి 90 మంది మహిళలు వివిధ కోర్సులకు ఉచితంగా శిక్షణ తీసుకుంటున్నారు. తరగతులు ఉదయం 9-30 నుండి సాయంత్రం 4-30 వరకు మూడు బ్యాచులుగా కొనసాగుతాయి. ఈ కోర్సుల కాల పరిమితి



రెండు నెలలు ఉంటుంది. బ్యూటీ అండ్ వెల్నెస్ కన్సల్టెంట్,ఫ్యాబ్రిక్ కట్టర్ కోర్సులను ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్(ఏపీ ఎస్ ఎస్ డిసి) నుండి విచ్చేసిన ప్రతినిధులచే మహిళలకు ఉచితంగా శిక్షణ అందజేస్తారు. ఈ విధంగా శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు స్వయం ఉపాధి పొంది, ఆర్థికంగా ఎదగడానికి ఈ శిక్షణ తరగతులు ఎంతో దోహదపడతాయి. కావున చదువుకున్న నిరుద్యోగ మహిళలు, అలాగే చదువు లేకపోయినా చేతి వృత్తి ద్వారా ఆర్థిక స్వాలంభన పొందడానికి మహిళలందరూ ముందుకు రావాలని మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ ఫర్జానా పిలుపునిచ్చారు.

# కారంపూడి మండలంలో ఆధార్ స్పెషల్ క్యాంపుల

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** ఏపీలో రాష్ట్రవ్యాప్తంగా ఆధార్ ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో ఆధార్ స్పెషల్ క్యాంపులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఫిబ్రవరి 18 మంగళవారం నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు ప్రత్యేక క్యాంపుల్ని నిర్వహించనున్నారు. ఆధార్ నమోదు కార్యక్రమాలను నిర్వహిస్తారు. కారంపూడి మండలంలో ఆధార్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుంది అని ఇఓపిఆర్డి కాసిన్య నాయక్ విలేకరులకు తెలిపారు. 18 ఫిబ్రవరి 2025 నుండి 28 ఫిబ్రవరి 2025 వరకు గ్రామ సచివాలయాలలో ఆధార్ క్యాంప్స్ నిర్వహించటం జరుగుతుంది. కావున కారంపూడి మండల ప్రజానీకం ఏ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. 18 ఫిబ్రవరి 2025 కారంపూడి-2 సచివాలయం, చిన్నగార్లపాడులో సచివాలయంలో,19 ఫిబ్రవరి 2025 కారంపూడి-2 సచివాలయం, చిన్నగార్లపాడు సచివాలయంలో, 20 ఫిబ్రవరి 2025 పేట సన్నీ గాండ్ల సచివాలయం, చిన్నకోదమగుండ్ల సచివాలయంలో,21 ఫిబ్రవరి 2025 చింతపల్లి సచివాలయం, చిన్నకోదమగుండ్ల సచివాలయంలో , 24 ఫిబ్రవరి 2025 ఒప్పిచర్ల -2 సచివాలయం, పెద్దకొదమగుండ్ల సచివాలయంలో,25 ఫిబ్రవరి 2025 మిరియాల సచివాలయం, పెద్దకొదమగుండ్ల సచివాలయంలో,27 ఫిబ్రవరి 2025 ఒప్పిచర్ల -1 సచివాలయం, గాదెవారిపల్లె సచివాలయంలో,28 ఫిబ్రవరి 2025 నరమాలపాడు సచివాలయం, గాదెవారిపల్లి సచివాలయంలో,పైన తెలిపిన షెడ్యూల్ ప్రకారం ఆధార్ క్యాంపులు జరుగుతాయి. ఈ క్యాంపులలో ఆధార్ కి సంబంధించి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు కొత్త ఆధార్ కార్డులు చేయడం. 5 సంవత్సరాలనుంచి 15 సంవత్సరాలు దాటిన వారికి తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్డేట్ చేయడం జరుగుతుంది. డాక్యుమెంట్ అప్డేట్, ఆధార్ కార్డులో పేరు, పుట్టిన తేదీ, అడ్రస్ మార్పు, మొబైల్ నెంబర్ లింక్, చేయటం మొదలైనవి. ఈ ఆధార్ క్యాంపులలో మార్పులు చేయడం




జరుగుతాయి కాబట్టి కారంపూడి మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు.

# ఎస్వీయు విసి స్థానం బీసీలకు కేటాయించాలి




## -అక్కినపల్లి లక్ష్మయ్య డిమాండ్

**తిరుపతి,ఫిబ్రవరి 18 (న్యూస్9 ప్రతినిధి)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం మీద తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీకి ప్రత్యేక గుర్తింపు ఉందని, అటువంటి యూనివర్సిటీకి విసీగా బీసీ సామాజిక వర్గాలలో ఉన్నత చదువులు చదువుకున్న మేధావులు ఎందరో ఉన్నారని, కావున ఎస్వీయూ ఉప కులపతిగా బీసీలకు కేటాయించి బీసీలకు న్యాయం చేయాలని"బిసి సంఘర్షణ సమితి" నాయకుడు అక్కినపల్లి లక్ష్మయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తిరుపతి ప్రెస్క్లబ్లో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్వీ యూనివర్సిటీ ప్రారంభించిన నాటి నుండి ఇప్పటివరకు.. వీసీగా బీసీలకు స్థానం కల్పించలేదని ఏడాది రాష్ట్ర ప్రభుత్వం సముచితమైన నిర్ణయం తీసుకుని బీసీలకు స్థానం కల్పిస్తే..బీసీలకు ప్రాధాన్యత కల్పించినట్లుగా ఉంటుందన్నారు. బీసీలలో బాగా చదువుకుని,పరిపాలనా దక్షత కలిగిన మేధావులు ఉన్నారని,దీనిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు తగు నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు. బుధవారం తిరుపతికి విచ్చేయనున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ ను కలిసి వినతిపత్రం అందజేయున్నట్టు వారు తెలిపారు. సమావేశంలో బుసగాని లక్ష్మయ్య యాదవ్,అశోక్ సామ్రాట్ యాదవ్,సాకం ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రేస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం ప్రచారం

## కాంగ్రేస్ పార్టీ నాయకులు

**మంథని, చేరాలరవీందర్ నేత, ఫిబ్రవరి -18 (న్యూస్ 9):**
రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్, మంథని నియోజక వర్గ ఎమ్మెల్సీ ఎన్నికలు కోఆర్డినేటర్ ఐత ప్రకాష్ రెడ్డి మంగళవారం మంథని మండల పరిధిలోని సూర్యయ్యపల్లె గ్రామంలోని మేరీ మీడియట్రిక్స్ హైస్కూల్, అలోక్ పబ్లిక్ హైస్కూల్ లలో ఎమ్మెల్సీ ఓటు కు సంబందించిన పట్టభద్రులను కలిసి మంత్రి శ్రీధర్ బాబు సూచించిన విధంగా నిరుద్యోగులకు, విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీతోనే తగిన న్యాయం జరుగుతుందని వారికి వివరించడం జరిగింది. తదనంతరం నాయకులు మాట్లాడుతూ....ఉమ్మడి మెదక్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - కరీంనగర్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన " ఆల్ ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా. వూట్కూరి నరేందర్ రెడ్డి పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి క్రమసంఖ్య 2 పై 1 మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అయిలి ప్రసాద్,తెలంగాణ ఎలక్ట్రిసిటీ మెంబెర్ శేశిభూషణ్ కాచే, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింగ రావు, జిల్లా కార్యదర్శి కుడుదుల వెంకన్న,మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ అజీమ్ ఖాన్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ అరెల్లి కిరణ్ గౌడ్, సూరయ్యపల్లి మాజీ సర్పంచ్ మంథని కర్ణకృష్ణ, ఆర్ల జ్ఞాని, ఆర్ల భానుచందర్ సూరయ్యపల్లి



యూత్ కాంగ్రెస్ నాయకులు రావుల నాగేష్, ఆర్ల కార్తీక్, ఆర్ల సాయి కిరణ్, ఆర్ల క్రాంతి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## అనుమతి ఉన్న లే అవుట్లనే కొనుగోలు చేయాలి
# మంత్రి నారాయణ

### త్వరలోనే అప్రూవ్డ్, నాన్ అప్రూవ్డ్ లేఅవుట్లపై ప్రత్యేక యాప్




**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
అనుమతి ఉన్న లేఅవుట్ల వివరాలను సంబంధిత వెబ్సైట్లో పొందుపరుస్తామని వాటినే కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పిలుపునిచ్చారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో నిబంధనలను ప్రజలకు అనుకూలమైన విధంగా సడలించామని వాటిని సద్వినియోగం చేసుకో వాల్సిందిగా కోరారు. గతంలో మాదిరి నిబంధనలను అతిక్రమించి లేఅవుట్లు ఇళ్ల నిర్మాణం చేపడితే చర్యలు తప్పవన్నారు. ఇప్పటికే నిబంధనలను పాటించకుండా వేసినటువంటి వెంచర్ల విషయంలో రాబోయే రెండు నెలల్లో ప్రజలకు లేఔట్ నిర్మాణదారులకు ఇరువైపులా నష్టపోకుండా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, త్వరలోనే అప్రూవ్డ్, నాన్ అప్రూవ్డ్ లేఅవుట్లపై యాప్ ను సిద్ధం చేస్తున్నామని మంత్రి తెలిపారు.

# కోటప్పకొండ తిరునాళ్లను విజయవంతం చేద్దాం : పల్నాడు జిల్లా కలెక్టర్, ఎస్పీ

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
పల్నాడు జిల్లా అధికారులు సమన్వయంతో పని చేసి కోటప్పకొండ తిరునాళ్లను విజయ వంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు, ఎస్పీ కంచి శ్రీనివాసరావులు పిలుపునిచ్చారు. కలెక్టరేట్ లో కోటప్పకొండ తిరునాళ్లపై అధికారు లందరితో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆర్.అండ్. బి అధికారి రాజా నాయక్ మాట్లాడుతూ 21 నుంచి తిరునాళ్లలో బారికేడ్లు నిర్మిస్తామని, రహదారులు విస్తరణ, పెండింగ్ రిపేర్ పనులు వంటివి పూర్తి చేశామన్నారు. మరో మూడు రోజుల్లో అప్రోచ్ రోడ్డు నిర్మాణాలు, గ్రావెల్ ప్యాచ్ వర్కులు, జంగిల్ క్లియరెన్స్ పూర్తి చేస్తామని పంచాయతీ రాజ్ శాఖ అధికారులు తెలిపారు.డి.ఎం.హెచ్.ఓ మాట్లాడుతూ కొండ దిగువ నుంచి పై వరకూ మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశామని, 108 వాహనాలు, క్యూలైన్ల వద్ద, మెట్ల మార్గంలో, కొండపైన మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశామన్నారు, నడవలేని వారి కోసం స్ట్రక్చర్లు, వీల్ చైర్లు, సీపీఆర్ కిట్లు అందుబాటులోకి తెచ్చామన్నారు. ట్రాన్స్ పోర్ట్ అధికారులు 8 ప్రోక్లైన్లను ఏర్పాటు చేశామన్నారు. కోటప్ప కొండ తిరునాళ్ళకు ట్రాక్టర్ పై వచ్చే భక్తులు పరిమిత సంఖ్యలో వచ్చేలా పలుచోట్ల తనిఖీలు ఏర్పాటు చేశామని, ప్రజలకు ముందస్తుగానే సమాచారం అందించామని తెలిపారు. ఆర్టీసీ అధికారులు 550 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామని, కొండ దిగువ నుంచి 85 బస్సులు పైకి నడుపుతున్నట్లు తెలిపారు. అదనపు వాహన డ్రైవర్లు, మెకానికులు, భారీగా ఆర్టీసీ సిబ్బంది అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. గ్రామీణ నీటి సరఫరా (ఆర్. డబ్ల్యు.ఎస్) అధికారులు 5 లక్షల వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేసేందుకు 6 చోట్ల,11 టీములను ఏర్పాటు చేశామన్నారు, 130 మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేశామన్నారు. 24 గంటలూ నీటి సరఫరా అందించేందుకు క్లోరినేటెడ్ ట్యాంకులను 25వ తేదీ నుంచి అందుబాటులో ఉంచుతామన్నారు. విద్యుత్ శాఖ ఎస్.ఈ విజయ్ కుమార్ మాట్లాడుతూ అన్నిచోట్ల విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లు ఏర్పాటు చేశామని, నిరంతర విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు చేపట్టామన్నారు. హై టెన్షన్ విద్యుత్ లైన్లను ప్రభలకు ఆటంకం లేకుండా చేశామని, అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డి.పి.ఓ మాట్లాడుతూ కొండ పరిసర ప్రాంతాన్ని పది జోన్లుగా విభజించి 1300 మంది స్వీపర్లతో పారిశుద్ధ్య పనులు చేపడతామన్నారు. పౌరాణిక, సాంఘిక నాటకాలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు ఆదేశించారు. దేవాదాయ శాఖ అధికారులు అన్ని శాఖల అధికారులను సమన్వయ పరుచుకొని, అధికారు లందరితో కలిసి పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి. అరుణ బాబు సూచించారు. జిల్లా ఎస్పీ కంచి. శ్రీనివాసరావు



మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో తిరుణాళ్ళ నిర్వహించేందుకు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో పల్నాడు జిల్లా ఉన్నతాధికారులు, పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ కోటప్పకొండను సందర్శించి పనులను పరిశీలించారు.

# సత్తా చాటిన చిలకలూరిపేట రూరల్ సిఐ సుబ్బానాయుడు



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
రెండు గంటల్లో చైన్ స్నాచర్లను పట్టుకున్న చిలకలూరిపేట రూరల్ సర్కిల్ పోలీసులు. తిమ్మాపురంలో ఈ రోజు మధ్యాహ్నం జరిగిన చోరీ ఘటన. దుకాణం నిర్వహిస్తున్న మహిళ మెడలో ఉన్న బంగారు గొలుసును లాక్కెళ్లిన దుండగులు. వెంటనే రంగంలోకి దిగిన సిఐ సుబ్బానాయుడు మరియు ఎడ్లపాడు ఎస్సై బాలకృష్ణలు మరియు వారి బృందం. గంటల వ్యవధిలో కేసును చేధించిన పోలీసులు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఎఎస్సై రోశి బాబు, హెడ్ కానిస్టేబుల్ యిర్మీయా, కొరివి మధు బాబు, సాంబ, తదితరులు కేసును చేధించిన బృందంలో ఉన్నారు.

## బీసీ మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
ఆంధ్రప్రదేశ్ బీసీల్లో వెలుగులు నింపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి గురుమూర్తి తెలిపారు. ఆదరణ - 3 పథకం ద్వారా 80వేల మంది మహిళలకు ఉచితంగా ట్రైనింగ్ ఇచ్చి కుట్టుమిషన్లను అందజేయనున్నట్లు వివరించారు. అలాగే ప్రతి నియోజకవర్గంలో 50 శాతం రాయితీతో జనరిక్ ఔషధ షాపుల ఏర్పాటుకు సహకరిస్తామన్నారు. కల్లు గీత, కుమ్మరి, వడ్రంగి, వడ్డెర, భవన నిర్మాణ కార్మికులకు తోడ్పాటునందిస్తామన్నారు.

# జీ.ఓ. ప్రకారం వేతనాలు ఇవ్వాలి

**సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జే.ఏ.సి. నాయకులు.**

**18బిఫిబ్రవరి న్యూస్ నైన్ గోదావరిఖని రిపోర్టర్**
ఈరోజు గోదావరిఖని సీఐటీయూ కార్యాలయంలో జేఏసీ సమావేశ జరిగింది. ఈ సమావేశంలో సీఐటీయూ,టి.యూ.సీ.ఐ, ఐ.ఎఫ్.టి.యూ సంఘాల నాయకులు వేల్పుల కుమారస్వామి, తోకల రమేష్, ఈ.నరేష్ లు మాట్లాడుతూ రామగుండం రీజియన్ పరిధిలోనిలలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు గత 3 రోజులుగా సమ్మె చేస్తున్నారు. ఈ సమ్మెకు పూర్తిస్థాయిలో మద్దతు తెలుపుతున్నామని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. లాభాలు ధ్యేయంగా సింగరేణి మరియు ఓ.బి.ప్రైవేట్ కంపెనీల జయమానులు పనిచేస్తున్నారని అన్నారు. కార్మికులకు చట్టాలను అమలు చేయాల్సి ఉన్నప్పటికీ వాటిని తుంగలో తొక్కి కార్మికులను బానిసలుగా మార్చి పనులు చేయించుకుంటున్నారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ గెలిపిస్తే స్థానిక




ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారు హై పవర్ కమిటీ వేతనాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ఆ హామీనీ ఇప్పుడు నిలబెట్టుకోవాలని అన్నారు. అంతే కాకుండా కనీస వేతనాలతో పాటు కనీస సౌకర్యాలు, రక్షణ పరికరాలు కూడా ఇవ్వడం లేదన్నారు. ఒక ప్రక్క కార్మికులు సమ్మె చేస్తుంటే మరో ప్రక్క ప్రైవేటు యాజమాన్యాలు పోలీసులను పెట్టీ క్యాంపు లో ఉన్న ఇతర రాష్ట్రాల కార్మికులతో పనులు చేయించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. నిన్నటి నుండి చర్చల పేరుతో అధికార పార్టీ మరియు సింగరేణి యాజమాన్యం కావాలని కాలయాపన చేస్తుందనీ అన్నారు. రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్, మరియుజే.బి.సి.సి.ఐ. సభ్యులు జనక్ ప్రసాద్ స్వయంగా చర్చల్లో ఉన్నారని అన్నారు. రెండవ రోజు చర్చలు కొనసాగుతున్నాయని ఈరోజైన జరుగుతున్న చర్చల్లో కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాడానికి ఒప్పందం చేసి కార్మికులకు న్యాయం చేయాలని అన్నారు. లేని పక్షంలో అన్ని కార్మిక సంఘాలను,కార్మికులను కలుపుకుని పెద్దయెత్తున పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈశమవేశంలో నాయకులు నెర్వట్ల నర్సయ్య,రాజేశం పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రంలోని వసతులను పరిశీలించిన కలెక్టర్




**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
ఫిబ్రవరి 27 తేదీన ఎమ్మెల్సీ ఎలక్షన్ జరుగనున్న సందర్భంగా పోలింగ్ కేంద్రాలను పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు పరిశీలించారు. మంగళవారం కారంపూడి మండలంలోని స్థానిక బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హై స్కూల్లో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లోని వసతులను పరిశీలించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు.

## ఏపీలోని కరువు మండలాల్లో ఉపాధి పని దినాలు పెంపు



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
ఏపీలోని కరువు మండలాల్లో ఉపాధి పని దినాలు 150 రోజులకు పెంచుతూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే 100 పని దినాలు వినియోగించుకున్న కుటుంబాలు మార్చి నెలాఖరులోగా మిగతా 50 ఉపయోగి ంచుకోవచ్చు. సత్యసాయి, అన్నమయ్య, కర్నూలు, చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో ఖరీఫ్-2024 కరువు ప్రభావిత 54 మండలాల్లో ఉపాధి పథకంలో అదనపు పని దినాల కోసం కేంద్రం ఆమోదించినట్లు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ పేర్కొంది.

## నేటి నుంచే దేశవ్యాప్తంగా 'నక్ష' పైలట్ ప్రాజెక్టు ప్రారంభం



పట్టణాలు, నగరాల్లోని అణువణువు ఇకపై డిజిటల్ రూపంలో నిక్షిప్తం కానుంది. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ మోడరైనైజేషన్ ప్రోగ్రాం (%ణ×ూ=వీూ%)లో భాగంగా 'నేషనల్ జియో స్పేషియల్ నాలెడ్జ్ బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హ్యాబిటేషన్స్ (నక్ష)' కార్యక్రమాన్ని చేపట్టింది. మంగళవారం రెండు లక్షల వరకు జనాభా ఉన్న 152 మున్సిపాలిటీల్లో పైలట్ ప్రాజెక్టు ప్రారంభం కానుంది.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం

**అన్ని దానాల కన్నా గొప్పదానం అన్న ప్రసాదం**
**శివ స్వాములకు అన్న ప్రసాద వితరణ**
**అన్న ప్రసాద వితరణ గావించిన లింగారం రాజు గౌడ్, శ్రీకృష్ణ ఏజెన్సీస్ శివరాత్రి పండుగ సందర్భంగా పూజా కార్యక్రమం**
**పూజ కార్యక్రమం నిర్వహించిన నారాయణరెడ్డి , స్వామి క్యామ శివ స్వామి మహేష్, బృందం..**

**(షాద్ నగర్ న్యూస్ 9) ఫిబ్రవరి 18**
శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయం బైపాస్ రోడ్ షాద్ నగర్ గుడిలో శివ స్వాములకు పూజా కార్యక్రమాలు నిర్వహించిన లింగారం రాజు గౌడ్ అన్నప్రసాద వితరణ గావించారు. అనంతరం రాజు గౌడ్ మాట్లాడుతూ.. శివరాత్రి పండుగ సందర్భంగా శివ స్వాములకు అన్న ప్రసాద వితరణ చేయడం మా అదృష్టం అని అన్నారు. మానవ జన్మ మహా గొప్పది, అందులో భక్తి మార్గం చాలా గొప్పది ,మన సంపాదనలో కొంతైనా భక్తి మార్గం ద్వారా అన్న ప్రసాదం లాంటి కార్యక్రమాలు చేయాలని అన్నారు. భగవంతుడు కోరే కోరిక ఒకటే భక్తులకు అన్న ప్రసాదం పేదలకు అన్నదానం వస్త్ర



దానం ఎంతో అవసరం మనకు తోచిన విధంగా చేయాలని అన్నారు. భగవంతుడు మన కుటుంబాన్ని మన రక్తసంబంధీకులను స్నేహితులను శ్రేయోభిలాషులను దీవిస్తూ ఆశీర్వాదం పొందుతామని అన్నారు. శివరాత్రి పండుగ సందర్భంగా శివ స్వాములకు అన్నప్రసాదం చేయడం అదృష్టంగా భావిస్తానని అన్నారు. అందరూ క్షేమంగా ఉండాలి.. అందులో మా కుటుంబం బాగుంటుంది భగవంతుడు ఎల్లవేళలా అనుగ్రహిస్తాడు ఆశీర్వదిస్తాడని అన్నారు. ప్రతిరోజు దాతల



సహాయ, సహకారాలతో ఈ కార్యక్రమం ముందుండి పూజ కార్యక్రమం అన్న ప్రసాదం నడిపిస్తున్న నడి కూడా రఘునాథ్ యాదవ్, మహేష్ యాదవ్, నడికూడ సంతోష్ యాదవ్, మల్లేష్ అశోక్, దర్శన్ గౌడ్, చిన్నయ్య గారి వెంకటేష్ యాదవ్, కుమార్ మరియు శివ స్వాములు శివ గురు స్వామి కృష్ణయ్య స్వామి, గురుస్వామి సత్యం స్వామి, మహేష్ స్వామి, కమ్మదనం నారాయణరెడ్డి నరేష్ స్వామి, విష్ణు స్వామి, పాల్గొన్నారు.

# త్వరలో కొత్తూరు పెంజర్ల మేకా గూడా,చటాన్ పల్లి బూర్గుల గ్రామాల పేరిధిలో అండర్ పాస్ మార్గాల ఏర్పాటు

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**
**ఏప్రిల్ లో పనులు ప్రారంభిస్తామని వెల్లడి..**
**రోడ్డు ప్రమాద నివారణలో భాగంగా నియోజకవర్గ పరిధిలో ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలలో అండర్ పాస్ మార్గాలను ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శరర్ తెలిపారు**

**(షాద్ నగర్ న్యూస్ 9) ఫిబ్రవరి 18**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్: పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 44 నెంబర్ జాతీయ రహదారి ఉన్న ప్రాంతాలలో కొత్తూరు, పెంజర్ల, మేక గూడా, చటాన్ పల్లి, బూర్గుల గ్రామాల పరిధిలో అండర్ పాస్ మార్గాల అవసరం ఉందన్నారు. అయితే ప్రస్తుతం కేశంపేట్, చటాన్ పల్లి మార్గాలను కలిపేలా ఒక అండర్ పాస్ నిర్మాణం




జరుగుతుందన్నారు. కలిపేలా మరో అండర్పాస్ నిర్మాణం జరుగుతుందని స్పష్టం చేశారు.రూ. 100 కోట్లతో ఈ పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. మార్చి చివరిలో గాని, ఏప్రిల్ మొదటి వారంలో గాని పనులు పూర్తవుతాయని వెల్లడించారు. ఆయా ప్రాంతాలలో వరుస క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదాలు చూసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి సమస్యను తీసుకువెళ్లడం జరిగిందని, ఆయన స్పందించి దీనికోసం నిధులు మంజూరు చేశారని వెల్లడించారు. త్వరలో మిగతా చోట్ల కూడా అండర్ పాస్ నిర్మాణాలు చేపడతామని వెల్లడించారు. టెండర్ ప్రక్రియ కూడా పూర్తయిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, కొత్తూరు ఉమ్మడి మండల మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన యరపతినేనిశ్రీనివాసరావు



**న్యూస్ 9పల్నాడు జిల్లా ప్రతినిధి:-పల్నాడు జిల్లా**
పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీకార్యాలయం నందు యరపతినేని శ్రీనివాసరావు ప్రెస్ మీట్ లో పాల్గొనటం జరిగింది.అనంత రం గురజాల నియోజకవర్గం లో వివిధ అనారోగ్య కారణాల తో బాధపడుతూ హాస్పటల్లో చికిత్స చేయించుకునిమరియు ఆర్థిక స్తోమత లేక చికిత్స చేయించుకోలేని పరిస్థితుల్లో ఉన్న పేద ప్రజలకు బాసటగా ఉన్న ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 21 మంది లబ్ధిదా రులకు గురజాల శాసనసభ్యు లు యరపతినేని శ్రీనివాసరా వు రూ.21,07,128/-(ఇరవై ఒక్క లక్ష ఏడు వేల నూట ఇరవై ఎనిమిది) రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను అందజేయడం జరిగింది.

# అలపాటి రాజేంద్రప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలిమంత్రి. గొట్టిపాటి, శాసనసభ్యులు జూలకంటి

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
కారంపూడి లో మంత్రి గొట్టిపాటి రవికుమార్, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి మంగళవారం పర్యటించారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో విద్యుత్ శాఖ మంత్రి, పల్నాడు జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి. రవికుమార్, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి పాల్గొన్నారు. కారంపూడి పరిసరప్రాంతాల్లో ఉపాధ్యాయులు, పట్టభద్రులను కలిసి ఆలపాటిని గెలిపించాలని వారు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ అసమర్థ పాలనతో ఆంధ్రప్రదేశ్ కు రాజధాని లేకుండా పోయింది అని అన్నారు.ఐదేళ్లు అధికారం ఇస్తే ఏపీని లక్షల కోట్ల రూపాయిల అప్పుల కుప్పగా జగన్ రెడ్డి మార్చారు అని అన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏపీ అభివృద్ధి వైపు పరుగులు పెడుతుంది అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని ఖచ్చితంగా అమలు చేస్తాం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతోనే విశాఖ ఉక్కు పరిశ్రమకు పూర్వవైభవం వచ్చిందన్నారు. నేడు రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ప్రజా సంక్షేమంలో రాజీ లేదు అని తెలిపారు. ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు,



లక్షలాది మందికి సంక్షేమ పెన్షన్లు అందిస్తున్నాం అని అన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.

## సామాజిక సేవలో మరో ముందడుగు మాజీ బిఆర్ఎస్ పార్టీ ఎంపీపీ నర్సింలు యాదవ్ చేతుల మీదుగా 60000 సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**హత్నూర మండలం ఫిబ్రవరి 18 న్యూస్ 9**
హత్నూర మండలం . దౌల్తాబాద్ కు చెందిన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ నుండి మంజూరైన 60000 విలువైన చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు ప్రభుత్వ సహాయం అందించేందుకు తీసుకున్న చర్యలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందించేందుకు బిఆర్ఎస్ పార్టీ నరసింహులు యాదవ్ నిరంతరం కృషి చేస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన నివాసంలో హత్నూర మండలం మాజీ ఎంపీపీ నర్సింహులు యాదవ్ మాట్లాడుతూ, ప్రజల కష్టాలను తీర్చేందుకు, ప్రభుత్వ పథకాలను



మరింత వేగంగా అందించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

## ఐ ఎన్ టి సి ప్రెసిడెంట్ సంజీవరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి పూసల తిరుపతి

**18బిఫిబ్రవరి న్యూస్ నైన్ గోదావరిఖని రిపోర్టర్.**
ఆల్ ఇండియా ఐఎన్టియుసి ప్రెసిడెంట్ ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఎక్స్ లేబర్ మినిస్టర్ సి డబ్ల్యూ సి మెంబర్ ఎక్స్ ఎంపీ రాజ్యసభ సభ్యులు సంజీవరెడ్డి పుట్టినరోజులు పురస్కరించుకొని ఈరోజు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి భూసాల తిరుపతి మర్యాదపూర్వకంగా హైదరాబాదులో తన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసినారు



# విధుల్లో నిర్లక్ష్యం ఐదుగురు వైద్యులతో సహా తొమ్మిది మంది సస్పెండ్

**రాజమండ్రి :**
కొందరు వైద్యులు, సిబ్బంది విధులు నిర్వహించకుండా సంతకాలు చేసి వెళ్లిపోవడాన్ని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం ఆకస్మిక తనిఖీ సమయంలో గుర్తించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు.దీంతో ఇవాళ ఐదుగురు వైద్యులు, నలుగురు కార్యాలయ సిబ్బందిని సస్పెండ్ చేశారు. మంత్రి సుభాష్ సోమవారం ఆసుపత్రిని తనిఖీ చేసిన సమయంలో ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్‌తోపాటు మరో ముగ్గురుడ్యూటీ డాక్టర్లు విధుల్లో లేరు. వెంటనే ఈఎస్ఐ ఆసుపత్రి నుంచే బీమా వైద్య సేవల సంచాలకులు ఆంజనేయులుతో ఫోన్‌లో మాట్లాడి అక్కడి పరిస్థితిని వివరించారు. ఆసుపత్రి వైద్యులు కొందరు విధులకు డుమ్మాకొట్టి ప్రైవేటు ప్రాక్టీసులు చేసుకుంటున్నారనే ఫిర్యాదులు వస్తుండటంతో మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు.
ఇక్కడి వైద్య సేవల తీరుపై నవంబరులో కార్మిక సంఘాల నాయకులు, ఈఎస్ఐ చందాదారులు ఆందోళన చేసినప్పటికీ పరిస్థితిలో మార్పు రాకపోవడంతో మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఇవాళ ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఈఎస్ఐ బీమా చందాదారులు, వారి కుటుంబ సభ్యులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు




కట్టుబడి ఉందని, రోగుల సంరక్షణలో ఏదైనా నిర్లక్ష్యం లేదా క్రమశిక్షణా రాహిత్యాన్ని సహించబోమని ఈ సందర్భంగా బీమా వైద్య సేవల డైరెక్టరు ఓ ప్రకటనలో హెచ్చరించారు. రాజమహేంద్రవరం వైద్యులు, సిబ్బందిపై విధి నిర్వహణ విషయంలో విచారణ జరుగుతోందని, సమగ్ర నివేదిక ఆధారంగా మరిన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ధర్మరక్షకులపై దాడులా ప్రభుత్వాన్ని నిలదీసిన కేటీఆర్



**చిలుకూరు బాలాజీ**
ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, ధర్మరక్షకులపై దాడులు చేస్తారు%ొ%రాజ్యాంగ రక్షకులు చూస్తూ కూర్చుంటారు" అంటూ కామెంట్స్ చేశారు కేటీఆర్. దాడికి సంబంధించిన వీడియోలు ఉన్నా కూడా.. హోం మంత్రి? ముఖ్యమంత్రి? ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఘటనపై హిందూ ధర్మ పరిరక్షకులు ఒక్క మాట కూడా మాట్లాడలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ లో శాంతి, భద్రతలు పరి రక్షించడం లో రేవంత్ సర్కార్ వైఫల్యం చెందిందని ఫైర్ అయ్యారు.ఇది ఇలా ఉంటే రంగారెడ్డి జిల్లా చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు సీఎస్ రంగరాజన్‌పై దాడి ఘటన కలకలం రేపుతోంది. రామరాజ్యం అనే ర్యాడికల్ సంస్థకు చెందిన 20 మంది దాడి చేసినట్టు పోలీసులు గుర్తించారు. రామరాజ్య స్థాపనకు మద్దతు ఇవ్వాలని కొంతమంది వ్యక్తులు కోరారని..అందుకురంగరాజన్ నిరా కరించడంతో తమ కుమారుడిని తీవ్రంగా హింసించారని ఆయన తండ్రి సౌందర్ రాజన్ తెలిపారు. దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు.దాడి ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.ఈ నెల 7 తేదీన దాడి ఘటన జరిగినట్టు బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే రెండు రోజుల తర్వాత విషయం వ్యక్తమవుతున్నాయి.చిలుకూరు ఆలయ అర్చకుడు రంగరాజన్‌పై దాడి కేసులో దర్యాప్తు ముమ్మరం చేశారు పోలీసులు. ఘటనలో 22 మందిపై కేసు నమోదు చేసిన మొయినాబాద్ పోలీసులు..17 మంది నిందితులను గుర్తించారు. ప్రధాన నిందితుడు రాఘవరెడ్డిని ఇప్పటికే రిమాండ్‌కు తరలించిన పోలీసులు. పరారీలో ఉన్న నిందితుల కోసం నాలుగు బృందాలుగా విడిపోయి గాలిస్తున్నారు..

# బ్రెజిల్ కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం

**హైదరాబాద్ :**
అంతర్జాతీయ స్టార్టప్ భాగస్వామ్యానికి టీ హబ్ , బ్రెజిల్ కు చెందిన గోయస్ కంపెనీ ఆధ్వర్యంలో పనిచేసే హబ్ గోయస్ తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు.. ఆ సంస్థ ప్రతినిధులతో నేడు హైదరాబాద్ లోని హెచ్ఐసీసీలో ఈ సమావేశం జరిగింది. మీటింగ్ అనంతరం టీ హబ్ సి ఈ ఓ ఆజిత్ జాగిర్దార్, గోయస్ స్టేట్ సైన్స్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ సెక్రెటరీ జోస్ ఫ్రెడెరికో లైరా నెట్టో ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందంతో తెలంగాణ స్టార్టప్‌లకు బ్రెజిల్‌లో అవకాశాలు, అలాగే బ్రెజిల్ స్టార్టప్‌లకు మన రాష్ట్రంలో అవకాశాలు లభిస్తాయని అధికారులు అంచనాకు వచ్చారు.ప్రధానంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, ఐటీ, అగ్రి-టెక్, హెల్త్ కేర్, బయోటెక్, మైనింగ్ రంగాల్లో పరస్పర సహకారంతో ముందుకెళ్లనున్నట్లు అధికారులు తెలిపారు.మార్కెట్ యాక్సెస్‌తో పాటు కెపాసిటీ బిల్డింగ్ ఇంక్యుబేషన్, సాంకేతిక భాగస్వామ్యం, పెట్టుబడుల అవకాశాల మెరుగుదల వంటి కీలక అంశాలపై టీ-హబ్ , హబ్ గోయస్ కలిసి పని చేస్తాయని.. రెండు దేశాల స్టార్టప్ ఎకో సిస్టమ్‌ల మధ్య సంబంధాలను ఈ ఒప్పందం చేయనుందని వెల్లడించారు.




# పెద్ద గట్టు జాతర హైదరాబాద్ విజయవాడ రూట్లో ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్,**
ఈ క్రమంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ట్రాఫిక్ ఆంక్షలుజాతీయ రహదారి-65పై ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు సూర్యాపేట ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. ట్రాఫిక్ ఆంక్షలు నేటి నుంచే అమల్లోకి వస్తాయన్నారు. హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెళ్లు వాహనాలను నార్కట్ పల్లి వద్ద మళ్లించి నల్గొండ, మిర్యాలగూడ, హుజూర్ నగర్, కోదాడ మీదుగా విజయవాడకు మళ్లించనున్నారు. అలాగే విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్లే వాహనాలను కోదాడ వద్ద మళ్లించి హుజూర్ నగర్, నేరేడుచర్ల, మిర్యాలగూడ, నల్గొండ, నార్కట్‌పల్లి మీదుగా హైదరాబాద్ కు మళ్లించనున్నారు.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మక్తల్లో ఏసీబీ అధికారుల దాడులు

### సిఐ ఇద్దరు కానిస్టేబుళ్ల అరెస్ట్
### రూ.20,000 లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం

**మక్తల్, ఫిబ్రవరి 18 :** మక్తల్ పట్టణంలో ఏసీబీ అధికారులు దాడులు కలకలం రేపాయి .ఒక రేప్ కేసు కు సంబంధించిన నిందితుడికి అనుకూలంగా చార్జీషీట్ వేయాలనే అంశంపై రూ. 20,000 లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు నారాయణపేట జిల్లాలోని మక్తల్ పట్టణంలో మంగళవారం రోజు సిఐ ఇద్దరు కానిస్టేబుళ్లు పట్టుబడిన సంఘటన చోటు చేసుకుంది .ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబ్నగర్కు చెందిన సంధ్యా వెంకట రాములు అనే వ్యక్తి మక్తల్ పట్టణంలోని శ్రీనిధి ఫైనాన్స్ సొసైటీ నిర్వహిస్తున్నారు .ఈ క్రమంలో ఐతడిపే రేప్ కేసు నమోదు అయింది. 220 / 2025 అండర్ 376 ,506 ఐపిసి సెక్షన్ కింద కేసు నమోదు కావడం జరిగింది. ఈ కేసులో నిందితుడు హైకోర్టు నుండి ముందస్తు బెయిల్ పొందడం జరిగింది .కండిషన్ బెల్ పై ఉన్న నిధితుడు ఈ కేసులో తనకు అనుకూలంగా చార్జీషీట్ నమోదు చేయాలని స్థానిక సీఐ చంద్రశేఖర్ తో రూ.20వేలకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు .ఆదివారం మక్తల్ సీఐ కార్యాలయం పై ఏసీబీ డిఎస్పీ బాలకృష్ణ మరో అయిదు మంది అధికారులు దాడి చేసిన సమయంలో కానిస్టేబుల్ నరసింహ నిందితుడి నుండి తీసుకున్న 20 వేల రూపాయలను ఏసీబీ అధికారులు రికవరీ చేశారు .సిఐ చంద్రశేఖర్ ఆదేశాల మేరకే రూ.20 వేలు తీసుకున్నట్లు వెల్లడించడంతో సిఐ చంద్రశేఖర్ తో పాటు కానిస్టేబుల్ నరసింహ, శివారెడ్డి లను అదుపులోకి తీసుకున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని డిఎస్పి బాలకృష్ణ వెల్లడించారు.

# సామాజిక సమరసత రాష్ట్ర ప్రముఖ్ అప్పల ప్రసాద్‌కి ఘన సన్మానం...



**నారాయణపేట, ఫిబ్రవరి 18 :** ఉట్కూరు మండల పరిధిలోని చిన్నపిల్ల గ్రామంలో సోమవారం రాత్రి చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన సామాజిక సమరసత రాష్ట్ర ప్రముఖ్ అప్పల ప్రసాద్ గారికి బిజ్వార్ గ్రామ బిజెపి నాయకులు శాలువా,పూల మాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా భాజపా సీనియర్ నాయకులు దొరోల్ల కృష్ణయ్య,మహేష్ గౌడ్ మాట్లాడుతూ హిందూ సనాతన ధర్మం కోసం,దేశం కోసం ప్రాణాలర్పించిన వీరుల చరిత్రలను యువతకు విపులంగా తెలియ జేయడంలో అప్పల ప్రసాద్ గారికి సాటి మరేవరు రారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎం.అశోక్ రాఘవేందర్,శివకుమార్,సప్పటి చిన్న నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

**గోదావరిఖని ఫిబ్రవరి 18 :-** సింగరేణి సేవా సమితి ఆర్జీ-1 ఆద్వర్యంలో మాత రిసెర్చి ఇనిస్టూట్ స్వచ్ఛంద సంస్థ హైదరాబాదు వారి ద్వారా ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరంను ఆర్.సి.ఓ.ఏ క్లబ్ నందు 19వ తేదీ బుధవారం రోజున ఉదయం 10.00 గం.ల నుండి సా: 6.00 గం.ల వరకు నిర్వహించుచున్నారు.ఇట్టి ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరం నందు డా: శ్రీ. విశ్వనాధ మహర్శి, ఆయుర్వేద స్పెషలిస్టు ప్రత్యేకించి ఇంగ్లీష్ మందులచే తక్కువ కాని వివిధ వ్యాధులకు అనారోగ్య సమస్యలకు చర్మవ్యాధులకు, మోకాళ్ళ నొప్పులకు, గుండె దడ, బిపి, షుగర్, థైరాయిడ్, మల బద్ధకం, అజీర్ణం, పక్షవాతం, అస్తమా, స్త్రీలకు సంబంధించిన వ్యాధుల నివారణ కోసం ఈ వైద్య శిభిరము నిర్వహించుచున్నారు. వైద్య పరీక్ష లు పూర్తిగా ఉచితము. మందులకు నామ మాత్రము వెల తీసుకొనబడును. వివరములకు :-డా: శ్రీ. విశ్వనాధ మహర్శి, ఆయుర్వేద స్పెషలిస్టు, సెల్ నెం 98495 74706 సంప్రదించ గలరు.ఇట్టి అవకాశమును సింగరేణి ఉద్యోగస్తులు మరియు వారి కుటుంబ సభ్యులు, సింగరేణి ప్రభావిత మరియు పారిశ్రామిక ప్రాంత ప్రజలు సద్వినియోగించుకొనగలరని తెలియజేయడమైనది.

# శిథిలమైన నాళాలను పునర్నిర్మించేందుకు చర్యలు చేపట్టాలి



**గోదావరిఖని ఫిబ్రవరి 18 -**మురుగు నీరు నిలిచిపోకుండా శిధిలమైన నాలాలను పునర్నిర్మించే%శీ%దుకు చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఆదేశించారు. మంగళవారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 10, 38, 39 డివిజన్ లలో పర్యటించి ఉపరితల కాలువలను పరిశీలించారు. 2 ఎ ఇంక్ లైన్ మోరీ వద్ద శిధిలమైన నాలా కారణంగా మురుగు నీరు నిలిచిపోయిన నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా పునర్నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షా కాలంలో లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురి కాకుండా వరద నీటి కాలువల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. 39 వ డివిజన్ లోని ఎన్ టి పి సి డంపింగ్ యార్డ్ ను పరిశీలించి చెత్త పేరుకుపోకుండా కుప్పలను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు.నిబంధనలకు విరుద్ధంగా చెత్తను తగలబెట్టరాదని అన్నారు.ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , ఎస్ ఇ శివానంద్ ,డి ఇ ఇ జమీల్ తదితరులు పాల్గొన్నారు.

# జీ ఓ ప్రకారం వేతనాలు ఇవ్వాలి

### సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జే.ఏ.సి. నాయకులు



**గోదావరిఖని ఫిబ్రవరి 18** మంగళవారం గోదావరిఖని సీఐటీయూ కార్యాలయంలో జేఏసీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో సీఐటీయూ,టి.యూ.సీ.ఐ, ఐ.ఎఫ్. టి.యూ సంఘాల నాయకులు వేల్పుల కుమారస్వామి,తోకల రమేష్, ఈ.నరేష్ లు మాట్లాడుతూ రామగుండం రీజియ న్ పరిధిలోని ఓసీపీ లలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులు గత 3 రోజులుగా సమ్మె చేస్తున్నారు. ఈ సమ్మెకు పూర్తిస్థాయిలో మద్దతు తెలుపుతున్నామని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. లాభాలు ధ్యేయంగా సింగరేణి మరియు ఓ.బి.ప్రైవేట్ కంపెనీల యజమానులు పనిచేస్తున్నారని అన్నారు. కార్మికులకు చట్టాలను అమలు చేయాల్సి ఉన్నప్పటికీ వాటిని తుంగలో తొక్కి కార్మికులను బానిసలుగా మార్చి పనులు చేయించుకుంటున్నారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ గెలిపిస్తే స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ హై పవర్ కమిటీ వేతనాలు ఇప్పిస్తామని హామీఇచ్చారని,కనీస వేతనాలతో పాటు కనీస సౌకర్యాలు,రక్షణ పరికరాలు కూడా ఇవ్వడం లేదన్నారు.ఒక ప్రక్క కార్మికులు సమ్మె చేస్తుంటే మరో ప్రక్క ప్రైవేటు యాజమాన్యాలు పోలీసులను పెట్టీ క్యాంపు లో ఉన్న ఇతర రాష్ట్రాల కార్మికులతో పనులు చేయించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. నిన్నటి నుండి చర్చల పేరుతో అధికార పార్టీ మరియు సింగరేణి యాజమాన్యం కావాలని కాలయాపన చేస్తుందనీ అన్నారు. రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్, మరియు జే.బి.సి.సి.ఐ. సభ్యులు జనక్ ప్రసాద్ స్వయంగా చర్చల్లో పాల్గొన్నారని అన్నారు. రెండవ రోజు చర్చలు కొనసాగుతున్నాయని ఈరోజైన జరుగుతున్న చర్చల్లో కార్మికుల కు కనీస వేతనాలు అమలు చేయాడానికి ఒప్పందం చేసి కార్మికులకు న్యాయం చేయాలని అన్నారు.లేని పక్షంలో అన్ని కార్మిక సంఘాలను,కార్మికులను కలుపుకుని పెద్దయెత్తున పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.ఈశమవేశంలో నాయకులు నెర్వట్ల నర్సయ్య,రాజేశం పాల్గొన్నారు.

# వికసిత భారత్ లక్ష్యాలను చేరుకోవడంలో మైనింగ్ రంగానికి కీలక పాత్ర

### క్రిటికల్ మినరల్స్ మైనింగ్ లో అవకాశాలపై సింగరేణి అధ్యయనం
### ఎంఈఏఐ జాతీయ సదస్సులో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్



**గోదావరిఖని ఫిబ్రవరి 18 :-** మన దేశాన్ని 2047 నాటికి అగ్రదేశంగా తీర్చిదిద్దేందుకు రూపొందించుకున్న వికసిత్ లక్ష్యాలను చేరుకోవడంలో మైనింగ్ రంగం పాత్ర అత్యంత కీలకమని ముఖ్యంగా క్రిటికల్ మినరల్స్ రంగంలో గణనీయమైన పురోగతి సాధించాల్సిన అవసరం ఉందని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రోత్సాహంతో క్రిటికల్ మినరల్స్ అన్వేషణ లో ఉన్న అవకాశాలపై సింగరేణి ఆధ్వర్యంలో అధ్యయనానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా మైనింగ్ రంగంలో సంస్కరణలు తీసుకురావడం, బడ్జెట్లో ప్రత్యేక నిధులను కేటాయించడం ద్వారా ఈ రంగంపై దృష్టిసారి స్తోందన్నారు.ఇప్పటి వరకు ప్రభుత్వ రంగ సంస్థల ఆధ్వర్యంలో బొగ్గు,ఇనుము తదితర ఖనిజాన్వేషణ పెద్ద ఎత్తున సాగుతోందని, రానున్న రోజుల్లో క్రిటికల్ మినరల్స్ కు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. మైనింగ్ ఇంజినీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ ఛాప్టర్ ఆధ్వర్యంలో "ఖనిజ అన్వేషణ: ఆత్మనిర్భర్ వికసిత భారత్ - 2047 వైపు ముందడుగు" అన్న అంశంపై హైదరాబాద్ లో రెండు రోజుల పాటు నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సు ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు.లిథియం,కోబాల్ట్, నికెల్ తదితర అరుదైన ఖనిజాల అన్వేషణ చేపట్టడం ద్వారా భవిష్యత్ టెక్నాలజీ అభివృద్ధికి దోహదపడిన వాళ్లం అవుతామన్నారు.ముఖ్యంగా మన దేశాన్ని 2070 నాటికి నెట్ జీరోగా మార్చాలన్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ఈ అరుదైన ఖనిజాల అన్వేషణ ప్రస్తుతం అత్యవసరం`మన్నారు.వీటి కోసం పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తూ అనుమతుల జారీని వేగవంతం చేయడం ద్వారా ముందడుగు వేయొచ్చన్నారు. అదే సమయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్ లాంటి అత్యాధునిక సాంకేతికతలను మైనింగ్లో విస్తృతంగా ఉపయోగించుకోవాలన్నారు. అక్రమ మైనింగ్ను నిరోధించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడవచ్చన్నారు. ఈ సదస్సులో ఎన్ ఎం డీ సీ డైరెక్టర్(కమర్షియల్) వి.సురేశ్, డైరెక్టర్ (టెక్నికల్), ఎంఈఏఐ హైదరాబాద్ ఛాప్టర్ ఛైర్మన్ వినయ్ కుమార్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.విశ్వనాథ్, సలహాదారు ఎ.కె.శుక్లా, విశ్రాంత డైరెక్టర్ సత్పతి, ఎన్ ఎల్ సీ విశ్రాంత సీఎండీ సురేంద్ర మోహన్ మాట్లాడారు. సింగరేణి జీఎం(కో ఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ, ఎంఈఏఐ సభ్యులు, మైనింగ్ రంగ నిపుణులు పాల్గొన్నారు.

# నుమాయిష్ లో సింగరేణి సేవా సమితి స్టాల్ కు ద్వితీయ బహుమతి

### సీఎండీ ఎన్.బలరామ్ అభినందనలు



**గోదావరిఖని ఫిబ్రవరి 18 -** హైదరాబాద్ నాంపల్లిలో జరిగిన 84వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన (నుమాయిష్) లో సింగరేణి సేవా సమితి ఏర్పాటు చేసిన మహిళా శక్తి మార్కెట్.. స్వయం ఉపాధి ఉత్పత్తుల స్టాల్కు ద్వితీ య బహుమతి లభించింది. నుమాయిష్ లో మొత్తం 2200కు పైగా స్టాల్ను ఏర్పాటు చేయగా ఇందులో ప్రభుత్వ విభాగంలో సింగరేణి సేవా సమితి స్టాల్కు బహుమతి లభించింది. సోమవారం సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో ఎగ్జిబిషన్ సొసైటీ నిర్వాహకులు బహుమతులు ప్రదానం చేశారు. స్టాల్ డెకరేషన్, వస్తు విక్రయాలు జరుగుతున్న తీరు, సందర్శకుల అభిప్రాయాలు తదితర అంశాలను పరిశీలించిన న్యాయ నిర్ణేతలు ఉత్తమ స్టాల్ను ఎంపిక చేసినట్లు సొసైటీ నిర్వాహకులు వెల్లడించారు. నుమాయిష్ లో ప్రదానం చేసిన బహుమతిని ఈడీ (మార్కెటింగ్), జీఎం(కో ఆర్డినేషన్), సింగరేణి సేవా సమితి ఉపాధ్యక్షులు ఎస్డి.ఎం.సుభానీ, పీఆర్వో , సేవా సమితి కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ శ్రీకాంత్ లు సీఎండీ ఎన్.బలరామ్ కు అందజేశారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ సింగరేణి స్టాల్కు బహుమతి ద్వారా గుర్తింపు రావడం అభినందనీయమన్నారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లోనూ మహిళల స్వయం ఉపాధి కోసం సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణలు అందజేస్తున్నామన్నారు. అలాగే స్వయంగా యూనిట్లు ఏర్పాటు చేసుకున్న మహిళల వస్తువులను విక్రయించేందుకు వీలుగా హైదరాబాద్ నుమాయిష్ లో ప్రతీ ఏటా స్టాల్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇదే కాకుండా ఉప్పల్ శిల్పారామంలోనూ సేవా సమితి స్టాల్ ద్వారా సేవా ఉత్పత్తులను విక్రయించేందుకు అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో నిరుద్యోగ యువతీ యువకులకు కూడా సంస్థ తరఫున వృత్తి శిక్షణలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. 45 రోజుల పాటు సాగిన నుమాయిష్ లో సింగరేణిని లోని 10 ఏరియాలకు చెందిన మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. దాదాపు 6 లక్షలకు పైగా విలువ చేసే క్లాత్ బ్యాగులు, జ్యూట్ బ్యాగ్లు, మగ్గంపై తయారీ చేసిన ఉత్పత్తులను విక్రయించారు. తమకు గత 20 ఏళ్లుగా నుమాయిష్ లో స్టాల్స్, హైదరాబాద్ లో వసతి ఏర్పాటు చేస్తున్న సింగరేణి యాజమాన్యానికి సేవా సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఏఐటీయూసీ పై అనవసరపు ఆరోపణలు మానుకోవాలి

### గుర్తింపు సంఘంగా బాధ్యతగా వ్యవహరిస్తున్నాం

**గోదావరిఖని ఫిబ్రవరి 18 :-** సింగరేణి లో గుర్తింపు సంఘం గా గెలిచిన తరువాత ఏఐటియుసి బాధ్యత గా వ్యవహరిస్తూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని, ఏఐటియుసి నాయకులు సింగరేణి లో ఫ్రీ మస్టర్లు ఎవరు తీసుకోవడం లేదని, ఏఐటియుసి నాయకులు అందరు విధులు నిర్వహిస్తూ గనులపై కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని, ఏఐటియుసి పై హెచ్ ఎం ఎస్ నాయకుడు రియాజ్ అహ్మద్ చేస్తున్న అనవసరపు ఆరోపణలను ఖండిస్తున్నామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు పేర్కొన్నారు. మంగళవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో ఎన్నికలు రాకముందు నుంచే కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి నిరంతరం కృషి చేస్తుందని, నేడు కార్మిక వర్గం అనుభవిస్తున్న అనేక హక్కులు ఏఐటియుసి పోరాటం వల్లనేనని,ఏఐటియుసి నాలుగు సార్లు గుర్తింపు సంఘం గా గెలిచిందని వారు పేర్కొన్నారు. సింగరేణి చరిత్రలో ఏఐటియుసి యూనియన్ కార్మిక వర్గ సంక్షేమం కోసం వారి హక్కుల కోసం ఉద్యమాలు చేయడం జరుగుతుందని వారు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాల వల్ల సింగరేణి లో నూతన గనులు రావడం లేదని, సంస్థ రక్షణ కోసం, అభివృద్ధి కోసం, కార్మికుల సంక్షేమం కోసం వారి హక్కుల సాధన కోసం ఏఐటియుసి నిరంతరం కృషి చేస్తుంటే ఓర్వలేక ఏఐటియుసి నాయకులు ఫ్రీ మస్టర్లు పడి పోతున్నారని, గుర్తింపు సంఘం కార్మికుల సమస్యలను పరిష్కరించడం లేదని హెచ్ ఎం ఎస్ నాయకుడు రియాజ్ అహ్మద్ చేస్తున్న విమర్శలు సహేతుకంగా లేవని, ఏఐటియుసి పై చౌకబారు మాటలు విమర్శలు మానుకోవాలని వారు సూచించారు.ఈ సమావేశంలో ఏఐటియు సి నాయకులు తాళ్ళపెల్లి మల్లయ్య, చెప్యాల మహేందర్ రావు, వొడ్నాల మల్లయ్య, గాండ్ల కుమార్, సిరిసిల్ల మల్లేష్, జెరిపోతుల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపేట జిల్లా బిజెపి అధ్యక్ష పదవికి నామినేషన్ వేసిన బి.కొండయ్య

### కొండయ్యకు జిల్లా అధ్యక్ష పదవిని ఇవ్వాలంటూ అధిష్టానాన్ని కోరిన నియోజకవర్గ నాయకులు




**నారాయణపేట, ఫిబ్రవరి 18** నారాయణపేట జిల్లా బిజెపి అధ్యక్ష పదవి కోసం మక్తల్ పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు బి. కొండయ్య మంగళవారం జిల్లా కేంద్రంలో నామినేషన్ స్వీకరణ అధికారి కట్ట సుధాకర్ రెడ్డికి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. పేట బిజెపి అధ్యక్ష పదవి కోసం నామినేషన్ వేసిన కొండయ్య బిజెపిలో ఎన్నో ఏళ్ల నుండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. మక్తల్ ఎంపీపీగా పనిచేశారు. బాల్యం నుండి స్వయంసేవకుగా, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కార్యక్రమంలో క్రియాశీలకంగా పాల్గొన్నారు. 1986 నుండి 1995 వరకు పత్రిక విలేకరిగా పనిచేశారు. 1995లో మక్తల్ ఎంపీటీసీ నాలుగవ స్థానం నుండి పోటీ చేసి గెలుపొందారు. మరొకసారి మక్తల్ ఒకటి స్థానం నుండి ఎంపీ టీసీగా పోటీ చేసి గెలుపొంది మక్తల్ ఎంపిపి పీఠం కైవాసం చేసుకుని ఎంపీపీ గా పని చేశారు.జెడ్పిటిసి మెంబర్, గా మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేశారు. మక్తల్ నియోజకవర్గం లో పార్టీ పటిష్టత కోసం ఎనలేని కృషిచేసి మొదటిసారి మక్తల్ మున్సిపల్ చైర్మన్ స్థానం కైవసం చేసుకోవడంలో సఫలీకృతమై అధిష్టానం మెప్పు పొందారు. మక్తల్ నియోజకవర్గం లో 18 ఎంపీటీసీ స్థానాలు 25 మంది సర్పంచులు 15 మంది సింగల్ విండో డైరెక్టర్లు అనేక మంది ఉపసర్పంచ్లు గెలవడం కోసం నిరంతరం శ్రమించిన కొండయ్య కు పార్టీ జిల్లా అధ్యక్షునిగా అవకాశం ఇస్తే పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని కొండయ్య తెలిపారు. భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బి కొండయ్య ప్రస్తుతం కొనసాగుతున్నారు. వెనుకబడిన మక్తల్ నియోజకవర్గ అభివృద్ధికి ఎన్నో పోరాటాలు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉండి ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ ముందుకు వస్తున్న నేతకు జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని బిజెపి నాయకులు కార్యకర్తలు కోరుతు న్నారు. కొండయ్య సేవలను బిజెపి అధిష్టానం గుర్తించి నారా యణపేట జిల్లా అధ్యక్షులు పదవికి అన్ని అర్హతలు ఉన్నా తమ నాయకుడిని ఎన్నుకుంటే నారాయణపేట జిల్లాలో పార్టీకి వన్నె తీసుకువస్తారని పలువురు పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నారు.

## కూకట్ పల్లి నూతన సిఐ రాజేష్ కు శుభాకాంక్షల వెల్లువ



**కూకట్ పల్లి** నూతన సిఐ గా బాధ్యతలు చేపట్టిన సిఐ రాజేష్ ను మంగళవారం భారతీయ జనతా పార్టీ నేతలు కలిసి శాలువతో సత్కరించి పుష్పగుచ్చాలని అందజేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. నేరాల నియంత్రణకు సహకరించాలని సిఐ సూచించారు. అదే విధంగా ఎస్సై సతీష్ రెడ్డి ని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. కార్యక్రమంలో బీజేపీ వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ వంశీ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వై. భాసజెర్ రెడ్డి నేతలు మల్లికార్జున్ రెడ్డి, సిహెచ్.వేణుగోపాల్, బి.కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సేంట్ పీటర్ సెంట్రల్ పబ్లిక్ హైస్కూల్ విద్యార్థి కి సివి రామన్ అవార్డ్





**,ఖాజీపేట్. ఫిబ్రవరి 18. 2.2025 :**సేంట్ పీటర్ సెంట్రల్ పబ్లిక్ హైస్కూల్ లో మూడవ తరగతి చదువుతున్న జాజ్లాన్ ఖాన్ కు సుచిర్ ఇండియా ఫౌండేషన్ వారు నిర్వహించిన 32వ తెలంగాణ స్టేట్ లెవెల్ ఒలంపియాడ్ టాలెంట్ టెస్ట్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించినందుకు సర్ సివి రామన్ యంగ్ జీనియస్ అవార్డు ను గత ఆదివారం హైదరాబాద్ లోని కళా తోరణం లో సినీ నటుడు రావు రమేష్ చేతుల మీదుగా అందుకున్నారు. జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన జాజ్లాన్ ఖాన్ ను క్లాస్ టీచర్, స్కూల్ యాజమాన్యం, తోటి విద్యార్థులు అభినందించారు. జాజ్లాన్ ఖాన్ తల్లి సేంట్ పీటర్ సెంట్రల్ పబ్లిక్ హైస్కూల్ లో టీచర్, తండ్రి జర్నలిస్ట్ గా పని చేస్తున్నారు.

## పందులను దొంగిలిస్తున్న వారిపై ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు



**వనపర్తి జిల్లా ఆత్మకూర్ ఫిబ్రవరి 18 :** ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం అర్ధరాత్రి కొంతమంది దుండగులు శ్రీ పర మేశ్వర స్వామి చెరువు కట్ట సమీపంలో దాదాపు పందులను ఎత్తుకెళ్లినట్లు ఫిర్యాదు చేశారని ఎస్సై నరేందర్ పేర్కొన్నారు సోమ వారం రాత్రి వేళల్లో బొలెరో వాహనంలో పందు లను అప హరించినట్లు ఫిర్యాదు దారులు తెలిపారు బొం గిలించిన వారు రైచూర్ వాసులుగా అనుమానం ఉందని వారు ఫిర్యాదులు తెలిపారు.

## వివేకానంద స్వామి సేవ సమితి ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ



**వనపర్తి జిల్లా ఆత్మకూరు ఫిబ్రవరి 18 :**
ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రంలో స్వామి వివేకానంద సేవ సమితి ఆధ్వర్యంలో మంగళవారం రామకృష్ణ పరమహంస జయంతిని పుర స్కరించుకొని ఆత్మకూరు పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బెడ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వివేకానంద చౌరస్తా ఆవరణలో రామకృష్ణ పరమహంస చిత్రపటాన్ని ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్ డి ప్రభాకర్ రావు తాళ్లపల్లి నాగరాజు బాలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**వనపర్తి జిల్లా ఆత్మకూరు ఫిబ్రవరి 18 :**
ఆత్మకూరు మండల పరిధిలోని బాలకృష్ణ పురం గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిన గంగా నాయక్ తమ్ముడు జానీ నాయక్ అనారోగ్యంతో మృతి చెందారు విషయా న్ని తెలుసుకున్న మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి వారి కుటుంబాన్ని దర్శించి వారిని పరామర్శించారు వారి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండదండలు ఉన్నాయ ని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొప్పోల్ జాతర ఏర్పాట్లపై సమీక్ష



**నారాయణఖేడ్ డివిజన్ రిపోర్టర్ పెద్దశంకరంపేట, పిభ్రవరి 18 :** మహ శివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ కొప్పోల్ ఉమా సంగమేశ్వర దేవాలయ ఆవరణలో నిర్వహించే జాతర ఏర్పాట్లపై తహసీల్దార్ గ్రేసీబాయి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈనెల 25 నుండి నిర్వహించే కొప్పోల్ జాతర ఉత్సవాలు ఈనెల 28 వరకు నాలుగు రోజుల పాటు జాతర ఉత్సవాల సందర్భంగా నిర్వహించాల్సిన ఏర్పాట్లపై పోలీస్, వైద్య, విద్యుత్, శాఖ అధికారులు, గామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులతో మాట్లాడారు. కొప్పోల్ ఆలయం చుట్టూ పంట పొలాలు ఉన్నందున కొత్తపేట చౌరస్తా వద్ద వాహనాలు నిలిపే విధంగా చూడాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా మంచినీటి సౌకర్యం, అన్నదానం కార్యక్రమం చేపట్టాల న్నారు. ప్రజలకు వైద్య సేవలందిస్తూ రాత్రి వేళలో సైతం పోలీసు బంధోబస్తు నిర్వహించాలన్నారు. మద్యం దుకాణాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. శాంతి బద్రతల పరిరక్షణ కోసం ఆలయ కమిటీతో పాటు పరిసర గ్రామాల ప్రజలు సహకరించాలన్నారు. బండ్ల ఊరేగింపు సమయంలో ఆయా గ్రామాల గ్రామ పెద్దలు పర్యవేక్షించి ఎడ్ల బండ్లను వరుస క్రమంలో పంపాల న్నారు.గుండంలో క్లోరినేషనను ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టాలని జాతర సమయంలో విద్యుత్ కోతలు లేకుండా చూడా లని విద్యుత్ శాఖ అధికారులకు తెలిపారు. బండ్లు తిరుగు సమ యంలో అందుబాటులో ఉన్న గ్రామ సేవకులు, పంచాయతీ కార్యదర్శులు నియమించి శాంతి బద్రతలు పరిశీలిస్తామన్నారు. రెవెన్యూ సిబ్బందితో పాటు పోలీసు సిబ్బంది శాంతిబద్రతలు పరిశీలిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ శంకర్, వైద్యాధికా రి శరీపొద్దిన్, వికాస్, ఆలయ కమిటీ సభ్యులు పద్మ బాపిరాజు, రాజశేఖర్రెడ్డి, పరమేశ్వర్రెడ్డి, సీతారామరావు, కందుకూరి రవిం దర్, గాండ్ల సంగమేశ్వర్, సతీష్ గౌడ్, శంకర్ గౌడ్, ప్రభులు సార్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఎమ్మెల్సీల గెలుపుతోనే గ్రాడ్యుయేట్, టీచర్ సమస్యల పరిష్కారం..

### మండల బిజెపి అధ్యక్షులు కోణం విట్టల్



**నారాయణఖేడ్ రిపోర్టర్ పెద్ద శంకరంపేట ఫిబ్రవరి 19 :**
ఈ నెల 27 తేదీన జరుగనున్న గ్రాడ్యుయేట్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్కా కొమరయ్యలను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిజెపి పెద్ద శంకరంపేట మండల అధ్యక్షుడు కోణం విట్టల్ పట భద్రుల ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.. మంగళవారంపెద్ద శంకరం పేట మండల కేంద్రంలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఓటర్ల ఇంటింటికి వెళ్లి కరపత్రాలు ఇస్తూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కోణం విఠల్ మాట్లాడుతూ డిగ్రీలు పూర్తిచేసుకుని ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న గ్రాడ్యుయేట్స్ సమస్యల పరిష్కారం కావాలంటే అంజిరెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యల్లో ఉన్నారని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమరయ్యను గెలిపిస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. దేశంలో మోడీ నాయకత్వాన్ని బలపరచడానికి బిజెపి ని గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు బొగడాల కృష్ణ. మాజీ సర్పంచ్ సూర్యప్రకాష్ బిజెపి నాయకులు రాజమళ్ళ సాయిలు సాయి భూషణం భూమేశ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం వైఫల్యం

### పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డికే సిపిఐ సంపూర్ణ మద్దతు
### సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి





**శంకరపట్నం/ ఫిబ్రవరి 18 :**

ఎన్నికల హామీల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి ఆరోపించారు.శంకరపట్నం మండలం కేశవపట్నంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.. బీఆర్ఎస్ 9 ఏళ్ల పాలనలో నిరంకుశ నియంత్రత పాలనకు ప్రజలు చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీకి అవకాశం కల్పించారన్నారు. అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచినప్పటికీ అధికార యంత్రాంగంపై పట్టు సాధించలేదని విమర్శించారు. చెప్పేదానికి చేసే దానికి అధికార యంత్రాంగం పథకాల అమలు చేయడం లేదని ఆరోపించారు.మతతత్వ బిజెపి పార్టీతో ప్రమాదం పొంచి ఉందని లౌకిక వాదానికి సంపూర్ణ మద్దతు ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సూచించిన ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికే సిపిఐ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. విద్య ఉపాధి రాజకీయ కులగననలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగననపై అధికార పార్టీ స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.విద్యార్థులు యువత మేధావులు ఉద్యోగులు పట్టబద్రులు పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిష్పక్షపాతంగా ఉండే (ఆల్ఫోర్స్) వూట్కూరి నరేందర్ రెడ్డిని పట్టపద్రులు మొదటి ప్రధాన ఓటు వేయాలని కోరారు.ఈ సమావేశంలో బోయినీ అశోక్,సిపిఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య, పిట్టల రామస్వామి,తాడవేణి రవి,గోదారి లక్ష్మణ్,ఆరేపల్లి తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాలకు పాల్పడుతూ రెచ్చిపోతున్న రియల్ వ్యాపారులు

### అప్పు కోసం ఆశ్రయిస్తే భూమి కాజేసిన ఓ వ్యాపారి
### అమాయక రైతుల భూములే వారి టార్గెట్
### మధ్యవర్తుల చేతిలో బలవుతున్న అమాయకులు
### రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కొమ్ముకాస్తున్న అధికారులు
### మాకు న్యాయం చేయాలంటూ రైతులు ఆవేదన





**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 19 :** రియల్ ఎస్టేట్ వ్యాపారుల మోసానికి బలవుతున్న రైతులు భూమినే నమ్ముకుని బతుకుతున్న రైతులను సైతం వదలని రియల్ ఎస్టేట్ వ్యాపారులు రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని మార్టీ గేజ్ చేస్తే డబ్బులు ఇస్తామని మోస పూరిత మాటలు చెప్పి రైతులకు నమ్మబలికి మార్టీ గేజ్ పేరుతో అమాయక రైతులకు మోసం చేసి డబ్బులు ఇవ్వకుండానే సేల్ డీడ్ ద్వారా ఏకంగా భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న ఘటన వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం అంతారం గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అంతారం గ్రామానికి చెందిన భూ బాధిత రైతులు లింగం గారి వెంకటేష్,కావలి పాండు,కృష్ణయ్య,లక్ష్మయ్య, రాములు, శ్రీనివాస్, లు తెలిపిన వివరాల ప్రకారం వారి వ్యక్తిగత అవసరాల కోసం తమకున్న కాస్త భూమి తాకట్టు పెట్టి డబ్బులు తీసుకుంటామని గ్రామ మాజీ సర్పంచ్,ను కలిసి చెప్పగా అతను వెంటనే తనకు తెలిసిన వ్యక్తులు ఉన్నారని భూమి తాకట్టు పెడితే వడ్డీ రూపంలో డబ్బులు ఇస్తారని మధ్య వార్తలుగా ఉన్న షాద్ నగర్ కు చెందిన మనోజ్,గణేష్,లతో మాట్లాడి చెప్పడంతో రైతులకు మరింత నమ్మకం పెరిగింది. మాటిగేజ్ చేసుకొని డబ్బులు ఇస్తామన్న వారు హైదరాబాదు నగరానికి చెందిన దేవి రెడ్డి రత్నమ్మ, దగ్గరికి వెళ్లి విషయం చెప్పడంతో రైతులకు సంబంధించిన ఐదు ఎకరాల 32 గుంటల భూమిని మార్టిగేజ్ చేసి ఇస్తాం మాకు 45 లక్షల రూపాయలు కావాలని అడగగా నూటికి రెండు రూపాయల చొప్పున వడ్డీ కి అయితేనే ఇస్తాం అంటూ దేవి రెడ్డి రత్నమ్మలు చెప్పడంతో సరే అని రైతులందరూ అంగీకరించారు. వీరి ఒప్పం దం ప్రకారం నవంబర్ 28న కుల్కచర్ల మండల తహసి ల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ పెట్టుకున్నారు. రిజిస్ట్రేష న్ కొరకు తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన రైతులను సంతకాలు పెట్టండి అంటూ మధ్య వర్థులు అడగగా డబ్బులు,డబ్బులు ఇవ్వండి సంతకాలు పెడతామని రైతులు అడగగా రిజిస్ట్రేషన్ అయిన వెంబడే మీ డబ్బులు మీకు ఇస్తాం ఇదిగో ఉన్నాయి అంటూ వారికి నమ్మబలికి మార్టిగేజ్ పేరుతో ఏకంగా రైతుల పేరు నుండి దేవి రెడ్డి రత్నమ్మ పేరుపై రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. రిజిస్ట్రేషన్ అయిన తర్వాత రైతులు వారిని డబ్బులు అడగగా డబ్బులు తేలేదని ఐసిఐసిఐ బ్యాంక్ సంబంధించిన చెక్కులు, ఇచ్చి రెండు రోజుల తర్వాత డబ్బులు డ్రా చేసుకోండి అంటే రైతులను నమ్మబలికి అటు నుండి పరారయ్యారు. రెండు రోజు లు గడిచిన తర్వాత రైతులందరూ కలిసి డబ్బులు డ్రా చేసేందు కు బ్యాంకుకు వెళ్లగా బ్యాంక్ అధికారులు ఇట్టి ఖాతాలో డబ్బులు లేవని చెప్పడంతో కంగుతిన్న రైతులు వెంటనే మధ్యవర్తులు మాజీ సర్పంచ్ కృష్ణ,మనోజ్,గణేష్,లను ఇట్టి విషయన్ని అడగగా వారు సరైన సమాధానం చెప్పకపోవడంతో అప్పుడు మోసపో యామని తెలుసుకున్న రైతులు, వెంటనే తాసిల్దార్ కార్యాలయా నికి వెళ్లి మేము చేసిన మార్ట్ గేజ్ ని రద్దు చేయడానికి వీలవుతుందా అని అధికారులను అడగగా మీరు వాళ్లకు మీరు వాళ్లకు చేసింది. మార్టీ గేజ్ కాదు సేల్ డిడ్ ద్వారా ఏకంగా వారు రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు మార్టిగేజ్ ఓ వ్యక్తిపై చేయడానికి వీలు ఉండదు ఓ సమస్త లేదా బ్యాంకులకు మాత్రమే మట్టి గెట్ చేయడానికి వీలవుతుందని అధికారులు చెప్పడంతో మమ్మల్ని నమ్మించి ఎంత మోసం చేస్తారా అంటూ మాజీ సర్పంచ్ కృష్ణ, షాద్నగర్ కు చెందిన మనోజ్, గణేశ్ అనే వ్యక్తులపై పోలీస్ స్టేషన్లో తాసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు మాకు న్యాయం చేయాలని అధికారులను కోరారు. భూమిని నమ్ముకుని జీవిస్తున్న మమ్మల్ని మోసం చేసి ఏకంగా మా భూమి రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి మోసాలకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలంటూ రైతులు వేడుకుంటున్నారు.ఈ ఒక్క అంతారం గ్రామంలోనే కాదు ఇలాంటి ఘటనలో జిల్లా వ్యాప్తంగా ఇలాంటి సమస్యలు చాలానే ఉన్నాయి. డబ్బుల అవసరాలను ఆసరాగా చేసుకుని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇలాంటి మోసాలకు పాల్పడుతు న్నారని ఇట్టి వ్యక్తులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఇలాంటి మోసాలకు పాల్పడకుండా వారిని కఠినంగా శిక్షించాలని బాధిత రైతులు కోరుతున్నారు. చూడాలి మరి అది .కార యంత్రాంగం ఇలాంటి మోసాలకు పాల్పడుతున్న నిందితు లను పట్టుకొని భూమి కోల్పోయిన రైతులకు న్యాయం చేస్తారా మాకెందుకులే అని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కొమ్ము కాస్తూ నిర్లక్ష్యం వహిస్తారా..

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india
News9India_
news9telugudaily

# భార్యకు మేసేజ్ లు పంపాడని కుడి చేతిని నరికేశారు



**ఏలూరుజిల్లా:** ఆంధ్రప్రదేశ్ లోని ఏలూరు జిల్లాలో ఇటీవల చోటు చేసుకున్న ఒక హత్యకు సంబంధించిన మిస్టరీ వీడింది. నిడమర్రు మండలం బావాయిపాలేనికి చెందిన 26 ఏళ్ల ఏసురాజు కనిపించకుండా పోయాడు. ఈ మిస్టరీని ఛేదించే క్రమంలో పోలీసులు అతడి కుడి చేతిని గుర్తించారు. కుడి చేయి లభించినా.. అతడి డెడ్ బాడీ మాత్రం దొరకలేదు. ఈ హత్యకు ప్రధాన కారణం వివాహేతర సంబంధమేనని తెలుస్తోంది.ప్రియురాలి భర్త.. మామలే ఏసురాజును హత్య చేసినట్లుగా పోలీసులు గుర్తించారు. వీరికి మరో వ్యక్తి కూడా సహకరించినట్లుగా తెలుస్తోంది. తాజాగా ఏసురాజు కుడి చేతిని పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో హత్యకు బాధ్యులుగా భావిస్తున్న ముగ్గురు నిందితుల్ని పోలీసులు అరెస్టు చేశారు. అయితే.. ఈ సమాచారం బయటకు వెల్లడించనట్లుగా తెలుస్తోంది. ప్రాథమిక సమాచార సేకరణలో భాగంగానే ఈ అరెస్టును ఇంకా చూపించలేదని చెబుతున్నారు.అనధికారికంగా అందుతున్న సమాచారం ప్రకారం.. ఏసుబాబు ఒక వివాహితతో వివాహేతర సంబంధం కలిగి ఉన్నాడని.. ఈ విషయాన్ని తెలుసుకున్న సదరు భర్త.. పలుమార్లు ఏసురాజును పద్ధతి మార్చుకోవాలని చెప్పినట్లుగా తెలుస్తోంది. అయినప్పటికీ అతడి తీరులో మార్పు రాలేదు. దీంతో భరించలేని ఆవేశానికి గురైన భర్త.. మామతో కలిసి అతడ్ని హతమార్చినట్లుగా తెలుస్తోంది. ఇటీవల (శనివారం) అత్తింట్లో తన భార్యతో ఏసు రాజు ఉన్న విషయాన్ని తెలుసుకున్న భర్త భరించలేకపోయాడు.ఈ విషయాన్ని తన తండ్రికి తెలియజేశాడు. వీరిద్దరు కలిసి మరొకరి సాయాన్ని తీసుకొని.. ఏసురాజును బావాయిపాలెనికి తీసుకొచ్చారు. ఆమెకు తరచూ మెసేజ్ పంపే కుడి చేతిని పదునైన కత్తితో సగానికి నరికేసి.. పంట కాలువలో అతడ్ని పడేసి ముగ్గురు పరా రయ్యారు. తీవ్రమైన రక్తస్రావంతో ఏసురాజు చనిపోయి ఉంటాడని పోలీసులు భావిస్తున్నా రు. మరింత సమాచారం కోసం పోలీసుల అదుపులో ఉన్న ముగ్గురిని విచారిస్తున్నారు.

# జైల్లో వంశీ ఒంటరిగా ఉన్నారు.. అసిస్టెంట్ ను ఇవ్వాలంటూ పిటిషన్!



**విజయవాడ:** ఒకటి కాదు రెండు కాదు తీవ్రమైన పలు ఆరోపణలతో వైసీపీ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పోలీసులు అరెస్టు చేయటం.. ప్రస్తుతం ఆయన రిమాండ్ ఖైదీగా జైల్లో ఉండటం తెలిసిందే. ఇదిలా ఉంటే.. తన అరెస్టు అక్రమంగా జరిగిందని.. తనపై చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదంటూ వంశీ తరఫు లాయర్లు కోర్టుకు వాదనలు వినిపిస్తున్నారు. అంతేకాదు.. వంశీకి పలు ఆరోగ్య సమస్యలు ఉన్నాయని.. జైల్లో ఆయనకు సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.మిగిలిన వసతులు సంగతి ఎలా ఉన్నప్పటికి.. ఒక వినతి మాత్రం అందరిని ఆకర్షిస్తోంది. జ్యూడిషియల్ రిమాండ్ లో ఉన్న వంశీకి బోలెడు ఆరోగ్య సమస్యలు ఉన్నాయని పేర్కొన్న పిటిషన్ లో మరిన్ని అంశాల్ని ప్రస్తావించారు. కరోనా వేళ నుంచి వంశీకి బ్రీతింగ్ సమస్యలు ఉన్నట్లుగా పేర్కొన్నారు. అంతేకాదు.. టెయిల్ బోన్ గాయంతో బాధ పడుతున్నారని.. ఈ కారణంగా నేల మీద కూర్చోవటం.. పడుకోవటానికి కష్టంగా ఉన్నట్లుగా పేర్కొన్నారు. అందుకే వెంటనే బెయిల్ ఇవ్వాలని కోరారు.

బెయిల్ ఇచ్చే లోపు.. జైల్లో ఉన్న వంశీకి టాయిలెట్.. బెడ్.. ఇంటి నుంచి ఆహారం.. మందుల సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. అంతేకాదు.. జైలు బ్యారక్ లో ఒంటరిగా ఉన్న వంశీ.. మానసికంగా ఇబ్బంది పెడుతున్నట్లుగా బెయిల్ పిటిషన్ లో పేర్కొన్నారు. అందుకే.. జైలు గదిలో వంశీకి అసిస్టెంట్ గా ఒకరిని ఏర్పాటు చేయాలని కోరటం ఆసక్తికరంగా మారింది. మరోవైపు.. జ్యూడిషియల్ రిమాండ్ లో ఉన్న వల్లభనేని వంశీని తమ కస్టడీకి ఇవ్వాలంటూ విజయవాడ పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.తాజా కేసులో వంశీని.. అతడి అనుచరుల నుంచి మరిన్ని వివరాలు సేకరించాల్సి ఉందని.. పది రోజులు తమ కస్టడీకి అప్పజెప్పాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై న్యాయస్థానం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. మిగిలిన సౌకర్యాలు ఓకే అనుకున్నా.. జైల్లో ఒంటరిగా ఉండకుండా అసిస్టెంట్ సాయం కోరిన వైనం ఆసక్తికరంగా మారింది.

# ఇదో సిత్రం ఢిల్లీ సీఎం తేలకున్నా.. ప్రమాణస్వీకారం ముహూర్తం ఫిక్స్!



**ఢిల్లీ :** జాతీయ పార్టీలతో వచ్చే తంటా ఇదేనేమో? అసెంబ్లీ ఎన్నికలు పూర్త.. వాటి ఫలితాలు వెల్లడైన తర్వాత కూడా రాష్ట్ర ముఖ్యమంత్రిని తేల్చేందుకు తీసుకునే సమయం చూసినప్పుడు చిరాకు వచ్చేస్తుంటుంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడై దగ్గర దగ్గర పది రోజులు పూర్త య్యాయి. ఇప్పటికి ముఖ్యమంత్రి ఎవరన్నది ఇంకా నిర్ణయించలేదు బీజేపీ అధినాయ కత్వం.ఫలితం వెల్లడైన తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విదేశీ పర్యటనకు వెళ్ల టం.. ఆ తర్వాత చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ఢిల్లీ సీఎం ఎంపిక ఆలస్యమ వుతుందని చెబుతున్నారు. నిజానికి.. ఎన్నికల ఫలితాల మీద బీజేపీకి నమ్మకం ఉంది. ఈసారి తాము తప్పక విజయం సాధిస్తామన్న ధీమాను ఆ పార్టీ అధినాయకత్వం ప్రదర్శిస్తోంది. అందుకు తగ్గట్లే ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు.. ఎన్నికల ఫలితాలు అలానే ఉన్నాయి. అలాంటప్పుడు ఎన్నికల్లో విజయం సాధిస్తే.. ముఖ్యమంత్రిగా ఎవరిని డిసైడ్ చేయాలన్న దానిపై బీజేపీకి క్లారిటీ లేకుండా ఉండదు కదా?అనూహ్య పరిణామాలు చోటు చేసుకొని.. ముఖ్యమంత్రి ఎంపిక పీటముడి పడినట్లైయితే అదో పద్దతి. ఈ రోజు ఉన్న పరిస్థితికి మోడీషాలు ఎవరిని డిసైడ్ చేస్తే వారే ముఖ్యమంత్రి. పల్లెత్తు మాట అనటానికి.. తమ అభిప్రాయాన్ని ఓపెన్ గా వెల్లడించే పరిస్థితే లేదు. అలాంటప్పుడు ముఖ్యమంత్రిని ఎంపిక చేసి.. ప్రమాణస్వీకారం చేయిస్తే సరిపోతుంది కదా? అలా ఎందుకు జరగదు? అన్నది ప్రశ్న.ఆసక్తికరమైన అంశం ఏమంటే.. మంగళవారం నాటికి ఢిల్లీ తదుపరి ముఖ్యమంత్రి ఎవరన్న అంశాన్ని నిర్ణయించింది లేదు. కానీ.. ఎంపిక చేయని ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం చేసే తేదీ.. ముహూర్తం కూడా నిర్ణయించేయటం గమనార్హం. తాజాగా బీజేపీ వర్గాలు వెల్లడిస్తున్న సమాచారం ప్రకారం.. ఢిల్లీ సీఎం ప్రమాణస్వీకారం ఈ నెల 20న (గురువారం) సాయంత్రం 4.30 గంటలకు కొత్త సీఎం ప్రమాణస్వీకారం చేస్తారని ప్రకటించాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 70 స్థానాలకు బీజేపీ 48 స్థానాల్ని సొంతం చేసుకోవటం తెలిసిందే. మొత్తంగా చూస్తే.. ముఖ్యమంత్రి ఎవరో డిసైడ్ కాలేదు కానీ.. ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం చేసే టైం మాత్రం ఫిక్స్ అయ్యిందన్న మాట.

# విమానానికి తప్పిన ముప్పు



**హైదరాబాద్ :** శంషాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో మంగళవారం ఉదయం పెనుప్రమాదం తప్పింది. ఓ కార్గో విమానానికి ల్యాండింగ్ సమస్య తలెత్తడంతో అధికారులు ఆందోళనకు గురయ్యారు. అయితే పైలట్ అప్రమత్తతో విమానం సేఫ్‌గా దిగగా.. అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ క్రమంలో అంతర్జాతీయ విమానాలకు అనుమతులు కాసేపు నిలిపివేశారు.చెన్నై నుండి హైదరాబాద్‌కు వస్తున్న బ్లూడార్ట్ కార్గో విమానానికి ల్యాండింగ్ గేర్ సమస్య తలెత్తింది. పైలట్ అప్రమత్తమై అత్యవసర ల్యాండింగ్‌కు ఎయిర్‌పోర్టు అధికారుల అనుమతి కోరాడు. వెంటనే అధికారులు స్పందించి ఇతర అంతర్జాతీయ విమానాల ల్యాండింగ్, టేకాఫ్ ను నిలిపివేశారు.దీంతో.. ఎటువంటి అవాంతరాలు లేకుండా, పైలట్ విమానాన్ని సురక్షితంగా రన్‌వేపై ల్యాండ్ చేయగలిగారు.

# ఎవరీ జ్ఞానేష్ కుమార్?

**చెన్నై:** భారత ఎన్నికల సంఘానికి కొత్త సారథిగా జ్ఞానేష్ కుమార్ ఎంపికయ్యారు. అదే సమయంలో ఎన్నికల కమిషనర్ గా వివేక్ జోషి నియమితులయ్యారు. సోమవారం అర్ధరాత్రి 2 గంటల ప్రాంతంలో రెండు గెజిట్ నోటిఫికేషన్లు వేర్వేరుగా విడుదలయ్యాయి. ఉత్తర్వుల ప్రకటన వెలువడటానికి ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో త్రిసభ్య కమిటీ భేటీ అయ్యింది. ఈ కమిటీలో సభ్యులుగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ.. కేంద్ర మంత్రి అమిత్ షా.. లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీలు సభ్యులుగా ఉన్నారు.

చీఫ్ ఎన్నికల కమిషనర్ (సీఈసీ).. ఎన్నికల కమిషనర్ (ఈసీ) పదవులకు ఎంపిక చేయాల్సిన పేర్లపై చర్చలు జరిపారు. చివరకు సారథిగా జ్ఞానేష్ కుమార్.. ఎన్నికల కమిషనర్ గా వివేక్ జోషిల ఎంపిక నిర్ణయాన్ని తీసుకున్నట్లుగా చెబుతున్నారు. అయితే.. కొత్త చట్టం ప్రకారం సీఈసీని నియమించటంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ దాఖలైన పిటిషన్ పై ఈ నెల 19న సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. ఈ నేపథ్యంలో సుప్రీం విచారణ ముగిసే వరకు కొత్త సీఈసీ నియామకంపై నిర్ణయాన్ని వాయిదా వేయాలని కమిటీలో సభ్యుడైన రాహుల్ గాంధీ సూచన చేసినట్లుగా చెబుతున్నారు. అయితే..అందుకు భిన్నంగా ఎంపిక నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది.



దీంతో.. తాము ఎంపిక చేసిన పేర్లను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మకు సిఫార్సు చేశారు. అందుకు ఆమె ఓకే చెప్పటం.. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటనలు వెలువడ్డాయి. ఈసారి ఎంపికలో ప్రత్యేకత ఏమంటే.. ఎన్నికల కమిషనర్ల నియామకాలకు సంబంధించి 2023లో తీసుకొచ్చిన కొత్త నిబంధనల ప్రకారం చేపట్టిన మొదటి ఎంపికగా దీన్ని చెప్పాలి. ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘం సారథిగా ఉన్న రాజీవ్ కుమార్ పదవీ కాలం ఈ రోజు (మంగళవారం)తో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఎంపికల కమిటీ ఢిల్లీలోని ప్రధాని కార్యాలయంలో భేటీ అయ్యింది.తాజా ఎంపికకు సంప్రదాయాన్నే ఫాలో అయినట్లు చెబుతున్నారు. ఇప్పటివరకు ఎన్నిక కమిషన్ లో ఎవరైతే సీనియరో.. వారికే చీఫ్ పదవిని కట్టబెడుతుంటారు. ఇదే విధాన్ని ఇప్పుడు కూడా ఫాలో అయ్యారని చెప్పాలి. రాజీవ్ కుమార్ తర్వాత అత్యంత సీనియర్ జ్ఞానేష్ కుమార్. అందుకే ఆయనకు ఈ పదవిని ఎంపిక చేసినట్లుగా తెలుస్తోంది. ఆయన చీఫ్ గా ఎంపిక కావటంతో ఆయన స్థానం ఖాళీ అయ్యింది. అందుకే వివేక్ జోషిని ఎంపిక చేశారు.ఇక.. జ్ఞానేష్ కుమార్ విషయానికి వస్తే ఆయన కేరళ క్యాడర్ కు చెందిన ఐఏఎస్ అధికారి. 1988 బ్యాచ్ కు చెందిన వారు. ప్రస్తుతం ఆయన వయసు 6 1 ఏళ్లు. ఆయన ఈ పదవిలో 2029 జనవరి 26 వరకు కొనసాగుతారు. ఆయన కెరీర్ మొత్తంలో అత్యంత కీలకంగా వ్యవహరించిన సందర్భం ఒకటి ఉంది. అదే 2019లో కేంద్ర ప్రభుత్వం (మోడీ సర్కారు) అధికరణం 370 కోసం పార్లమెంటులో ప్రవేశ పెట్టిన బిల్లును రూపొందించటంలో ఆయనదే కీలక పాత్ర.

అప్పట్లో ఆయన కేంద్ర హోంశాఖలో సంయుక్త కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు అత్యంత సన్నిహితులుగా పేరుంది. ఆ తర్వాత ఆయన సహకార శాఖ కార్యదర్శిగా 2024 జనవరిలో రిటైర్ అయ్యాక.. ఎన్నికల కమిషనర్ గా నియమితులయ్యారు. ఆయన హయాంలోనే బిహార్.. తమిళనాడు.. పుదుచ్చేరి.. పశ్చిమ బెంగాల్.. అసోం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

# కిడ్నీ రాకెట్ నిందితుడు విదేశాలకు జంప్?



**హైదరాబాద్:** సంచలనంగా మారిన కిడ్నీ రాకెట్ కేసులో ప్రధాననిందితుడు విదేశాలకు పారిపోయాడా? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు పవన్ అలియాస్ లియోన్ ఉరఫ్ కిషోర్.. విదేశాలకు వెళ్లిపోయి ఉంటారని అనుమానిస్తున్నారు. మూడు వారాలుగా అతడి ఆచూకీ లభించకపోవటంతో అతను విదేశాలకు పరారై ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సరూర్ నగర్ పోలీసులు తాజాగా లుకౌట్ సర్క్యులర్ ను జారీ చేశారు.నిబంధనలకు విరుద్ధంగా పేదలకు డబ్బులు ఆశ చూపించి.. కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు చేయించటంలో పవన్ కీలక సూత్రధారిగా పోలీసులు భావిస్తున్నారు. పేదల్ని కిడ్నీ ఇచ్చేలా ఒప్పించటం.. కిడ్నీ అవసరమైన వారిని గుర్తించటం.. ఆపరేషన్లు చేసేందుకు అవసరమైన వైద్యుల్ని ఇతర రాష్ట్రాల నుంచి తెప్పించటం.. సరూర్ నగర్ లోని అలకానంద ఆసుపత్రిలో ఆపరేషన్లు చేయించటం లాంటి అన్ని అంశాలకు ఇతడే కీలకసూత్రధారిగా భావిస్తున్నారు.ఇదిలా ఉంటే ఈ కేసుకు సంబంధించి రెండు కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. అందులో ఒకటి మధ్యవర్తిగా వ్యవహరించిన విశాఖకు చెందిన లక్ష్మణ్ ను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఇతడే హైదరాబాద్ కు చెందిన డాక్టర్ అవినాశ్ ను సంప్రదించి.. కిడ్నీ ఆపరేషన్లు చేసేలా ఒప్పించాడు. అనంతరం 2023 ఏప్రిల్ నుంచి 2024 జూన్ వరకు సైదాబాద్ లోని జనని ఆసుపత్రిలో నలభై వరకు ఆపరేషన్లు నిర్వహించారు.ఇదే సమయంలో డాక్టర్ అవినాశ్ కు పవన్ పరిచయమయ్యాడు. జనని ఆసుపత్రిని మూసేసిన తర్వాత అలకనంద ఆసుపత్రి ఎండీ సుమంత్ ను ఆపరేషన్లు చేసేలా డీల్ కుదిర్చాడు. ఇక్కడే ఇరవైకు పైగా ఆపరేషన్లు.. అరుణ ఆసుపత్రిలో నాలుగు.. మరో ఆసుపత్రిలో పదికి పైగా ఆపరేషన్లు చేయటం ద్వారా ఒక్క హైదరాబాద్ సిటీలోనే తొంభై వరకు ఆపరేషన్లు చేయించినట్లుగా గుర్తించారు. మొత్తంగా కిడ్నీరాకెట్ కేసు విచారణలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.

విదేశాలకు పారిపోయినట్లుగా భావిస్తున్న పవన్ (లియోన్) ఆచూకీ లభిస్తే ఈ కేసులో పెద్ద బ్రేక్ త్రూ అయినట్లు అవుతుందని చెబుతున్నారు.

# వేడి తగ్గిన దాడి లేదుగా సందడి !

**విశాఖ :** ఆయన మాటలలో వేడి వాడి ఉంటుంది. మంచి భాషతో పాటు చమత్కారాలు వాడతారు ప్రత్యర్థులను తనదైన వాక్చాతుర్యంతో సెటైర్లతో ఆయన అల్లలాడించగలరు. ఆయన పూర్వాశ్రమంలో మాస్టారు కావడం వల్ల రాజకీయాల్లోనూ ఆయన ఒక విధంగా ఆ గురు పరంపరను కొనసాగించారని చెప్పాలి. ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన మాజీ మంత్రి టీడీపీ సీనియర్ నేత దాడి వీరభద్రరావు గురించి ఇపుడు ఒక రకమైన చర్చ సాగుతోంది. మాస్టారు మౌన ముద్ర దాల్చారు అన్నదే ఆ చర్చ.ఎంతో రాజకీయ అనుభవం కలిగి ప్రతిభా పాటవాలు కూడా ఉన్న నాయకుడు దాడి. ఆయన 1985లో టీడీపీలో చేరారు. ఆ వెంటనే ఎమ్మెల్యే అయిపోయారు. 2004 దాకా అంటే ఇరవయ్యేళ్ళ పాటు ఎమ్మెల్యేగా మంత్రిగా కీలక పదవులు నిర్వహించారు. 2006 నుంచి 2012దాకా శాసనమండలిలో ఎమ్మెల్సీగా కేబినెట్ ర్యాంక్ కలిగిన ప్రతిపక్ష నేతగా కూడా దాడి పనిచేశారు.అయితే రెండోసారి తనను ఎమ్మెల్సీగా చేయలేదన్న బాధతో ఆయన ఒకే ఒక్క తప్పటడుగు వేశారు. నాడు జైలులో ఉన్న జగన్ ని కలసి వైసీపీలో చేరిపోయారు. 2014లో కుమారుడికి టికెట్ తెచ్చుకున్నారు కానీ ఓటమి పాలు అయ్యారు. ఇక అక్కడే ఉన్నా బాగుండేది. కానీ నిలకడ లేని రాజకీయం తో వైసీపీని వీడి బయటకు వచ్చారు మళ్ళీ టీడీపీలో చేరేందుకు చూశారు.తీరా 2019 ఎన్నికల వేళ వైసీపీ వేవ్



చూసి అందులో మరోసారి చేరారు. కానీ ఈసారి జగన్ టికెట్ ఇవ్వలేదు. అంతే కాదు పార్టీ అధికారంలోకి వచ్చినా అయిదేళ్ళ పాటు ఏ నామినేటెడ్ పదవినీ ఇవ్వలేదు. దాంతో తీవ్ర ఆగ్రహం అసంతృప్తితో ఆయన 2024 ఎన్నికల ముందు సొంత గూటికి చేరుకుని టీడీపీ మెంబర్ అయ్యారు.ఆనాడు ఆయన తన కుమారుడికి అనకాపల్లి ఎమ్మెల్యే టికెట్ ఆశించారు అని అంటారు. అది దక్కలేదు అయితే గడచిన ఎనిమిది నెలలలో అనేక నామినేటెడ్ పదవుల పందేరం సాగినా ఆయనకు కానీ కుమారుడికి కానీ అవకాశం దక్కలేదు. దాంతో ఆయనలో మళ్ళీ అసంతృప్తి రాజుకుంటోందని అంటున్నారు.2012 నుంచి అటూ ఇటూ పార్టీలు మారుస్తూ రాజకీయంగా నిలకడ లేకుండా పోవడం వల్లనే ఆయనకు ఈ విధంగా జరుగుతోంది అని అంటున్నారు. దాడి 2012లో టీడీపీని వదిలేశారు అలా అనకాపల్లి రాజకీయాల్లోకి కొత్త వారు వచ్చేశారు. ఇపుడు అంతా మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ హవా సాగుతోంది. అనకాపల్లి ఎమ్మెల్యే టికెట్ పొత్తులో జనసేనకు వెళ్ళింది. దాంతో కీలకమైన నామినేటెడ్ పదవి పీలాకు దక్కింది. అంతే కాదు 2029లో పార్టీ టికెట్ హామీ కూడా ఆయనకే దక్కింది అని టాక్.అదే సామాజిక వర్గానికి చెందిన దాడి కుటుంబానికి నామినేటెడ్ పదవి కూడా దక్కకపోవడానికి కులమే ఒక మైనస్ అని అంటున్నారు దానికి తోడు పార్టీలు మారుస్తూ స్థానికంగా దాడి కుటుంబం తమ సొంత అనుచర బలాన్ని కోల్పోయింది అని కూడా అంటున్నారు ఇక దాడి ఫ్యామిలీకి పదవులు ఇవ్వకుండా లోకల్ టీడీపీ వర్గాలే అడ్డుకుంటున్నాయని అంటున్నారు.ఈ విధంగా రాజకీయంగా ఎటూ కలసిరాకపోవడంతో దాడి వీరభద్రరావు మాస్టారు మౌన మే నా భాష అని సైలెంట్ అయ్యారని అంటున్నారు. విశాఖ జిల్లాలో టీడీపీ బలంగా ఉంది. ఎంతో మంది నేతలు ఉన్నారు. సీనియర్లను పక్కన పెట్టి కొత్త వారిని తీసుకోవాలని పార్టీ చూస్తోంది. ఈ క్రమంలో పాత నీరు అలా పక్కకు పోతోంది అని అంటున్నారు. దాంతోనే చాలా మంది పార్టీ సీనియర్లు అన్న ముద్రతో కాలం వెళ్ళబుచ్చాల్సి వస్తోంది అని అంటున్నారు.

# యనమలకు చివరి బడ్జెట్ సెషన్ ?



**తూర్పుగోదావరి జిల్లా :** యువ లాయర్ గా ఉంటూ అన్న గారి పిలుపు మేరకు రాజకీయాల్లోకి వచ్చిన వారు యనమల రామక్రిష్ణుడు. అప్పట్లో ఆయన తూర్పుగోదావరి జిల్లా తుని ఎమ్మెల్యేగా గెలిచి రికార్డు క్రియేట్ చేశారు. అలా ఎన్టీఆర్ తొలి మంత్రివర్గంలో న్యాయ, పురపాలక శాఖ బాధ్యతలు నిర్వహించారు. అంతే కాదు 1985-89 మధ్య మంత్రిగా, 1989-94లో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్‌గా, 1995-99లో శాసనసభ స్పీకర్‌గా కొనసాగారు.ఇక 1999నుంచి 2004 మధ్యలో ఆయన ఆర్థిక మంత్రిగా ఉన్నారు. అలాగే 2014 నుంచి 2019 మధ్యలో మరోసారి ఆర్థిక మంత్రిగా చేశారు. 2004-08 మధ్య కాలంలో తిరిగి పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ బాధ్యతలు నిర్వహించారు. ఆయన ఆర్థిక మంత్రిగానే కాకుండా శాసనసభ వ్యవహారాల శాఖను వాణిజ్య పన్నుల శాఖను నిర్వహించారు.

ఇక చూస్తే యనమల 1983 నుంచి 2009 మధ్యలో ఏకంగా 26 ఏళ్ళ పాటు ఎమ్మెల్యేగా గెలిచారు. 2013 నుంచి ఎమ్మెల్సీగా కంటిన్యూగా కొనసాగుతున్నారు. ఈ ఏడాది మార్చి 30తో ఆయన పదవీకాలం పూర్తి అవుతుంది. అంటే యనమల రాజకీయ జీవితంలో కేవలం 2009 నుంచి 2013 మధ్యలో నాలుగేళ్ళ కాలం తప్ప మొత్తం 42 ఏళ్ల రాజకీయం లో 38 ఏళ్ళ పాటు చట్ట సభలలోనే సాగింది. ఆయన ప్రతిపక్షంలో ఉన్నా పదవులు వరించాయి. శాసన మండలిలో ప్రతిపక్ష నేతగా కూడా కేబినెట్ హోదాను ఆయన అందుకున్నారు.

ఈ నేపథ్యంలో మరో నెల రోజులలో ఎమ్మెల్సీగా పదవీ విరమణ చేయనున్న యనమలకు మళ్ళీ ఆ ఎమ్మెల్సీ పదవి మూడవసారి దక్కుతుందా అన్నది ఒక చర్చ. అయితే యనమలకు రాజ్యసభకు వెళ్ళాలని కోరిక ఉంది. 2026లో ఏపీలో నాలుగు ఎంపీ సీట్లు ఖాళీ అవుతాయి. అందులో ఒకటి ఇవ్వాలనుకున్నా ఆయన మరో పదిహేను నెలల పాటు వేచి చూడాల్సి ఉంది.అయితే తెలుగుదేశం పార్టీ ఇటీవల కాలంలో తీసుకుంటున్న నిర్ణయాలను చూస్తే కనుక సీనియర్లకు నో చాన్స్ అన్నట్లుగానే ఉంది. దానికి తోడు ఈ మధ్యన కాకినాడ పోర్ట్ విషయంలో యనమల సీఎం కి రాసిన ఒక బహిరంగ లేఖలో కుల ప్రస్తావన చేయడం అధికార తెలుగుదేశం పార్టీని ఇబ్బంది పెట్టిందని అంటున్నారు.ఈ నేపథ్యంలోనే ఆయన తుని మునిసిపాలిటీ ఎన్నికల్లో టీడీపీకి మెజారిటీ తెచ్చి అధికార పీఠం దక్కేలా పావులు కదుపుతూ కొత్త రాజకీయానికి తెర తీశారు. ఒక వేళ ఇందులో విజయవంతం అయి మున్సిపాలిటీ దక్కినా 2026 మార్చితో ఆ పదవీకాలం పూర్తి అవుతుంది. ఈ విధంగా తన క్రెడిట్ ని చెప్పుకుని పార్టీ హైకమాండ్ చల్లని చూపుతో ఆయన మళ్ళీ చట్ట సభలలో అడుగు పెట్టడానికి చూస్తున్నారా అన్న చర్చ సాగుతోంది.అయితే యనమల రామక్రిష్ణుడు విషయంలో అయితే ఆయన మాగ్జిమం పదవులు అన్నీ తీసుకున్నారు అన్న మాట అయితే ఉంది. ఆయనకు పార్టీ ఏ విధమైన అన్యాయం చేయలేదని కూడా అంటున్నారు. ఆయన ఇపుడు ఏడున్నర పదుల వయసులో ఉన్నారు. ఆయన వారసురాలికి తుని టికెట్ ఇచ్చారు. ఎమ్మెల్యే అయింది. అల్లుడు, వియ్యంకుడు పదవుల్లో ఉన్నారు. సో యనమలకు ఎమ్మెల్సీ పదవి పూర్తి అయితే రాజకీయంగా విశ్రాంతి జీవితం గడపడమే అని కూడా అంటున్నారు. అలా ఆలోచిస్తే ఈ నెల 24 నుంచి మొదలయ్యే బడ్జెట్ సెషన్ ఈ మాజీ ఆర్థిక మంత్రికి చివరిది కావచ్చు అన్నది చర్చగా ఉంది.

# బడ్జెట్ సెషన్ తరువాత ఏపీ రాజకీయాల్లో భారీ ప్రకంపనలు ?



**అమరావతి:**ఏపీ రాజకీయాలు సాఫీగా సజావుగా సాగుతున్నాయని ఎవరూ అనుకోవడం లేదు. అధికారంలో చూస్తే మూడు పార్టీలతో కూటమి ప్రభుత్వం సాగుతోంది. దాంతో కూటమిలో అంతా కలిసి అడుగులు వేస్తున్నా దాని సవాళ్ళు దానికి ఉన్నాయి. ముఖ్యంగా కూటమి ప్రభుత్వానికి కాలు చేయి కూడదీసుకోలేని విధంగా ఆర్థిక కష్టాలు వెన్నంటి ఉన్నాయి.ఇక విపక్షం వైపు నుంచి చూస్తే వైసీపీ పూర్తిగా రాజకీయ ఇబ్బందులో పడిపోయింది. ఆ పార్టీ నుంచి నేతలు వెళ్ళిపోవడమే తప్ప చేరేవారు లేరు. ఉన్న వారిలో సైతం ఉత్సాహం అయితే లేదు. ప్రస్తుతానికి వైసీపీ నుంచి ఎమ్మెల్సీలు రాజ్యసభ ఎంపీలు ఆపరేషన్ ఆకర్ష్ మంత్రంతో బంధీలు అవుతున్నారు. దీనికి కూటమి రాజకీయ అవసరాలే ప్రధాన కారణం.ఏపీ శాసన మండలిలో కూటమికి బలం పెరగాలీ అంటే వైసీపీ ఎమ్మెల్సీలనే వల వేసి తీసుకుని రావాల్సి ఉంటుంది. అలా ఇప్పటికి అయిదారుగురు రాజీనామా చేసారు. మరింతమంది అదే బాటన నడవనున్నారని ప్రచారం సాగుతోంది. అలాగే 11 మంది రాజ్యసభ ఎంపీలలో నలుగురు పార్టీకి దూరం అయ్యారు. ఇంకా ఆ సంఖ్య పెరుగుతుందని ఒక టాక్ అయితే జోరుగా సాగుతోంది.ఇపుడు చూస్తే వైసీపీకి ఉన్న 11 మంది ఎమ్మెల్యేలలో కూడా కొందరు అధికార కూటమి వైపుగా వచ్చేందుకు చూస్తున్నారు అన్న ప్రచారం బలంగా వినిపిస్తోంది. నిజానికి చూస్తే కూటమి వైపు నుంచి ఎటువంటి ఆపరేషన్ ఆకర్ష్ అన్నది వీరి మీద లేదు. కూటమికే 164 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. దాంతో ఈ తరహా ఫిరాయింపులను ప్రోత్సహించేందుకు కూటమి పెద్దలు కూడా ఇష్టపడడం లేదు.కానీ వైసీపీ ఎమ్మెల్యేలే తాము అధికార పార్టీ వైపుగా వెళ్ళేందుకు ఆలోచిస్తున్నారు అన్న ప్రచారం మాత్రం రాజకీయంగా సంచలనమే రేపుతోంది. వైసీపీకి ఉన్నవారే 11 మంది. ఇందులో కొంతమంది వెళ్ళిపోతే సింగిల్ డిజిట్ కి బలం పడిపోతుంది. అయితే వైసీపీ ఎమ్మెల్యేలలో కొందరు ఈ విధంగా ఆలోచించడానికి కూటమి పెద్దల కంటే కూడా వైసీపీ అధినాయకత్వం నిర్ణయాలే కారణం అని అంటున్నారు.ప్రజలు నమ్మి గెలిపిస్తే అసెంబ్లీకి వెళ్ళి అధ్యక్షా అని పిలిచే భాగ్యం లేకుండా పోయిందని కొత్తగా గెలిచిన ఎమ్మెల్యేలు వాపోతున్నారు మిగిలిన ఎమ్మెల్యేలు కూడా గెలిచి సుఖమేంటని ఆవేదన చెందుతున్నారు. అసెంబ్లీకి వెళ్ళకపోతే ఈ పదవులు ఎందుకు అన్న చర్చ కూడా ఉంది. మేము అసెంబ్లీకి రాము మీ ఇష్టం వచ్చినట్లు చేసుకోండి అని జగన్ అయితే మీడియా ముఖంగానే చెబుతున్నారు అయితే ఇది బహిష్కరణ కాదని తమను ప్రతిపక్షంగా గుర్తించకపోవడం వల్లనే ఇదంతా చేస్తున్నామని ఆయన చెబుతున్నారు.ఈ లాజిక్ అయితే సొంత పార్టీ ఎమ్మెల్యేలకే అర్ధం కావడం లేదు అని అంటున్నారు. 18 మంది ఎమ్మెల్యేలు లేకపోతే విపక్ష హోదా దక్కదు. అది తెలిసి వైసీపీ అధినాయకత్వం ఈ విధంగా డిమాండ్ చేయడం సహేతుకం కాదెమో అన్నది కొందరి భావనగా ఉంది అని అంటున్నారు దాంతో పాటు 60 రోజుల వ్యవధిలో ఒకసారి అయినా సభకు హాజరు కాకపోతే ఆటోమెటిక్ గా సభ్యత్వం రద్దు అవుతుందని స్పీకర్ డిప్యూటీ స్పీకర్ చెబుతున్న మాటలు అందుకు చూపిస్తున్న రూల్స్ కూడా వైసీపీ ఎమ్మెల్యేలలో చర్చకు తావిస్తున్నాయని అంటున్నారు.దాంతో తమ సభ్యత్వాలు పోతే మళ్ళీ ఎన్నికలకు వెళ్ళి గెలవడం అన్నది వారికి భయపడేలా చేస్తోంది అని అంటున్నారు. దీంతోనే కొందరు అటు నుంచి ఇటు రావాలని చూస్తున్నారు అని అంటున్నారు. ఈ బడ్జెట్ సెషన్ తర్వాత ఈ విషయంలో కొందరు ఎమ్మెల్యేలు సంచలన నిర్ణయం తీసుకుంటారు అని అంటున్నారు.మరో వైపు చూస్తే కనుక రాజ్యసభ ఎంపీలలో కచ్చితంగా ఇద్దరు బీజేపీ గూటికి చేరుతారు అని అంటున్నారు. అది కూడా ఏప్రిల్ తో ముగిసే కేంద్ర బడ్జెట్ సమావేశాల తరువాతనే జరుగుతుందని అంటున్నారు. బీజేపీకి రాజ్యసభలో బలం కావాలి. దాంతో వైసీపీ మీద గురి పెట్టిందని అంటున్నారు. ఇలా చూసుకుంటే కనుక వైసీపీకి చెందినచేసుకుంటాయని అంటున్నారు.

# కేశినేని ప్రజా సేవ ఆ పార్టీ నుంచేనా ?

**విజయవాడ:**విజయవాడ నుంచి రెండు సార్లు లోక్ సభ సభ్యుడిగా గెలిచిన రికార్డు కేశినేని నాని సొంతం. అంతకు ముందు వరసగా లగడపాటి రాజగోపాల్ ఇదే విజయవాడ నుంచి లోక్ సభ సభ్యుడు అయ్యారు. ఇలా కేశినేని నానికి ఒక అద్భుత అవకాశమే విజయవాడ వాసులు ఇచ్చారు. ఆయన 2024లో వైసీపీ నుంచి పోటీ చేసి ఓటమి పాలు అయ్యాక రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు.
అయితే తాజాగా ఆయన ప్రజా సేవ చేస్తాను అని అంటున్నారు. అయితే దీని వెనక కారణాలు చాలా ఉన్నాయని చెబుతున్నారు. కేశినేని నాని బీజేపీలో చేరేందుకు ప్రయత్నిస్తున్నారు అన్న టాక్ అయితే గుప్పుమంటోంది. ఆయన నందిగామలో జరిగిన సభలో మాట్లాడుతూ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రస్తావనను తీసుకుని వచ్చారు. ఆయన సహకారంతో విజయవాడలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేయించాను అని చెప్పారు.నిజంగానే నితిన్ గడ్కరీతో నానికి మంచి రిలేషన్స్ ఉన్నాయి. ఆయన 2019 తరువాత ఒక దశలో బీజేపీలోకి చేరుతారు అని అనుకున్నారు. అయితే బీజేపీ టీడీపీల మధ్య పొత్తు ఉండడంతో పాటు వైసీపీ నుంచి ఇన్విటేషన్ ఉండడంతో ఆయన ఫ్యాన్ నీడకు చేరారు.



అందులో చేరి కేవలం ఎన్నికల్లో పోటీ చేశారు తప్ప ఎక్కువ రోజులు ఆ పార్టీలో కొనసాగలేక పోయారు.
ఈ క్రమంలో కొంత కాలం విరామం ప్రకటించిన నాని మళ్ళీ జనంలోకి వస్తున్నారు. ఆయన ఇప్పటికే బీజేపీ నేతలకు టచ్ లోకి వచ్చారని వారు కూడా ఆయనను పార్టీలోకి తీసుకోవడానికి సుముఖంగా ఉన్నారని అంటున్నారు. అదే విధంగా ఏపీ బీజేపీ ప్రెసిడెంట్ దగ్గుబాటి పురంధేశ్వరితోనూ పార్టీలో చేరే విషయం నాని మాట్లాడారని ఆమె నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ వచ్చిందని అంటున్నారు.ఈ నేపథ్యంలోనే కేశినేని నాని నోటి వెంట ప్రజా సేవ అన్న మాట వచ్చిందని అంటున్నారు. మరో వైపు చూస్తే గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అంత తీవ్రంగా కాకపోయినా కేశినేని నాని కూడా టీడీపీ అధినాయకత్వం మీద ఘాటుగానే విమర్శలు చేశారని అంటున్నారు. ఈ క్రమంలో ఆయన టీడీపీలో చేరాలనుకున్నా అయ్యే పని కాదని అంటున్నారు.దాంతో ఆయన బీజేపీ బాటను ఎంచుకున్నారని చెబుతున్నారు. ఇక చూస్తే తొందరలోనే కేశినేని నాని బీజేపీ తీర్థం పుచ్చుకుంటారు అని అంటున్నారు. జాతీయ పార్టీగా ఉన్న బీజేపీలో ఉండడం ద్వారా తన రాజకీయ జీవితంతో పాటు కుమార్తె రాజకీయ జీవితానికి కూడా బాటలు వేసుకోవచ్చు అన్నది ఆయన ఆలోచన అని చెబుతున్నారు.ఇక విజయవాడలో అయితే కేశినేని చిన్ని పూర్తిగా టీడీపీలో ఆధిపత్యం చలాయిస్తున్నారు. అందువల్ల ఆయనను కాదని ఎవరినీ తీసుకునే చాన్స్ లేదు. అయితే కూటమిలో ఉంటూ టీడీపీ వ్యతిరేకించే వారిని బీజేపీ ఎలా చేర్చుకుంటుంది అన్న చర్చ ఉండనే ఉంది. కానీ ఎవరి రాజకీయం వారిది అన్నట్లుగానే బీజేపీ ఈ విషయంలో వ్యవహరిస్తుంది అని అంటున్నారు.

# శివభక్తులకు శుభవార్త.. శైవక్షేత్రాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు



**హైదరాబాద్ :** మహాశివరాత్రి కోసం తెలంగాణలోని ప్రముఖ ఆలయాలు సిద్ధం అవుతున్నాయి. మహాశివరాత్రి సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ శివ భక్తులకు గుడ్ న్యూస్ చెప్పారు. శైవక్షేత్రాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపించాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ లోని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారిక నివాసంలో మహాశివరాత్రి సందర్భంగా ఆర్టీసీ బస్సు సర్వీసులు, ఏర్పాట్లపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు అధికంగా వెళ్లే వేములవాడ, శ్రీశైలం, ఏడుపాయల, కీసర, పాలకుర్తి దేవాలయాలకు వెళ్లే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. గత సంవత్సరం కంటే భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున అదనపు బస్సులు నడిపేలా ప్రణాళికలు చేయాలన్నారు. బస్టాండ్ ల వద్ద అధిక రద్దీ ఉన్నప్పుడు ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ఆర్టీసీ ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్, ఈడీ మునిశేఖర్, సీటీఎం శ్రీధర్, ఫైనాన్స్ అడ్వైజర్ విజయ పుష్పలు పాల్గొన్నారు.ఇప్పటికే వేములవాడకు భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తారనే అంచనాల నేపథ్యంలో ప్రత్యేక బస్సులను నడపాలని ఆర్టీసీ నిర్ణయించింది.రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి మహాశివరాత్రి జాతరకు వేములవాడకు వచ్చే భక్తుల కోసం 780 ప్రత్యేక బస్సులను నడపాలని ఆర్టీసీ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల 25, 26, 27 తేదీల్లో మహాశివరాత్రి జాతర జరగనుంది. ప్రత్యేక చార్జీలు వసూలు లేకుండానే హైదరాబాద్ వరంగల్ కరీంనగర్, కామారెడ్డి కోరుట్ల, మెట్ పల్లి జగిత్యాలతోపాటు పలు ప్రాంతాల నుండి ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సు లను నడిపిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.గత ఏడాది శివరాత్రి వేళ 680 ప్రత్యేక బస్సులు నడిపారు. కాగా, ఈ ఏడాది మరో వంద బస్సు సర్వీసును అదనంగా కేటాయించాలని నిర్ణయించారు. మహాశివరాత్రి మూడు రోజుల జాతర కోసం దాదాపు లక్ష మంది భక్తులు రాకపోకలు సాగించే అవకాశం ఉంది. దీంతో, ఈ మేరకు బస్సులను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. తిప్పాపూర్, జగిత్యాల బస్టాండ్ నుండి ప్రత్యేకంగా బస్సులు నడవనున్నాయి. తిప్పాపూర్ బస్టాండ్ నుండి రాజన్న ఆలయానికి ఫిబ్రవరి 25, 26, 26 తేదీల్లో 14 బస్సులు ఉచితంగా ఏర్పాటు చేశారు.

# టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో రూ. 160 వరకు తగ్గింపు రూట్ ఇదే

**బెంగళూరు:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కొత్త పుంతలు తొక్కుతోంది. ప్రయాణికులను ఆకట్టుకునే క్రమంలో పలు కీలక నిర్ణయాలను తీసుకుంటోంది. బంపర్ ఆఫర్లను ప్రకటిస్తోంది. గతంలో రాఖీ పండగ నాడు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించిన వారికి నగదు బహుమతులను అందజేసింది టీఎస్ఆర్టీసీ యాజమాన్యం. ప్రతి దసరా, సంక్రాంతి పండగ సీజన్‌లల్లో దీన్ని అమలు చేయనుంది.ఆదాయ వనరులుగా ఆలయాలు: సనాతనంపై తేల్చేసిన చంద్రబాబు..అదే సమయంలో మరో ఆఫర్‌ను తెర మీదికి తీసుకొచ్చింది. ప్రయాణ ఛార్జీలో 10 శాతం డిస్కౌంట్‌ను ప్రకటించింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు మధ్య రాకపోకలు సాగించే అన్ని రకాల టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఈ డిస్కౌంట్ వర్తిస్తుంది. ప్రస్తుతం ఈ రెండు నగరాల మధ్య వివిధ రకాల బస్ సర్వీసులు అందుబాటులో ఉంటోన్నాయి.సూపర్ లగ్జరీ, రాజధాని, లహరి




ఏసీ స్లీపర్ కమ్ సీటర్, లహరి నాన్ ఏసీ సీటర్ కమ్ స్లీపర్, లహరి ఏసీ స్లీపర్ బస్సులు హైదరాబాద్- బెంగళూరు మధ్య రాకపోకలు సాగిస్తోన్నాయి. జహీరాబాద్, వరంగల్, ఖమ్మం, మియాపూర్, పికెట్, నిజామాబాద్ వంటి డిపోల నుంచ మొత్తం 24కు పైగా సర్వీసులు ఈ రెండు నగరాల మధ్య నిత్యం ప్రయాణికులకు సేవలను అందిస్తోన్నాయి.వెబ్ సైట్ ద్వారా టికెట్లను బుక్ చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు.1. ఈ 10 శాతం డిస్కౌంట్ వల్ల ఏసీ స్లీపర్ (బెర్త్) ప్రస్తుత ఛార్జీ- రూ. 1,569 నుంచి 1,412 రూపాయలకు తగ్గుతుంది.2. ఏసీ స్లీపర్-సీటర్ ప్రస్తుత ఛార్జీ- రూ. 1,203 నుంచి 1,083 రూపాయలకు తగ్గుతుంది.3. రాజధాని ప్రస్తుత ఛార్జీ- రూ. 1,203 నుంచి 1,083 రూపాయలకు తగ్గుతుంది.4. నాన్ ఏసీ స్లీపర్ (బెర్త్) ప్రస్తుత ఛార్జీ- రూ. 1,160 నుంచి 1,044 రూపాయలకు తగ్గుతుంది.5. నాన్ ఏసీ సీటర్ ప్రస్తుత ఛార్జీ- రూ. 951 నుంచి 856 రూపాయలకు తగ్గుతుంది.6. సూపర్ లగ్జరీ ప్రస్తుత ఛార్జీ- రూ. 946 నుంచి 851 రూపాయలకు తగ్గుతుంది.

# కోర్టులో 81 కోళ్లకు వేలం వేస్తే రూ.16.65 లక్షలు



**హైదరాబాద్:**కోర్టులో కోళ్లను వేలం వేశారు. దానికి కారణం లేకపోలేదు. నిజానికి కోర్టులో కోళ్ల వేలం అనే అంశం కంటే వాటికి పలికిన ధర మీదనే ఇప్పుడు అందరి చూపు పడింది. 81 కోళ్లను హైదరాబాద్ మహానగర శివారు లోని రాజేంద్ర నగర్ కోర్టులో నిర్వహించిన వేలంలో భారీ ధరకు అమ్ముడయ్యాయి. మొత్తం 81 కోళ్లకు రూ.16.65 లక్షల ఆదాయం రావటం.. ఆ మొత్తాన్ని కోర్టులో డిపాజిట్ చేయటం ఆసక్తికరంగా మారింది.ఇంతకూ ఈ కోళ్లు ఏంది? కోర్టులో వేలం ఏంది? అన్న సందేహం వచ్చిందా? ఇటీవల మొయినాబాద్ లోని ఒక ఫామ్ హౌస్ లో భారీ ఎత్తున నిర్వహిస్తున్న కోళ్ల పందాల గురించి సమాచారం అందుకున్న పోలీసులు మెరుపుదాడి చేయగా.. అక్కడ 84 కోళ్లు.. భారీ ఎత్తున నగదు.. కార్లు.. పందేం రాయుళ్లు దొరికిపోయారు. కోళ్లను జప్తు చేసి కోర్టు ముందు ఉంచారు. దీంతో.. వాటిని వేలం వేయాలన్న ఆదేశాల నేపథ్యంలో సోమవారం కోర్టు ఆవరణలో ఈ కోళ్ల వేలం వేశారు.సాధారణంగా ఒక కోడి ఎంత పలుకుతుందో తెలిసిందే. అందుకు భిన్నంగాఈ వేలంలో సరాసరిగా 20వేల రూపాయిలకు పైనే అమ్ముడుపోవటం విశేషం. ఒక్కో కోడిని రూ.20వేలు పెట్టి కొని చికెన్ చేసుకుంటారా? అంటే తప్పులో కాలేసినట్లే. ఇప్పటికే బోలెడంత ప్రాక్టీస్ ఇచ్చి.. బాదం పప్పులు.. పిస్తాపప్పులు.. జీడిపప్పులు తినిపించి పెంచిన కోళ్లు కావటం..కోళ్ల పందాలకు అనువుగా శిక్షణ ఇప్పించిన నేపథ్యంలో ఈ కోళ్లు మంచి ధర పలికినట్లుగా చెబుతున్నారు.పోలీసుల జప్తుచేసిన 84 కోళ్లలో మూడు చనిపోగా.. మిగిలిన 81 కోళ్లను తాజాగా వేలం వేశారు. తొమ్మిది కోళ్లను ఒక గ్రూపుగా.. మొత్తం తొమ్మిది గ్రూపులుగా విచారు. ఒక్కో గ్రూపునకు కనీస ధరగా రూ.14 వేలు నిర్ణయించగా.. సరాసరిగా ఒక్కో కోడి రూ.20వేలకు పైనే ధర పలకటం చూసినోళ్లు ఆశ్చర్యపోయారు. ఇంతకూ కోర్టులో కోళ్లను వేలంలో గెలుచుకున్నోళ్లు ఎవరు? అంటారా? ఆ విషయాన్ని ప్రత్యేకంగా ఉందంటారా?

# కోతుల దాడి.. గాయపడిన పారిశుధ్య కార్మికురాలు



**వరంగల్ కరీమాబాద్, ఫిబ్రవరి 18 :** వరంగల్ నగరంలోని 34వ డివిజన్ శివనగర్ లో పారిశుద్ధ కార్మికురాలు గన్నారపు తేజపై కోతులు దాడిచేయగా కార్మికురాలు తీవ్రంగా గాయపడింది. మంగళవారం గన్నారపు తేజ (50) ఉదయం తన విధుల్లో నిమగ్నమై ఉండగా ఆమెపై కోతులు దాడిచేయగా ఎడమ చేయిపై తీవ్ర గాయమైంది.పరిగెత్తే క్రమంలో కింద పడడంతో మోకాళ్ళకు గాయాలయ్యాయి. స్పందించిన స్థానికుడు అమర్, మహేష్ 108కు సమాచారం అందించగా, 108 అంబులెన్సులు గాయపడిన పారిశుద్ధ కార్మికురాలును జవాన్ సుమన్, మలేరియా వర్కర్ దేవేందర్ 108లో ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

# కాగ్నిజెంట్ వర్సెస్ ఇన్ఫోసిస్.. ముదిరిన రగడ!




**హైదరాబాద్:**ఏ వ్యాపారంలో అయినా.. పోటీ కామన్ అయిపోయింది. ఇది ఆరోగ్యకరమైన పోటీ అయితే ఫర్వాలేదు. కానీ .. ఒక్కొక్క సారి మాత్రం అది వివాదాలకు కూడా దారితీస్తోంది. తాజాగా రెండు ఐటీ దిగ్గజ కంపెనీల మధ్య నెల కొన్న పోటీ.. తారస్థాయికి చేరుకుంది. వీటిలో ఒకటి ప్రముఖ దిగ్గజ వ్యాపారి నారాయణమూర్తికి చెంది న ఇన్ఫోసిస్ కాగా.. మరొకటి అమెరికాకు చెందిన కాగ్నిజెంట్. ఈ రెండు సంస్థల మధ్య వ్యాపారంలో పోటీ పెరుగుతోంది.ఈ క్రమంలోనే కాగ్నిజెంట్-ఇన్ఫోసిస్ మధ్య పలు కేసులు కూడా నమోదయ్యాయి. ఇవి కోర్టుల వరకు కూడా వెళ్లాయి. తాజాగా.. అంతర్జాతీయ టెక్ దిగ్గజం కాగ్నిజెంట్.. ఇన్ఫోసిస్‌పైన పెద్ద ఎత్తున విమర్శలు చేసింది. తమ ట్రైజెట్టోనుంచి వాణిజ్య, వ్యాపార రహస్యాలను ఇన్ఫోసిస్ చౌర్యం చేసినట్లు విమర్శలు చేసింది. అంతేకాదు.. నాన్ డిస్‌క్లోజర్ అండ్ యాక్సిస్ అగ్రిమెంట్ ద్వారా ట్రైజెట్టో వాణిజ్య రహస్యాల్ని దుర్వినియోగం చేసినట్టు ఆరోపించింది.ఈ క్రమంలో ఇన్ఫోసిస్ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడినట్టు కాగ్నిజెంట్ ఆరోపించడం గమనార్హం. అయితే.. ఈ వ్యవహారం వెలుగు చూసిన తర్వాత.. ఆడిట్ చేసేందుకు ఇన్ఫోసిస్ నిరాకరించిందని కాగ్నిజెంట్ తెలిపింది. వాస్తవానికి ఇన్ఫోసిస్‌పై కాగ్నిజెంట్ గత ఆగస్టులోనే అమెరికా కోర్టులో దావా వేసింది. కానీ.. ఈ ఆరోపణలను ఇన్ఫోసిస్.. తోసిపుచ్చింది.అంతేకాదు.. కాగ్నిజెంట్ హెల్త్‌కేర్ సొల్యూషన్స్ బహిరంగంగానే ఉన్నాయని ఇన్ఫోసిస్ పేర్కొంది. అక్కడి తో కూడా ఆగకుండా.. కాగ్నిజెంట్ సీఈవోగా ఉన్న రవి కుమార్.. తమ దగ్గర పనిచేసిన సమయంలో హెల్త్ కేర్ సాఫ్ట్‌వేర్ విడుదలను ఆలస్యం చేశారని ఆరోపించింది. ఇన్ఫోసిస్‌లో ఈసీవోగా వ్యవహరించిన రవి కుమార్.. 2022 అక్టోబరులోనే తన పదవికి రాజీనామా చేశారు. 2023, జనవరిలో కాగ్నిజెంట్ సంస్థలో చేరారు.

# కీలక నిర్ణయం దేశంలోని 60 రైల్వే స్టేషన్లలో హెూల్డింగ్ జోన్లు!



**ఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాన్ని తీసుకుంది. దేశంలో అత్యంత రద్దీగా ఉండే 60 రైల్వేస్టేషన్లలో హెూల్డింగ్ జోన్లను ఏర్పాటు చేయనున్నట్లుగా ప్రకటించింది. ఇంతకూ ఈ హెూల్డింగ్ జోన్లు ఏంటి? అన్నదిప్పుడు ఆసక్తికరంగా మారింది. శనివారం ఢిల్లీ రైల్వే స్టేషన్ లో జరిగిన తొక్కిసలాటలో పద్దెనిమిది మంది దుర్మరణం పాలు కావటం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయాన్ని ప్రకటించింది.ఈ కొత్త విధానంలో రైల్వే స్టేషన్ ప్లాట్ ఫాంకు బయట ఈ హెూల్డింగ్ జోన్లను ఏర్పాటు చేస్తారు. అంతేకాదు.. రైల్వే స్టేషన్ లో మెట్ల మీద ఎవరూ కూర్చోకుండా చర్యలు తీసుకోన్నారు. ఢిల్లీ.. పట్నా.. సూరత్.. బెంగళూరు.. కోయంబత్తూరు తదితర స్టేషన్లలో ఈ హెూల్డింగ్ జోన్లను నిర్మిస్తారు. ఈ విధానాన్ని ఇప్పటికే ప్రయాగ్ రాజ్ లో అమలు చేయగా.. అది విజయవంతమైనట్లుగా రైల్వే శాఖ అధికారులు చెబుతున్నారు.పండుగలు.. ప్రత్యేకత సందర్భాల్లో ఈ విధానాన్ని అమలు చేస్తారు. ఈ కొత్త విధానంలో విపరీతమైన రద్దీ ఉండే ప్రత్యేక సందర్భాల్లో ప్రయాణికుల్ని నేరుగా ప్లాట్ ఫాం మీదకు అనుమతించరు. సదరు ట్రైన్ లో ప్రయాణించాల్సిన వారందరిని.. ఈ ప్రత్యేక జోన్లో వేచి ఉండేలా చేస్తారు. రైలు వచ్చే ముందు మాత్రమే ఫ్లాట్ ఫాం మీదకు అనుమతిస్తారని చెబుతున్నారు. దీని కారణంగా అనవసరమైన ఒత్తిడి.. తొక్కిసలాటకు అవకాశం ఉండదని భావిస్తున్నారు. దీనికి సంబంధించిన విధివిధానాల్ని త్వరలో అమలు చేయనున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఇక, జనసేన డైరీ.. ఓపెన్..



**గుంటూరు:**ఇప్పటి వరకు రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన నడుస్తోందని, రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోం దని.. వైసీపీ నాయకులు ఆరోపి స్తున్నారు. గగ్గోలు కూడా పెడుతున్నారు. అరెస్టులు, కేసులు.. జైళ్లు.. బెయిళ్లతో వైసీపీ నాయకులు తీరికలేకుండా ఉన్నారు. తరచుగా రెడ్ బుక్‌పై అక్కసు వెళ్లగక్కుతూనే ఉన్నారు. ఇలాంటి సమయంలో తాజాగా జనసేన కూడా డైరీ ఓపెన్ చేసేందుకు రెడీ అయింది.జనసేన నాయకులను వేధించిన వైసీపీవారిపై చర్యలు తీసుకునే సమయం వచ్చిందని తాజాగా మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. దీంతో ఇక, రెడ్ బుక్‌తో పాటు జనసేన డైరీ ఓపెన్ అవుతుందన్న చర్చకు అవకాశం వచ్చింది. తాజాగా గుంటూరులో మాట్లాడిన నాదెండ్ల.. వైసీపీ హయాంలో తమ పార్టీ నాయకులను వేధించిన వారిని వదిలి పెట్టేది లేదన్నారు. వారిపై కేసులు పెట్టి జైళ్లకు పంపిస్తామని చెప్పారు.దీంతో ఇప్పుడు జనసేన నాయకులు తమను వేధించిన వారి వివరాలను వెలికి తీస్తున్నారు. నిజానికి గతంలో వైసీపీ నాయకులు, జనసేన నాయకులు కూడా కలిసి పని చేసుకున్నారనే వాదన ఉంది. టీడీపీ ని మాత్రమే వైసీపీ ప్రధాన ప్రత్యర్థిగా భావించింది. దీంతో ఆ పార్టీనాయకులపైనే ఎక్కువగా వేధింపులు.. కేసులు నమోదయ్యాయనేది పార్టీ వర్గాలు చెబుతున్నాయి. జనసేన విషయంలో కేవలం పవన్‌ను మాత్రమే వైసీపీ టార్గెట్ చేసింది.ఈ క్రమంలోనే పవన్‌పై నాలుగు కేసులు నమోదయ్యాయి. కాకినాడలో వలంటీర్లను దూషించి.. వారిపై లేనిపోని ఆరోపణలు చేశారన్న కేసు ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉంది. ఇక, ట్రాఫిక్‌కు అడ్డం కలిగించారని విశాఖలో కేసు ఉంది. మంగళగిరిలోనూ ఇదే తరహా కేసు నమోదు చేశారు. ఇతర నేతలపై పెద్దగా కేసులు పెట్టలేదు. అయినప్పటికీ.. నాదెండ్ల హెచ్చరికల నేపథ్యంలో జనసేన డైరీ ఓపెన్ చేస్తే.. ఏం జరుగుతుందోనన్న చర్చ అయితే.. సాగుతుండడం గమనార్హం.

# పెళ్లి కలలు.. యువతికి 6లక్షలు టోకరా వేసిన మోసగాడు

**హైదరాబాద్ :** అధునాతన సమాజంలో పెళ్లి అనేది చాలామందికి పీడ కలగా మారింది. తనకు పెళ్లవుతుందా లేదా? ప్రేమ వివాహం అవుతుందా లేక పెద్దలు కుదిర్చిన వివాహం అవుతుందా? అంటూ ఎన్నో సందేహాలు. ఇదే డౌట్ ఆన్ లైన్‌లో పరిచయమైన ఒక జ్యోతిష్కుడిని అడిగింది 24 ఏళ్ల బెంగళూరు యువతి. విజయ్ కుమార్ అని తనను తాను పరిచయం చేసుకున్న మోసగాడు.. ఆ మహిళది ప్రేమ వివాహం అని, కానీ ఆమె జాతకంలో కొన్ని దోషాలున్నాయని జ్యోతిషంలో పరిష్కారం లభిస్తుందని నమ్మబలికాడు. లోటుపాట్లను పూజల ద్వారా పరిష్కరించవచ్చని చెప్పాడు. దాని కోసం అతడు ఏకంగా రూ.6 లక్షలు గుంజాడు.ఎలక్ట్రానిక్స్ సిటీ బెంగళూరులో మోసం ఇది. ఒక ప్రైవేట్ సంస్థ ఉద్యోగి అయిన ప్రియ (పేరు మార్చాం) దాఖలు చేసిన ఫిర్యాదు ప్రకారం.. జనవరి 5న ఇన్‌స్టాలో అనే ఖాతాలో



ఒక వ్యక్తి పరిచయమయ్యాడు. ప్రొఫైల్‌లో అఘోరి బాబా ఫోటో ఉంది. తాను ప్రముఖ జ్యోతిష్కుడిని అని అతడు నమ్మబలికాడు. విజయ్ కుమార్ అని పరిచయం చేసుకున్న అతడికి ప్రియా ఒక మెసేజ్ చేసింది. తన పేరు, పుట్టిన తేదీని వాట్సాప్ మెసేజ్ పంపి తన జాతకాన్ని చూడాల్సిందిగా కోరింది. వెంటనే అతడు జ్యోశ్యం చెప్పడం ప్రారంభించాడు.ఆమెకు ప్రేమవివాహం అవుతుందని నమ్మించాడు. దీనికోసం రూ.1 ,820 ఖర్చయ్యే పూజ చేయాల్సి ఉంటుందన్నాడు. డబ్బును డిజిటల్ చెల్లింపు యాప్ ద్వారా చెల్లింపు చేయాలని కోరాడు. పెళ్లి అనే సమస్యను అతడు ఉపయోగించుకున్నాడు. తెలివిగా కథలు అల్లాడు. వరుసగా పూజలు చేయాలనే నెపంతో డబ్బును దోచుకున్నాడు. అతడికి దాదాపు రూ.6 లక్షలు చెల్లించిన తర్వాత కూడా ఇంకా డబ్బు గుంజాలని చూసాడు. చివరికి తనను మోసం చేస్తున్నాడని గ్రహించి పోలీసులను ఆశ్రయించింది.అయితే డబ్బు వెనక్కిస్తున్నాననే పేరుతో రూ.13,000 తిరిగి ఇచ్చిన అతడు తనను బలవంతం చేస్తే ఆత్మహత్య చేసుకుంటానని.. సూసైడ్ నోట్‌లో ఆమె పేరును కూడా రాస్తానని కుమార్ బెదిరించాడు. కొన్ని రోజుల తర్వాత, ప్రశాంత్ అనే వ్యక్తి ఆమెకు ఫోన్ చేసి తనను తాను న్యాయవాదిగా పరిచయం చేసుకున్నాడు. కుమార్ తన తరపున అనేక పూజలు చేసిన తర్వాత కూడా డబ్బు తిరిగి ఇవ్వమని ఆమె బలవంతం చేస్తుండటంతో ఆత్మహత్యకు సిద్ధంగా ఉన్నాడని న్యాయవాది ప్రియాకు చెప్పాడు.దీంతో ఇక ఈ మోసాన్ని భరించలేని ప్రియా తరువాత పోలీసులను సంప్రదించింది. మోసం జరిగిన తీరును బట్టి సైబర్ కేటుగాళ్ల పని ఇదని పోలీసులు నిర్ధారించారు. ఈ ఎపిసోడ్ లో జ్యోతిష్కులు లేరు.. న్యాయవాది లేదు. కానీ మోసం జరిగింది. ఎలక్ట్రానిక్స్ సిటీ పోలీసులు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం , బిఎన్ఎస్ సెక్షన్ 318 (మోసం) కింద కేసు నమోదు చేశారు. ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోంది.

# అదేం భాష? మీ బుర్రలోని చెత్త.. సుప్రీం నిప్పులు

**ఢిల్లీ:** అత్యంత పాపులారిటీ సంపాదించుకుని.. అథపాతాళంలోకి పడిపోయిన వ్యక్తి రణవీర్ అల్హాబాదియా. దీరూబాయి అంబానీ ఇంటర్నేషనల్ స్కూల్ లో చదువుకుని.. డాక్టర్ కుమారుడై ఉండి.. ఇంజనీరింగ్ కూడా చేసిన అతడు ఇటీవల ఇండియాస్ గాట్ లాటెంట్'(ఐజీఎల్)లో అత్యంత నీచమైన వ్యాఖ్యలు చేశాడు.రణవీర్ అల్హాబాదియా వ్యాఖ్యలు ఎంత దారుణంగా ఉన్నాయంటే.. మనిషి నైతికంగా పతనానికి అంతకంటే మరొక పద్ధతి లేదనేంతగా అన్నమాట. మన సమాజంలో తల్లిదండ్రులు, గురువులను దైవంగా పూజిస్తాం. అలాంటి తల్లిదండ్రుల లైంగిక జీవితం గురించి బహిరంగంగా మాట్లాడడంతో రణవీర్ పై సమాజంలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. అతడిపై కేసు నమోదు చేయాలంటూ నేరుగా మహారాష్ట్ర సీఎం ఆదేశించేవరకు వ్యవహారం వెళ్లింది. సొంత రాష్ట్రం మహారాష్ట్రలోనే కాక ఇతర రాష్ట్రాల్లోనూ రణవీర్ పై కేసుల నమోదు, తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. సమయ్ రైనా షోలో రణవీర్ అల్హాబాదియా చేసిన వ్యాఖ్యలపై పలువురు పార్లమెంటు సభ్యులు కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు.పలు రాష్ట్రాల్లో ఎఫ్ఐఆర్ లు నమోదు కావడంతో రణవీర్ వాటిపై ఇటీవల సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. అన్ని ఎఫ్ఐఆర్ లను క్లబ్ చేయాలని పిటిషన్ వేశాడు. దీనిపై మంగళవారం విచారణ జరిగింది.విచారణ సందర్భంగా "ఇదంతా అసభ్యత కాకపోతే ఏమిటి? మీ మెదడులోని చెత్తనంతా ఆ ప్రోగ్రాం ద్వారా బయటపెట్టారు. ఇలాంటి ప్రవర్తన ఖండించదగినది.



పాపులర్ అని చెప్పి, ఏదైనా మాట్లాడతా అంటే సమాజం ఆమోదించదు. మీలాంటి వ్యక్తులకు కోర్టు ఎందుకు రక్షణ కల్పించాలి" అని సుప్రీం ప్రశ్నించింది.రణవీర్ వ్యాఖ్యలను సుప్రీంకోర్టు తీవ్రంగా ఖండిస్తూ అసహనం వ్యక్తంచేసింది. ఇలాంటి భాష ఎవరికైనా నచ్చుతుందా..? అని నిలదీసింది. పాపులారిటీ ఉంటే ఏదైనా మాట్లాడతారా..? మీరు వాడిన భాషను ఎవరైనా ఇష్టపడతారా..? అంటూ రణవీర్ పై సుప్రీం నిప్పులు చెరిగింది. తీవ్రంగా మందలించిన సుప్రీంకోర్టు.. తర్వాత ఊరట కల్పించింది. ఈ వ్యవహారంలో మరో పోలీసు కేసు నమోదు చేయొద్దని ఆదేశించింది. కోర్టు అనుమతి లేకుండా దేశం విడిచివెళ్లే ప్రయత్నాలు చేయొద్దని హెచ్చరించింది. పాస్ పోర్టును ఠాణె పోలీసులకు అప్పగించాలని, తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు ఎలాంటి తేల్చిచెప్పింది.

# చట్టవిరుద్ధంగా కూల్చివేతలు చేస్తారా?..

## హైడ్రాపై హైకోర్టు మరోసారి సీరియస్



**సంగారెడ్డి జిల్లా :** హైడ్రా తీరుపై హైకోర్టు మరోసారి సీరియస్ అయింది. ఎన్నిసార్లు చెప్పినా నిబంధనలు ఎందుకు పాటించరు? చట్టవిరుద్ధంగా కూల్చివేతలు చేస్తారా?.. సెలవు రోజు కూల్చివేతలు చేయడం అలవాటుగా మారిందని హైకోర్టు మండిపడింది. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం ముత్తంగిలో సెలవు రోజు (ఆదివారం) ప్రవీణ్ అనే వ్యక్తికి సంబంధించిన షెడ్ ను అన్ని డాక్యుమెంట్లు సక్రమంగా ఉన్నా కూడా అతనికి సమాచారం ఇవ్వకుండా కూల్చివేయడంతో అతను హైకోర్టును ఆశ్రయించాడు. ఈ నేపథ్యంలో విచారణ చేపట్టి అక్కడి హైడ్రా ఇన్ స్పెక్టర్ రాజశేఖర్ పై జస్టిస్ కె.లక్ష్మణ్ నేతృత్వంలోని ధర్మాసనం సీరియస్ అయింది. దీంతో సెలవు రోజు కూల్చివేతలు చేయొద్దని గతంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు ఎందుకు అమలు చేయడం లేదని హైడ్రాకు ధర్మాసనం మొట్టికాయలు వేసినట్లు తెలుస్తోంది.
ముత్తంగిలో జరిగిన కూల్చివేతలపై ఫిబ్రవరి 20న స్వయంగా హాజరుకావాలని హైడ్రా ఇన్ స్పెక్టర్ రాజశేఖర్ ను కోర్టు ఆదేశించింది. దర్యాప్తు లేకుండానే కూల్చివేతలు జరిగాయని ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్క్ ప్రాంతంలో నిర్మాణం జరుగుతోందని ఆరోపిస్తూ గాయత్రి సభ్యుల సంఘం దాఖలు చేసిన పిటిషన్ ఆధారంగా హైడ్రా నోటీసులు జారీ చేసిందని పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు. భూమి మార్పిడి చర్యలు, అమ్మకపు పత్రాలు, పంచాయతీ అనుమతులను సమర్పించినప్పటికీ తమను విచారించకుండా హైడ్రా ఏకపక్షంగా నిర్మాణాన్ని కూల్చివేసిందని పిటిషనర్ తెలిపారు.ఈ క్రమంలో డాక్యుమెంట్లు సమర్పించడానికి హైడ్రా 24 గంటల సమయం కూడా ఇవ్వదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. జూన్ 8న నోటీసు ఇచ్చి, జూన్ 9న కూల్చివేత జరిగిన మునపటి కేసును ఆయన ఉదహరించారు. హైడ్రా చర్యలు ప్రజలకు వ్యతిరేకంగా ఉన్నాయని, సహజ న్యాయ సూత్రాలను ఉల్లంఘిస్తున్నాయని కోర్టు పేర్కొంది. ఇదిలా ఉండగా.. హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల్లో ప్లాట్లు కొనుగోలు చేసే వారికి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కీలక సూచన చేశారు.ఫామ్ ప్లాట్ల పేరిట అనుమతులు లేని లేఔట్లలో ప్లాట్ లను కొనుగోలు చేయొద్దని ఆయన సూచించారు. అనుమతులు లేని లేఔట్లలో కొనుగోలు చేస్తే తర్వాత ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఫామ్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై నిషేధం ఉందని ఆయన పేర్కొన్నారు. అయినా కొన్ని ప్రాంతాల్లో అమ్మకాలు జరుగుతున్నాయని చెప్పారు.

# ఏపీలో ఇళ్లు, భూములు కొనే వారికి గుడ్ న్యూస్..!

**అమరావతి:**ఈ రోజుల్లో భూములు కానీ ఇళ్లు కానీ కొనాలంటే దాని చట్టబద్ధత ప్రధాన సమస్యగా మారింది. వందల ఎకరాల్లో లేఅవుట్లు వేసేసి, వాటిని వినియోగదారులకు అమ్మేసి చేతులు దులుపుకుంటున్న వారు ఎందరో ఉన్నారు. దీంతో ఆ తర్వాత వీటిని కొనుగోలు చేసి అక్రమమని తెలితే గగ్గోలు పెడుతున్న వారు అంతకంటే ఎక్కువగా ఉంటున్నారు. ఈ సమస్యను నివారించేందుకు ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.ఏపీలో సమస్యగా మారిన అక్రమ లేవుట్ల భరతం పట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు మున్సిపల్ మంత్రి నారాయణ వెల్లడించారు. నెల్లూరు కార్పోరేషన్ లో జరిగిన పురపాలకశాఖ సమీక్షలో మంత్రి నారాయణ కీలక ప్రకటన చేశారు. ఇకపై అక్రమ లేఔట్ల భరతం పడతామని ఆయన తెలిపారు. ముఖ్యంగా స్థలం కొనుగోలుదారులు అప్రూవ్డ్ లేఔట్ లోనే స్థలాలను కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు.తాత్కాలికంగా అధికారుల్ని మభ్యపెట్టి భవనాల నిర్మాణం చేస్తే ఇబ్బందులు తప్పవని మంత్రి నారాయణ హెచ్చరించారు.లేఅవుట్ల విషయంలో అనేక సమస్యలు ఉన్నాయని, రాష్ట్రపట్టణ అభివృద్ధి శాఖ డైరెక్టర్ విద్యుల్లత సూచనలతో కొన్నిటిని పరిష్కరించామని మంత్రి నారాయణ తెలిపారు. బిల్డింగ్ అప్రూవల్ పై ఇప్పటికే అనేక నిబంధనలను సడలించామని,లైసెన్స్ సర్వేయర్లు ఇంజనీర్ల ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వెంటనే అనుమతులు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు.రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగాన్ని అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమన్నారు.
అలాగే త్వరలో అప్రూవ్డ్, నాన్ అప్రూవ్డ్ లేఔట్ ల పై యాప్ ను సిద్ధం చేస్తున్నట్లు మంత్రి నారాయణ ప్రకటించారు. అనధికార లేఔట్లలో మాత్రం స్థలాలు కొనుగోలు చెయ్యొద్దని ఆయన సూచించారు. ఈ యాప్ ద్వారా ఏది అక్రమమూ, ఏది సక్రమమూ తెలుస్తుందన్నారు. దాన్ని బట్టి



సరిచూసుకుని కొనుగోళ్లు చేయాలని మంత్రి సూచించారు. పరిష్కారానికి నోచుకోని ఎన్నో సమస్యలపై తాజాగా చర్చించి పరిష్కారాలు చూపుతున్నామన్నారు. మార్ట్ గేజ్ సర్టిఫికెట్ ఇచ్చిన తర్వాత ఒక ఉద్యోగిని రిజిస్ట్రేషన్ కార్యాలయానికి పంపించాల్సిన అనుసంధానం చేస్తామన్నారు.

# వైసీపీలో చలనం టీడీపీకి థ్యాంక్స్ చెబుతున్న క్యాడర్

**అమరావతి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం.. తీసుకుంటోన్న నిర్ణయాలు, చర్యలు.. వైఎస్ఆర్ కాంగ్రెస్‌లో చలనాన్ని తీసుకొచ్చాయి.మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపా లిటీలకు జరుగుతున్న ఉప ఎన్నికల్లో సొంతంగా ఎలాంటి బలం లేకపోయినప్పటికీ వాటిని సొంతం చేసుకోవడానికి తెలుగుదేశం పార్టీ సాగిస్తోన్న ప్రయత్నాలు వైఎస్ఆర్సీపీకి అదనపు అస్త్రాలను అందించినట్టయింది. గతంలో తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ స్థానం, ఆ తరువాత పాలకొండ, తుని, పిడుగురాళ్ల.. వంటి స్థానిక సంస్థలను దక్కించుకోవడానికి టీడీపీ అనేక అక్రమాలకు పాల్పడిందంటూ ఆరోపిస్తోంది వైసీపీ. ఇప్పటికే ఒక్క పింఛన్లు మినహా మిగిలిన సూపర్ 6 హామీలను అమలు చేయకపోవడం, వాటిని అప్పుడు ఇప్పుడూ వాయిదాలు వేస్తూ వస్తోండటం, దాదాపుగా



అటకెక్కించిన వ్యవహారం పట్ల జనంలో తీవ్ర అసంతృప్తి ఉందనేది బహిరంగ రహస్యం. స్వయంగా చంద్రబాబు అన్నమయ్య రాయచోటి జిల్లా సంబేపల్లి బహిరంగ సభలో దీన్ని చవి చూశారు కూడా.ఛలో తుని..కాకినాడ జిల్లా తుని మున్సిపల్ ఉప ఎన్నికల్లో టీడీపీ ఎన్నో అక్రమాలకు పాల్పడిందంటూ మండిపడుతోంది వైసీపీ. టీడీపీ నేతల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా నేడు ఛలో తుని ఆందోళనకు పిలుపునిచ్చింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొనాలంటూ విజ్ఞప్తి చేశారు వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి దాడిశెట్టి రాజా.మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఉప ఎన్నికలో..తుని మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఉప ఎన్నిక సందర్భంగా టీడీపీ నేతల తీరును ఆయన తప్పు పట్టారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఉప ఎన్నికను టీడీపీ దౌర్జన్యంగా అడ్డుకుంటోందంటూ విమర్శించారు. తుని రూరల్ సీఐ చెన్నకేశవరావు కౌన్సిలర్లను బెదిరిస్తున్నాడంటూ విమర్శించారు. కలెక్టర్, ఎస్పీ వచ్చి మా కౌన్సిలర్లను కౌన్సిల్ హాల్‌కు తీసుకువెళ్లాలని డిమాండ్ చేశారు.ఎన్నికల కమిషన్ దృష్టికీ.. తుని మున్సిపల్ వైస్ చైర్మన్ ఉప ఎన్నిక వ్యవహారంపై వైఎస్ఆర్సీపీ నాయకులు ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నికీ ఫిర్యాదు చేశారు. కోరం లేకపోవడంతో ఎన్నిక జరగకుండా టీడీపీ నాయకులు నేతలు అడ్డుకుంటున్నారని, ఎన్నికలు సజావుగా జరపాలని అన్నారు.


# శ్రీవారి భక్తులూ.. త్వరపడండి

**తిరుమల:** తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. ఆదివారం నాడు 79,705 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 24,836 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.67 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది.క్యూ కాంప్లెక్సుల్లో..వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో మూడు కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి ఎనిమిది నుంచి 10 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్‌లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది అన్నప్రసాదాలు, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.ఈ ఏడాది మే నెలకు సంబంధించిన 300 రూపాయల ప్రత్యేక దర్శనం, వసతి గదులు, ఆర్జిత సేవలకు సంబంధించిన కోటా టికెట్ల విడుదల వివరాలను టీటీడీ అధికారులు వెల్లడించారు. మే నెలలో శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ రిజిస్ట్రేషన్లు ఈ ఉదయం 10 నుంచి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. రెండు రోజుల పాటు అంటే 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు అవి తెరిచి ఉంటాయి. లక్కీ డిప్ ద్వారా ఈ టికెట్లు పొందిన భక్తులు 20 నుండి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లిస్తే వారికి టికెట్లు



మంజూరవుతాయి.శ్రీవారి కళ్యాణం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకరణ వంటి సేవలకు సంబంధించిన శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల కోటా బుకింగ్ ఈ నెల 21వ తేదీన ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల అవుతాయి. అలాగే- వర్చువల్ విధానంలో శ్రీవారి ఆలయంలో కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకరలో పాల్గొనదలిచిన వారి కోసం 21వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు బుకింగ్ అందుబాటులో ఉంటుంది. తిరుమలలో అంగప్రదక్షిణం చేయదలిచిన భక్తులకు ఉద్దేశించిన ఆన్‌లైన్ టోకెన్లు 22వ తేదీన ఉదయం 10 గంటల నుంచి అందుబాటులో ఉంటాయి.శ్రీవాణి ట్రస్ట్ దాతలకు దర్శనం, వసతి గదుల కోటా 22వ తేదీన ఉదయం 11 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వాళ్లు తిరుమల శ్రీవారిని దర్శించుకోవడానికి వీలుగా మే నెల ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను 22వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శనంమే నెలలో 300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శనం ద్వారా శ్రీవారిని దర్శించుకోవాలనుకునే భక్తుల కోసం ఈ నెల 24వ తేదీన ఉదయం 10 గంటలకు టికెట్లను విడుదల చేస్తారు టీటీడీ అధికారులు. తిరుమల, తిరుపతిల్లో వసతి గదులను బుక్ చేసుకోవదలిచిన వారు అదే రోజున మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ వెబ్‌సైట్‌ను సందర్శించాల్సి ఉంటుంది.వసతి గదులు..తిరుపతి ప్రధాన బస్టాండ్ సమీపంలో శ్రీని వాసం, రైల్వే స్టేషన్ ఎదురుగా విష్ణువాసం వసతి భవనాలు ఉన్నాయి.

# బుమ్రా లోటును భర్తీ చేస్తాడా?



ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి ముందే పేస్ దళపతి బుమ్రా గాయం కారణంగా దూరమవడంతో టీమిండియాకు గట్టి ఝలక్ తగిలినట్టయింది. ప్రాథమిక జట్టులో బుమ్రా పేరును చేర్చినా వెన్నునొప్పితో బాధపడుతుండడంతో అతడికి విశ్రాంతినివ్వడమే మేలని బీసీసీఐ భావించింది. దీంతో ఇప్పుడు బౌలింగ్ భారమంతా వెటరన్ స్టార్ పేసర్ మహ్మద్ షమిపై పడింది. మరిప్పుడు కీలకమైన ఈ టోర్నీలో బుమ్రా లోటును భర్తీ చేస్తూ షమి జట్టుకు అండగా నిలుస్తాడా?రెండేళ్ల క్రితం భారత్‌లో జరిగిన వన్డే వరల్డ్‌కప్ తర్వాత గాయం కారణంగా షమి ఏడాదిపాటు క్రికెట్‌కు దూరమయ్యాడు. గతేడాది చివర్లో దేశవాళీతో మళ్లీ బంతి పట్టిన షమి.. ఆ టోర్నీల్లో అద్భుత ప్రదర్శనతో సత్తా చాటాడు. అంతేకాదు.. ఇటీవల జాతీయ జట్టులోకి పునరాగమనం చేసి ఇంగ్లండ్‌తో సిరీసలోనూ ఆకట్టుకున్నాడు. అయితే బుమ్రా లేని వేళ.. జట్టు 12 ఏళ్ల చాంపియన్స్ ట్రోఫీ కలను నెరవేర్చడంలో షమి కీలకంగా వ్యవహరిస్తాడా? అనే సందేహం అందరి మదిలోనూ ఉంది. కానీ, షమి ప్రదర్శనపై అనుమానాలు అవసరం లేదనీ, అతడు కచ్చితంగా మెగా ఈవెంట్‌లో సత్తా చాటుతాడని టీమిండియా మాజీ పేసర్ లక్ష్మీపతి బాలాజీ విశ్వాసం వ్యక్తం చేశాడు. అపార అనుభవమున్న షమి.. కచ్చితంగా బుమ్రాను మరిపిస్తాడన్నాడు. 'వాస్తవానికి షమి 2019లోనూ, అలాగే చివరి వన్డే వరల్డ్‌కపలోనూ బుమ్రాకు మించి ప్రదర్శన కనబర్చాడు. అన్ని ఫార్మాట్లలోనూ బుమ్రా చాంపియన్ బౌలర్.కానీ బుమ్రా జట్టులోకి రాకముందు భారత బౌలింగ్‌ను షమినే ముందుకు నడిపించిన విషయం గుర్తుంచుకోవాలి. భారత్ విశేషంగా రాణించాలంటే.. షమి కొత్త బంతితో తొలి ఆరు ఓవర్లలో ప్రభావం చూపాల్సి ఉంటుంది.

గాయం నుంచి కోలుకున్నాక అతడి బౌలింగ్‌లో వేగం స్వల్పంగా తగ్గిన మాట వాస్తవం. కానీ షమి తన మణికట్టు సహాయంతో వైవిధ్యమైన బంతులను వేయగలడు. అతడి సీమ్‌ను అంచనా వేయడం బ్యాటర్లకు అంత సులువు కాదు. దుబాయ్‌లో పరిస్థితులు కూడా భారత్‌లో మాదిరే ఉంటాయి. కాబట్టి షమి ప్రణాళికలకు తగ్గట్టు బౌలింగ్ చేస్తే చాలు' అని బాలాజీ సూచించాడు. షమి బాధ్యత వికెట్లు తీయడమే కాదని, జట్టులో యువ పేసర్లు అర్ష్‌దీప్, హర్షిత్ రాణాలకు మార్గనిర్దేశకుడిగా ఉండాల్సిన అవసరం ఉందన్నాడు.

# ప్రతిభకేదీ గుర్తింపు?ఒలింపిక్స్ ఆసియా క్రీడలు..





ఒలింపిక్స్, ఆసియా క్రీడలు.. రెండింటిలోనూ పాల్గొన్న తొలి తెలుగు ట్రాక్ అండ్ ఫీల్డ్ అథ్లెట్ ఆమె. విశాఖ ఎక్స్‌ప్రెసగా దేశం మొత్తం గుర్తింపు తెచ్చుకున్న ఆ తెలుగమ్మాయికి స్వరాష్ట్రంలో మాత్రం చిన్నచూపే. ఆసియా క్రీడలు మొదలు జాతీయ క్రీడల వరకు ఎన్ని పతకాలు, రికార్డులు సాధించినా సరైన గుర్తింపు లభించక ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతోంది. రైల్వేస్‌లో వచ్చే చాలీచాలని జీతం, వయసు మీద పడిన తల్లిదండ్రుల బాధ్యత, రెండు గదుల ఇరుకైన ఇంట్లో కనీసం పడుకోడానికి చోటు కూడా లేకుండా ఇబ్బందులు పడుతున్న భారత స్టార్ అథ్లెట్ యర్రాజి జ్యోతి కష్టాలు ఆమె మాటల్లోనే తెలుసుకుందాం. విశాఖపట్నంలోని కైలాసపురం, మధుసూదన్ నగర్‌లో రెండు గదుల ఇరుకైన ఇంట్లో మేము నివాసముంటున్నాం. ఇంట్లోని సామాన్ల మధ్యే ఐదుగురం రెండు గదుల్లో ఇరుక్కొని పడుకుంటాం. నాన్న సూర్యనారాయణ సెక్యూరిటీ గార్డుగా రూ.ఆరు వేల జీతానికి పనిచేస్తాడు. అమ్మ.. కుమారి కొద్ది నెలల కిందటి వరకు నాలుగిళ్లలో పనిచేసేది. ఆమె ఆరోగ్యం బాగుండకపోవడంతో పని మాన్పించాం. అన్నయ్య సురేష్ పోర్టులో చిన్న ఉద్యోగం. పడుకోవడానికి తగినంత చోటు లేక అన్నయ్య ఎక్కువ నైట్ డ్యూటీలకు వెళ్తుంటాడు. నేను ప్రస్తుతం రైల్వేస్‌లో జూనియర్ క్లర్క్‌గా రూ.25 వేలకు ఉద్యోగం చేస్తున్నా. నాన్న, అన్నయ్య సంపాదనతో ఇల్లు గడుస్తోంది. నాకొచ్చే జీతం నా శిక్షణ ఖర్చులకు కూడా సరిపోవు. ఇంతటి దయనీయ పరిస్థితుల్లో ఉన్న మమ్మల్ని పట్టించుకునేవారే కరవ-య్యారు.క్రికెటర్ల కంటే ఏం తక్కువ..క్రికెట్‌కు, క్రికెటర్లకు భారీ స్థాయిలో పురస్కారాలు, నజరానాలు ఇస్తున్నారు. కానీ నాలాంటి అథ్లెట్లపై ఎందుకింత వివక్ష చూపుతున్నారో అర్థం కావడం లేదు.

ప్రపంచంలో ఒలింపిక్స్ కంటే ప్రతిష్ఠాత్మకమైన క్రీడా పోటీలు ఏం ఉంటాయి? అలాంటి ఒలింపిక్స్‌లో నేను గత ఏడాది గాయాన్ని కూడా లెక్క చేయకుండా పాల్గొన్నా. ఆసియా క్రీడల్లో (2022 ) 100 మీటర్ల హర్డిల్స్‌లో రజతం సాధించిన తొలి భారత, తెలుగు అథ్లెట్‌గా చరిత్ర సృష్టించినా నా కష్టాన్ని గుర్తించినవారు లేరు. ఆసియా అథ్లెటిక్ చాంపియన్‌షిపలో (2023) 100 మీటర్ల హర్డిల్స్ స్వర్ణం, 200 మీటర్ల హర్డిల్స్ రజత పతకాలు అందించా. ఈ పోటీల్లో స్వర్ణం నెగ్గిన తొలి భార త, తెలుగు అథ్లెట్‌ను కూడా నేనే. వరసగా మూడు జాతీయ క్రీడల్లో పసిడి, రజత పతకాలు కైవసం చేసుకు న్నా.ఐదుసార్లు జాతీయ రికార్డులు నెలకొల్పా. ఇన్ని సాధించినా గత ఐదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం నన్ను సరైన రీతిలో గుర్తించలేదు. ఉద్యోగం, ఇంటి స్థలం కోసం ఎన్ని దరఖాస్తులు పెట్టినా అవి బుట్టదాఖలే అవుతున్నాయి. నా విజ్ఞప్తి ఒక్కటే క్రికెటర్లతో పాటు ఇతర క్రీడాకారులను కూడా సమానంగా చూడండి. అయితే నాలాంటి పేదింటి క్రీడాకారిణులను కూడా ప్రోత్స హించాలని మాత్రమే కోరుతున్నా. వారిలానే నాకు కూడా ప్రభు త్వ ఉద్యోగం, ఇంటిస్థలం, మెరుగైన శిక్షణకు ఆర్థిక సా యం చేస్తే నాపైన కుటుంబ బాధ్యతల అవకాశముంటుంది.

# మెరిసిన మంధాన ఢిల్లీపై బెంగళూరు విజయం



వడోదర: కెప్టెన్ స్మృతి మంధాన (47 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 81) ధనాధన్ అర్ధ శతకంతో.. మహిళల ప్రీమియర్ లీగ్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. సోమవారం ఏకపక్షంగా జరిగిన మ్యాచ్‌లో బెంగళూరు 8 వికెట్ల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌ను చిత్తు చేసింది. తొలుత ఢిల్లీ 19.3 ఓవర్లలో 141 పరుగులకు కుప్పకూలింది. జెమీమా రోడ్రిగ్స్ (34), సారా బ్రైస్ (23) టాప్ స్కోరర్లు. రేణుక, జార్జియా వేర్హమ్ చెరో 3 వికెట్లు పడగొట్టారు. ఛేధనలో బెంగళూరు 16.2 ఓవర్లలో 146/2 స్కోరు చేసి గెలిచింది.ఆరంభం నుంచే జోరు..: ఓ మాదిరి లక్ష్యం కోసం బరిలోకి దిగిన చాలెంజర్స్‌కు ఓపెనర్ స్మృతి మంధాన అదిరే ఆరంభాన్నిచ్చింది. తొలి ఓవర్‌లోనే రెండు బౌండ్రీలు బాదిన మంధాన.. ఆ తర్వాత మరో రెండు ఫోర్లు కొట్టింది. మరో ఓపెనర్ డానీ వ్యాట్ (42) కూడా రెండు బౌండ్రీలతో టచ్‌లోకి రావడంతో స్కోరు బోర్డు ఊపందుకొంది. ఐదో ఓవర్‌లో అరుంధతి బౌలింగ్‌లో మంధాన సిక్స్ బాదగా.. శిఖా వేసిన ఆరో ఓవర్‌లో వ్యాట్ రెండు ఫోర్లు సాధించింది. దీంతో పవర్‌ప్లేను బెంగళూరు 57/0తో ముగించింది. తొమ్మిదో ఓవర్‌లో రెండు ఫోర్లు కొట్టిన మంధాన.. సింగిల్‌తో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకొంది. దీంతో 10 ఓవర్లు ముగిసే సరికి బెంగళూరు స్కోరు సెంచరీ దాటింది. అయితే, 11వ ఓవర్‌లో వ్యాట్‌ను అరుంధతి అవుట్ చేయడంతో.. తొలి వికెట్‌కు 107 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. విజయానికి 9 పరుగులు కావల్సి ఉండగా.. స్మృతిని పాండే అవుట్ చేసింది. కానీ, పెర్రీ (7 నాటౌట్), రిచా (11 నాటౌట్) మరో 22 బంతులు మిగిలుండగానే జట్టును గెలుపు గీత దాటించారు.రోడ్రిగ్స్ మినహా..: షఫాలీ వర్మ (0)ను రేణుక డకౌట్ చేసినా.. కెప్టెన్ మెగ్ లానింగ్ (17) సహకారంతో జెమీమా రోడ్రిగ్స్ స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. పవర్‌ప్లేను ఢిల్లీ 55/1తో ముగించింది. కానీ, ఆ తర్వాతి ఓవర్‌లోనే వేర్హమ్ బౌలింగ్‌లో రోడ్రిగ్స్ స్టంపౌట్ కావడంతో.. రెండో వికెట్‌కు 59 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. మరో రెండు పరుగుల తేడాతో లానింగ్ కూడా వెనుదిరగడంతో ఢిల్లీ బ్యాటింగ్ ఒక్కసారిగా కుదుపులకు గురైంది. ధాటిగా ఆడే ప్రయత్నం చేస్తున్న సదర్లాండ్ (19)ను రేణుక పెవిలియన్ చేర్చగా.. జొనాసెన్ (1), కాప్ (12)ను ఏక్తా బిస్త్ అవుట్ చేయడంతో ఢిల్లీ 105/6తో ఇబ్బందుల్లో పడింది. అయితే, డెత్ ఓవర్లలో బ్రైస్, పాండే (14) ఏడో వికెట్‌కు 25 పరుగులు జోడించడంతో.. టీమ్ స్కోరు 140 మార్క్ దాటింది.సంక్షిప్తస్కోర్లు ఢిల్లీ: 19.3 ఓవర్లలో 141 ఆలౌట్ (జెమీమా రోడ్రిగ్స్ 34, సారా బ్రైస్ 23బీ రేణుకా సింగ్ 3/23, వేర్హమ్ 3/25, కిమ్ 2/35).

# మనూ భాకర్‌కు బీబీసీ అవార్డు



ప్రఖ్యాత షూటర్ మనూ భాకర్ బీబీసీ అవార్డుకు ఎంపికైంది. ఆమెను బీబీసీ 'స్పోర్ట్స్ ఉమన్ ఆఫ్ ఇండియా'గా సోమవారం ప్రకటించింది. పారిస్ ఒలింపిక్స్‌లో అద్భుత ప్రదర్శన..న్యూఢిల్లీ: ప్రఖ్యాత షూటర్ మనూ భాకర్ బీబీసీ అవార్డుకు ఎంపికైంది. ఆమెను బీబీసీ 'స్పోర్ట్స్ ఉమన్ ఆఫ్ ఇండియా'గా సోమవారం ప్రకటించింది. పారిస్ ఒలింపిక్స్‌లో అద్భుత ప్రదర్శన కనబర్చినం దుకుగాను భాకర్‌కు ఈ అవార్డు లభించింది. మనూతోపాటు గోల్ఫర్ అదితి అశోక్, పారా షూటర్ అవని లెఖారా, టీమిండియా వైస్-కెప్టెన్ స్మృతీ మంధాన, స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగట్ ఈ అవార్డుకు పోటీపడ్డారు. అయితే ప్రఖ్యాత క్రీడా పాత్రికేయులు, రచయితలతో కూడి జ్యూరీ మనూ భాకర్‌ను ఎంపిక చేసింది. 22 ఏళ్ల భాకర్ పారిస్ ఒలింపిక్స్ 10 మీ. ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత, మిక్స్‌డ్ విభాగాలలో కాంస్య పతకాలు నెగ్గిన సంగతి తెలిసిందే. ఇంకా..పారా ఆర్చర్ శీతల్ దేవి (బీబీసీ ఎమర్జింగ్ ప్లేయర్), భారత మహిళల జట్టు మాజీ సారథి మిథాలీ రాజ్ (జీవిత సాఫల్య), పారా షూటర్ అవని (పారా స్పోర్ట్స్ ఉమన్ ఆఫ్ ద ఇయర్) పురస్కారాలకు ఎంపికయ్యారు. ఇక..చెస్ క్రీడాకారిణి తానియా సచ్‌దేవ్‌ను 'చేంజ్ మేకర్' అవార్డు వరించింది.

# మొదలైంది.. సందడి



దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఓ ప్రధాన టోర్నమెంట్ జరుగుతుండడంతో పాకిస్థాన్‌లో ఎటు చూసినా క్రికెట్ సందడి కనిపిస్తోంది. 1996 వన్డే వరల్డ్‌కప్ తర్వాత భద్రతా కారణాల రీత్యా ఇక్కడ కరాచీ: దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఓ ప్రధాన టోర్నమెంట్ జరుగుతుండడంతో పాకిస్థాన్‌లో ఎటు చూసినా క్రికెట్ సందడి కనిపిస్తోంది. 1996 వన్డే వరల్డ్‌కప్ తర్వాత భద్రతా కారణాల రీత్యా ఇక్కడ ఎలాంటి ఐసీసీ టోర్నీలు జరుగలేదు. మళ్లీ ఇన్నాళ్లకు ఈనెల 19 నుంచి ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి పాక్ ఆతిథ్యమిస్తున్న సంగతి తెలిసిందే. ఇందుకోసం కరాచీ, లాహోర్, రావల్పిండిలోని స్టేడియాలను ఆధునికీకరించారు. ఇక ఎప్పుడెప్పుడా అని పాక్ క్రికెట్ అభిమానులు టోర్నీ కోసం ఆత్రుతగా ఎదురుచూస్తుండగా, బుధవారం ఆరంభ పోరులో పాక్-కివీస్ కరాచీలో తలపడనున్నాయి.

అయితే టీమిండియా పాక్‌కు రాకపోవడంతో అభిమానుల్లో తీవ్ర నిరాశ నెలకొంది. తమ దేశంలో భారత జట్టును కూడా ఇష్టపడతారని, అలాగే విరాట్‌కు పెద్ద ఎత్తున ఫ్యాన్స్ ఉన్నారంటూ స్థానిక దుకాణం యజ మాని మొయిజ్ తెలిపాడు.అందుకే తమ దుకాణంలో పాక్‌తో పాటు భారత జెర్సీలు కూడా అమ్ముడుపోతాయని, గత మూడు రోజుల్లో ఈ రెండింటిని 5000 వరకు అమ్మినట్టు తెలిపాడు. ఇతర మ్యాచ్‌ల సమయాల్లోనూ కోహ్లీ ఫొటోలను ప్రదర్శించేందుకు, అతడి పేరున్న షర్ట్‌లను వేసుకునేందుకు ఇష్టపడతారన్నాడు. మరోవైపు టోర్నీ సందర్భంగా పోలీసులు గట్టి భద్రతను ఏర్పాటు చేశారు.

# వీఐపీ బాక్సు వద్దు



**కరాచీ:** అసలే పాకిస్థాన్ ఆర్థిక ఇక్కట్లలో కూరుకుపోయింది. ఈ తరుణంలో చాంపియన్స్ ట్రోఫీ ఆతిథ్యం పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ)కి దక్కింది. దాంతో కరాచీ, లాహోర్, రావల్పిండి స్టేడియాలను అత్యాధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దాల్సి వచ్చింది. ఇందుకోసం పీసీబీ దాదాపు 600 కోట్ల రూపాయలు వెచ్చించిందని సమాచారం. ఫలితంగా పీసీబీ కూడా ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటోంది. ఇకపోతే..టోర్నీ బ్లాక్‌బస్టర్ భారత్-పాకిస్థాన్ మ్యాచ్ ఈనెల 23న దుబాయ్‌లో జరగనుంది. ఈ పోరును పీసీబీ చీఫ్‌గా మొహిసీన్ నఖ్వీకి దుబాయ్ స్టేడియంలో రూ. 3.47 కోట్ల ఖరీదైన వీఐపీ బాక్సు నుంచి చూసే అవకాశం ఉంది. ఇందులో 30 సీట్లుంటాయి. అయితే నఖ్వీ ఆ బాక్సునుంచి మ్యాచ్‌ను చూసేందుకు నిరాకరించాడు. సాధారణ ఎన్‌క్లోజర్ నుంచే తాను పోటీని వీక్షిస్తానని స్పష్టంజేశాడు. అంతేకాదు..తనకు కేటాయించిన వీఐపీ బాక్సు టిక్కెట్లను అమ్మడం ద్వారా వచ్చిన మొత్తాన్ని పీసీబీ ఖాతాకు జమ చేయాలని ఎమిరేట్స్ క్రికెట్ బోర్డుతోపాటు అంతర్జాతీయ క్రికెట్ మండలికి అతడు సూచించాడు.

# పార్ట్ టైం.. ఫుల్ టైం.. ఎవరికైనా ఇది బెస్ట్ బిజినెస్..

# రిస్క్ లేకుండానే లాభాలు..

తక్కువ పెట్టుబడి, రిస్క్ లేని వ్యాపారం చేయడమే మీ లక్ష్యమా ? ఎంత ప్రయత్నించినా సరైన జాబ్ దొరక్క స్వయం ఉపాధి పొందే మార్గం కోసం వెతుకుతున్నారా ? ఉద్యోగం వదిలేసి పూర్తి స్థాయిలో బిజినెస్ చేయాలని కోరుకునేవారికైనా.. లేకపోతే పార్ట్ టైంగా ఇంట్లో ఉంటూ సంపాదించుకోవాలని ఆశించేవారికి ఇది అద్భుతమైన బిజినెస్ ఐడియా. ఈ వ్యాపారంలో రిస్క్ లేకుండానే మంచి లాభాలు దక్కించుకోవచ్చు. ఆ వివరాలేంటో చూద్దాం..నేటి కాలంలో భార్యా భర్త ఇద్దరూ జాబ్ చేయకపోతే ఇల్లు గడవడం కష్టం. కొంతమందికి వ్యాపారం చేయాలనే ఇష్టం ఉన్నా పెట్టుబడి పెట్టే స్థోమత ఉండదు. ఒకవేళ పెట్టినా ఉన్న కాస్త డబ్బు నట్టేట్లో మునిగిపోతుందనే భయం ఉంటుంది. రిస్క్ తీసుకుని టెన్షన్ మీదేసుకోవడం కంటే నెలఖారుకు కచ్చితంగా బ్యాంకు ఖాతాలో పడే శాలరీనే బెటర్ అని సర్దుకుపోతుంటారు. ఇక నిరుద్యోగుల పరిస్థితి మరీ దారుణం. సంపాదన లేక, ఇంటా బయటా సూటిపోటి మాటలు పడలేక నానా అగచాట్లు, అవమానాలు పడుతుంటారు. ఏదైనా సొంతంగా చేసుకుందామన్నా ఎవరూ నమ్మి ఒక్క రూపాయి కూడా ఇచ్చేందుకు ముందుకు రారు. ఇంట్లోనే ఉంటూ నెలకు ఇంత ఆదాయం ఠంచనుగా వచ్చే మార్గం ఉందంటే అది ఇదే. పార్ట్ టైం, ఫుల్ టైం అని తేడా లేకుండా నచ్చినట్టుగా ఈ బిజినెస్ చేసుకోవచ్చు. మరి, ఆ వివరాలేంటో తెలుసుకుందామా..కష్టం, తెలివితేటలే పెట్టుబడి..భారతదేశంలో సూప్ వ్యాపారం ప్రస్తుతం లాభాదాయకమైన బిజినెస్ ఐడియాల్లో ఒకటి. తక్కువ బడ్జెట్‌తో ఇంటి నుంచే సూప్ వ్యాపారాన్ని ప్రారంభించవచ్చు. చిన్నస్థాయితో మొదలుపెట్టి క్రమంగా మీ తెలివితేటలను ఉపయోగించి పెద్ద బిజినెస్?గా మార్చుకోవచ్చు. ఎందుకంటే, ప్రస్తుతం అందరికీ ఆరోగ్యంపై శ్రద్ధ పెరుగుతోంది. ఉద్యోగరీత్యా టైం లేని వారు ఇంట్లో



తయారుచేసిన సూప్‌లు ఎగబడి కొంటారు. మార్కెట్లో వీటికి మంచి డిమాండ్ ఉంది. మీ కష్టం, తెలివితేటలే, కాస్త పాకశాస్త్ర ప్రావీణ్యం జోడించి హెల్తీ, టేస్టీ రెసిపీలు వండివారిస్తే.. రోజూ 10 నుంచి 20 ఆర్డర్లు వచ్చినా మీ పంట పండినట్టే. ఒక ఉద్యోగికి ఆఫీసులో పనిచేస్తే వచ్చే డబ్బు మీరు ఇంట్లోనే ఉండి సంపాదించవచ్చు.రూ.250తో నెలవారీ 'సిప్'తక్కువ బడ్జెట్‌తో ఇంటి నుంచి సూప్ వ్యాపారానికి అయ్యే పెట్టుబడి, లాభాలు :పెట్టుబడి : రూ.10,000-రూ.20,000 లోపే. ఇంట్లో ఎలాగూ సామాగ్రి ఉంటుంది కాబట్టి అంతకంటే తక్కువ కూడా కావచ్చు.

లాభం వివరాలు :1. సగటు అమ్మకపు ధర : ప్రతి సర్వింగ్‌కు రూ.50-రూ.1002. రోజువారీ అమ్మకాలు : 10-20 సర్వింగ్‌లు (అంచనా)3. నెలవారీ అమ్మకాలు : రూ.15,000- రూ.40,0004. లాభశాతం : 30-50% ( పెట్టుబడి, ఇతర ఖర్చులు పోను)5. నెలవారీ లాభం : రూ.4,500-రూ.20,000 వరకూ6. వార్షిక లాభం:పెంచండి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# విశ్వనాయకుడిని ఆదుకున్న ఇళయరాజా

ఇసై జ్ఞాని ఇళయరాజా బహుముఖ ప్రజ్ఞాశాలి. కమల్ హాసన్ సొంత అన్నలాగా భావిస్తారు. కమల్ హాసన్ స్టార్ గా ఎదిగే క్రమంలో ఘనవిజయం సాధించిన అనేక చిత్రాలు ఇళయరాజా స్వరకల్పనలో వెలుగు చూశాయి. కమల్ హాసన్ తమ 'రాజ్ కమల్' బ్యానర్ పై రూపొందించిన పలు చిత్రాలకు ఇళయరాజా స్వరాలతోనే సాగారు. కమల్ నిర్మాతగా రూపొందిన తొలి చిత్రం 'రాజాపారవై' ఆ సినిమా తెలుగు వర్షన్ 'అమవాస్య చంద్రుడు' కూడా ఇళయరాజానే స్వరకల్పన చేశారు. ఆ తరువాత కమల్ నిర్మించిన చిత్రాలలో 'సతి లీలావతి' వరకు ఇళయరాజానే బాణీలు కట్టారు. 'ద్రోహి చాచి 420 సినిమాలకు కమల్ వేరే మ్యూజిక్ డైరెక్టర్స్ తో సాగారు. అలాగే తన దర్శకత్వంలో నిర్మించి, నటించిన 'హే రామ్' చిత్రానికి తొలుత ప్రఖ్యాత వయొలినిస్ట్ ఎల్.సుబ్రహ్మణ్యంతో మ్యూజిక్ కంపోజ్ చేయించారు కమల్. మరి టైటిల్స్ లో ఇళయరాజా పేరు కనిపిస్తుంది కదా! అదెలా అంటే అక్కడే ఉంది అసలు కథ.

కమల్ హాసన్ సూచనల మేరకు ఎల్.సుబ్రహ్మణ్యం 'హే



రామ్'కు బాణీలు కట్టారు. సుబ్రహ్మణ్యం స్వరాలతోనే సాగిన పాటలను కూడా చిత్రీకరించారు. అయితే ఫైనల్ సౌండ్ మిక్సింగ్ కు వచ్చే సరికి సుబ్రహ్మణ్యం పేచి పెట్టారు. తనకు కోటి రూపాయలు ఇస్తేనే చేస్తానని అన్నారు. సినిమా పూర్తయ్యే సమయానికి అంత సొమ్మును ఒక్క సంగీత దర్శకునికే చెల్లించే పరిస్థితి కమల్ వద్ద లేదు. దాంతో తాను అన్నగా అభిమానించే ఇళయరాజా వద్దకు వెళ్ళారు కమల్. సుబ్రహ్మణ్యం బాణీలతో రూపొందిన పాటల చిత్రీకరణ కూడా పూర్తయిందని, వాటిని తొలగించి, ఇళయరాజా ట్యూన్స్ తో రూపొందే పాటలను మళ్ళీ షూట్ చేస్తానని కమల్ అన్నారు. అయితే మళ్ళీ అది కమల్ కు ఖర్చుతో కూడుకున్న పని అవుతుంది కదా అని ఇళయరాజా ఓ ఆలోచన చేశారు. తెరకెక్కించిన ఆ పాటలను తొలగించకుండానే, సుబ్రహ్మణ్యం మ్యూజిక్ ఉపయోగించకుండా తన స్వరాలతో పాటలు కంపోజ్ చేస్తానని ఇళయరాజా తెలిపారు. అలా కమల్ కు ఖర్చు పెరగకుండా ఇళయరాజా ఆదుకున్నారు. ఇంతకూ సుబ్రహ్మణ్యం ఆ రోజుల్లోనే కోటి రూపాయలు డిమాండ్ చేసేంత క్రేజ్ లేకపోయినా,

ఎందుకలా అన్నారు? ఈ ప్రశ్నకు సుబ్రహ్మణ్యం తరువాతి రోజుల్లో సమాధానం చెప్పారు. అదేంటంటే – 'హే రామ్'లోని అంశం హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా ఉందని భావించి, తనను ఎవరైనా ఏమైనా చేస్తారేమో అనే భయంతోనే అలా అన్నానని వివరించారు.

# అతనితో రెండో పెళ్లికి సమంత గ్రీన్ సిగ్నల్.. జీవితాంతం నా చెయ్యి పట్టుకొనే..

గత కొద్ది రోజులుగా హీరోయిన్ సమంత రెండో పెళ్లి గురించి విపరీతమైన ప్రచారం జరుగుతోంది.అక్కినేని నాగ చైతన్య సమంత ప్రేమ వివాహం చేసుకున్నారు.2017లో వీరి వివాహం జరిగింది. పెళ్లైన కొన్నాళ్లకే వీరి మధ్య అభిప్రాయభేదాలు తలెత్తడంతో ఈ జంట విడాకులు తీసుకున్నారు.ఇద్దరి మధ్య విభేదాలు రావడంతో ఈ జంట 2021లో విడిపోతున్నట్లు ప్రకటించారు.



సమంతతో విడాకులు తీసుకున్న తర్వాత నాగ చైతన్యను శోభితను రెండో వివాహం చేసుకున్నారు.సమంత మాత్రం సింగిల్‌గానే ఉంటున్నారు.నాగ చైతన్యతో విడాకులు తర్వాత సమంత తెలుగు సినిమాలు చేయడం కూడా తగ్గించేశారు.ఆమె బాలీవుడ్ సినిమాలు చేయడానికి ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నారు.ఇదిలా ఉంటే సమంతకు రెండో పెళ్లికి సంబంధించి చాలా కాలంగా ప్రచారం జరుగుతోంది. కానీ సమంత మాత్రం తాను రెండో పెళ్లి చేసుకోను అని మాత్రం ఎక్కడా కూడా చెప్పడం లేదు. సమంత రెండో పెళ్లి గురించి ఓ వార్త నెట్టింట సంచలనంగా మారింది. గత కొంతకాలంగా సమంత బాలీవుడ్ దర్శకుడు రాజు నిడుమోరుతో డేటింగ్ చేస్తోన్నట్టు ప్రచారం జరుగుతోంది.వీరిద్దరు చాలాకాలంగా ప్రేమలో ఉన్నారనే ప్రచారం జరుగుతోంది.సమంత నటించిన 'ఫ్యామిలీ మ్యాన్' వెబ్ సిరీస్‌కు రాజు నిడుమోరు దర్శకత్వం వహించారు. సమంత ఇటీవల నటించిన 'సిటాడెల్' వెబ్ సిరీస్‌కు సైతం రాజు నిడుమోరు దర్శకత్వం వహించారు. ఫ్యామిలీ మ్యాన్ వెబ్ సిరీస్ సమయంలోనే వీరిద్దరి మధ్య ప్రేమకు బీజం పడినట్టు వార్తలు వస్తున్నాయి. అయితే రాజు నిడుమోరుకు ఇప్పటికే పెళ్లైంది. త్వరలోనే ఆయన ప్రచారం జరుగుతోంది.

# ఇద్దరికీ కలిసొచ్చిన నిర్ణయం!



గత యేడాది డిసెంబర్ 5న విడుదలైన 'పుష్ప -2'సినిమా ఆ ఇయర్ బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. ఆ మూవీ జనవరి 6వ తేదీకి రూ. 1831 కోట్ల గ్రాస్ ను వసూలు చేసిందని మైత్రీ మూవీ మేకర్స్ తెలిపారు. తెలుగులో రూపుదిద్దుకున్న ఓ సినిమా పాన్ ఇండియా స్థాయిలో విడుదలై ఈ స్థాయి కలెక్షన్స్ ను కొల్లగొట్టడం అనేది 'బాహుబలి -2' తర్వాత ఇదే. ఈ మూవీ విడుదలైన రోజు నుండి రకరకాల వివాదాలలో చిక్కుకుని, రకరకాల అడ్డంకులను అధిగమించి ఈ స్థాయికి చేరుకుంది. తాజాగా 'పుష్ప -2' మూవీ రూ. 1871 కోట్ల రూపాయలను ఫిబ్రవరి 17 వరకూ వసూలు చేసినట్టు మేకర్స్ తాజాగా ప్రకటించారు.ఇక్కడ గమనించాల్సిన విషయం ఒకటి ఉంది. 'పుష్ప -2' విడుదల రోజునే హిందీ చిత్రం 'ఛావా' కూడా విడుదల కావాల్సింది. కానీ కారణం ఏమైనా 'ఛావా' నిర్మాతలు వెనక్కి తగ్గారు. ఓ రకంగా చూసుకుంటే ఇది గొప్ప, తెలివైన నిర్ణయం! ఎందుకంటే... పట్టుదలకు పోయి 'పుష్ప-2', 'ఛావా' చిత్రాలు ఒకే రోజు వచ్చి ఉంటే... రెండింటికి ఈ స్థాయి కలెక్షన్స్ వచ్చేవి కాదు... ఇవాళ 'ఛావా' కూడా బాలీవుడ్ లో చక్కని ఓపెనింగ్స్ తో విజయపథంలో సాగిపోతోంది. ముందు అనుకున్నట్టు డిసెంబర్ 6న 'ఛావా' వచ్చి ఉంటే... పరిస్థితి వేరలా ఉండేది.'పుష్ప-2', 'ఛావా' రెండూ భిన్నమైన కథలతో తెరకెక్కిన సినిమాలు. ఒకటి ఎర్రచందనం స్మగ్లర్ కథ అయితే... మరొకటి దేశం కోసం, ధర్మం కోసం ప్రాణాలను అర్పించిన శివాజీ తనయుడు శంభాజీ మహరాజ్ కథ. మరాఠా ప్రజలు 'శివాజీలా జీవించు... శంభాజీలా మరణించు' అని చెబుతుంటారు. ధర్మం కోసం శివాజీ పోరాటం చేస్తే, ధర్మాన్ని వీడటం ఇష్టం లేని శంభాజీ ప్రాణత్యాగం చేశాడు. అలాంటి యోధుడి కథ 'పుష్ప-2'తో వచ్చి ఉంటే ఎలా ఉండేదో ఊహించుకోవడం కూడా కష్టమే. అయితే ఈ రెండు సినిమాలలో నాయికగా నటించింది రశ్మికా మందణ్ణ కావడంతో ఖచ్చితంగా ప్రేక్షకులు, విమర్శకులు ఈ రెండు సినిమాలను ఒకదానితో ఒకటి పోల్చి చూసేవారు. అప్పుడు కథాపరంగా 'పుష్ప-2' తేలిపోయేది. అదే సమయంలో మేకింగ్ పరంగా 'ఛావా' నిలిచేది కాదు. రెండు సినిమాల్లోనూ యాక్షన్ సీన్స్ భారీగా ఉన్నా... పిక్చరైజేషన్ లో 'పుష్ప-2'ది పై చేయి అయ్యేది... ఎమోషన్ పరంగా 'ఛావా'ది పై చేయి అయ్యేది. దాంతో మూవీ లవర్స్ రెండు వర్గాలుగా చీలిపోయే వారు. 'పుష్ప-2'కు కొందరు కొమ్ముకాస్తే... 'ఛావా'కు మరికొందరు కొమ్ముకాసేవారు. దీనికి తోడు దక్షిణాది సినిమా, ఉత్తరాది సినిమా అని సోషల్ మీడియాలో అడ్డమైన రాతలూ రాసి... వివాదాలు సృష్టించే వర్గం ఉండనే ఉంది. ఆరకంగా ఈ రెండు సినిమాలకూ భారీ నష్టం జరిగి ఉండేది.ఇవాళ 'పుష్ప-2' బాక్సాఫీస్ బరిలో తన ఆటను ముగించిన తర్వాత 'ఛావా' ఆ గేమ్ షురూ చేసి కంటిన్యూ చేస్తోంది. ఈ మొత్తం ఆటలో విజేత అంటే రశ్మికా మందణ్ణ అనే చెప్పాలి. 'ఛావా' తొలి నాలుగు రోజుల్లోనే దాదాపు రూ. 150 కోట్ల గ్రాస్ ను కొల్లగొట్టింది. రాబోయే రోజుల్లో ఈ సినిమా ఖచ్చితంగా రూ. 500 కోట్ల క్లబ్ లో చేరుతుందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. సో... డిసెంబర్ 5న 'పుష్ప-2'కు దారి వదిలి 'ఛావా' మేకర్స్ మంచి పనిచేశారు. వారు తీసుకున్న ఆ నిర్ణయం కారణంగా కలెక్షన్స్ రూపంలో దాని ప్రతిఫలం కనిపిస్తోంది.

# ఆ మాజీ సీఎంతో రమ్యకృష్ణకు సంబంధం..బయటపెట్టిన దర్శకుడు



నటి రమ్యకృష్ణకు ఎంతటి ఫాలోయింగ్ ఉందో అందరికి తెలిసిన విషయమే. ఒకప్పుడు హీరోయిన్‌గా, ఇప్పుడు క్యారెక్టర్ ఆరిస్టుగా రాణిస్తుందామె. ముఖ్యంగా 1990ల్లో స్టార్ హీరోయిన్‌గా తెలుగు ఇండస్ట్రీని షేక్ చేసింది అమ్మడు. చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జున వంటి స్టార్ హీరోల సరసన నటించి మంచి గుర్తింపు దక్కించుకుంది. గ్లామర్ డ్రెస్‌ల్లో కనిపించడానికే భయపడే సమయంలో బికినితో కనిపించి అభిమానులకు రమ్యకృష్ణ గట్టి షాకిచ్చారు. ఇదే సమయంలో యంగ్ హీరోల సరసన కూడా నటించి మెప్పించింది.ఒకనొక దశలో దేశంలో అత్యధిక రెమ్యూనరేషన్ తీసుకున్న హీరోయిన్‌గా రమ్యకృష్ణ చరిత్ర సృష్టించారు.ఇదే సమయంలో తమిళ, కన్నడ భాషల్లో కూడా నటించి మంచి గుర్తింపు దక్కించుకుంది. ఆ తర్వాత కొత్తతరం హీరోయిన్లు ఎంట్రీ ఇవ్వడంతో రమ్యకృష్ణ హవా తగ్గిపోయింది. దీంతో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా అవతారం ఎత్తారామె. హీరో, హీరోయిన్లకు తల్లి పాత్రల్ల కనిపిస్తూ అలరిస్తున్నారు. ముఖ్యంగా బాహుబలి సినిమా తరువాత రమ్యకృష్ణ ఫాలోయింగ్ అమాంతం పెరిగిపోయింది.ఇంకా చెప్పాలంటే రమ్యకృష్ణ కెరీర్ బాహుబలి సినిమాకు ముందు, బాహుబలి తర్వాత అన్నట్టుగా మారిపోయింది పరిస్థితి.శివగామిగా రమ్యకృష్ణ తన విశ్వరూపాన్ని చూపించారు. ముఖ్యంగా తమిళంలో స్టార్ హీరోలతో అందరితోనూ రమ్యకృష్ణ నటించారు. అసలు రమ్యకృష్ణ పేరు చెప్పగానే మొదటగా గుర్తుకు వచ్చేది నరసింహ సినిమానే. ఆ సినిమాలో నీలాంబరి పాత్రలో రమ్యకృష్ణ నటన గురించి ఎంత చెప్పుకున్న తక్కవే. రజనీకాంత్‌ను డామినేట్ చేసేలా రమ్యకృష్ణ నటించారు.

# అనుపమకు 'డ్రాగన్' బర్త్ డే గిఫ్ట్ అయ్యేనా

:మలయాళ చిత్రం 'ప్రేమమ్' 2015లో చిత్రసీమలోకి అడుగుపెట్టిన అనుపమా పరమేశ్వరన్ ఈ దశాబ్ద కాలంలో దక్షిణాది భాషా చిత్రాలన్నింటిలోనూ నటించి నటిగా తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. మలయాళ సినిమాల్లో తొలిసారి నటించినా... ఆ తర్వాత సంవత్సరమే 'అ...ఆ' తెలుగు రంగంలోకి అడుగపెట్టింది. అంతేకాదు... మలయాళంలో 'ప్రేమమ్'లో చేసిన పాత్రనే తెలుగు రీమేక్ లోనూ చేసింది. 'అగరొత్తుల కురులే వలగ విసిరేసి' కుర్రకారు గుండెల్లో సెగలు రేపింది. అదే యేడాది 'కోడి' మూవీతో కోలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది.

దిల్ రాజ్ బ్యానర్ లో రూపుదిద్దుకున్న 'శతమానం భవతి' చిత్రం అనుపమా పరమేశ్వరన్ కు మంచి విజయాన్నే కాదు చక్కని పేరూ తెచ్చిపెట్టింది. ఈ సినిమా జాతీయ స్థాయిలో ఉత్తమ వినోదాత్మక చిత్రం అవార్డుతో పాటు రాష్ట్ర స్థాయిలో ఐదు నందీ అవార్డులనూ గెలుచుకుంది. ఆ తర్వాత అనుపమా తెలుగులో చేసిన చిత్రాలేవీ పెద్దంత కమర్షియల్ సక్సెస్ సాధించలేదు. కానీ తమిళ రీమేక్ వచ్చిన 'రాక్షసుడు' ఫర్వాలేదనిపించింది. ఇక మూడేళ్ళ క్రితం వచ్చిన 'రౌడీ బాయ్స్' నుండి అనుపమా



కాస్తంత గ్లామర్ ట్రీట్ ఇవ్వడం మొదలెట్టింది. అప్పటి వరకూ పక్కింటి అమ్మాయిలా కనిపించిన అనుపమా కుర్రాళ్ళ డ్రీమ్ గర్ల్ గా మారిపోయింది. 'కార్తికేయ -2' లో పద్ధతి గల పాత్ర చేసినా... 'టిల్లు స్క్వేర్'లిప్ లాక్స్ తో సందడి చేసేసింది. గ్లామర్ పాత్రలకు అనుపమా న్యాయం చేస్తుందని ఆ సినిమా నిరూపించింది.పద్ధతిగల పాత్రల మీదుగా అందాల ఆరబోతకు జండా ఊపేసిన అనుపమా పరమేశ్వరన్ 'బట్లర్ ఫ్లై' వంటి లేడీ ఓరియంటెడ్ థ్రిల్లర్ మూవీలోనూ నటించింది. అలానే థాట్ ప్రొవోకింగ్ షార్ట్ ఫిల్మ్స్ సైతం చేసింది. ఇప్పుడు కూడా తెలుగులో 'పరదా' సినిమాలో అర్థవంతమైన పాత్రను పోషించింది. ఇవే కాకుండా 'బైసన్', లాక్ డౌన్, పెట్ డిటెక్టివ్, మరీచిక' వంటి సినిమాలలో అనుపమా నటిస్తోంది. ఫిబ్రవరి 21న రాబోతున్న 'డ్రాగన్'లో అనుపమా పరమేశ్వరన్... ప్రదీప్ రంగనాథన్ సరసన నటించింది. ఇది కూడా యూత్ ఫుల్ ఎంటర్ టైనరే! 'లవ్ టుడే' ఇప్పటికే యూత్ ను అట్రాక్స్ చేసిన ప్రదీప్ రంగనాథన్ లేటెస్ట్ మూవీ 'డ్రాగన్' కూడా హిట్ అయితే... అది అనుపమకు అభిమానులు అనుకోవచ్చు.

# తారకరత్న రెండో వర్ధంతి..

## భార్య ఎమోషనల్ పోస్ట్



నటుడు నందమూరి తారకరత్న మరణించి రెండేళ్లు పూర్తయింది. 2023 జనవరి 27న యువగళం పాదయాత్రలో పాల్గొన్న ఆయన తీవ్ర అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. గుండెపోటు రావడంతో ఆయన్ను తొలుత కుప్పంలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ప్రత్యేక అంబులెన్స్‌లో బెంగళూరులోని నారాయణ హృదయాలయ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ రెండు వారాలకు పైగా మృత్యువుతో పోరాడుతూ ఫిబ్రవరి 18న మృతి చెందారు. ఆయన ఆయన వర్ధంది.

# పాతికేళ్ళ పకపకల 'ఇ.వి.వి.సినిమా'

సరిగా పాతికేళ్ళ క్రితం అంటే 2000 ఫిబ్రవరి 18న 'ఇ.వి.వి. సినిమా' బ్యానర్ పై రూపొందిన తొలి చిత్రం 'చాలా బాగుంది' విడుదలయింది. అప్పటికే తన హాస్య చిత్రాలతో తెలుగువారిని విశేషంగా ఆకట్టుకున్న ఇ.వి.వి. సత్యనారాయణ తొలిసారి నిర్మాతగా మారి 'ఇ.వి.వి. సినిమా' బ్యానర్ నెలకొల్పి తొలి ప్రయత్నంగా 'చాలా బాగుంది' నిర్మించి, దర్శకత్వం వహించారు. తన గురువు జంధ్యాల చూపిన బాటలోనే పయనిస్తూ, ఎలాంటి కథకైనా హాస్యం అద్ది విజయాలను చవిచూశారు ఇ.వి.వి. సత్యనారాయణ. నిర్మాతగా తన మొదటి సినిమా 'చాలా బాగుంది'లోనూ అదే పంథాను అనుసరించారు. 'చాలా బాగుంది' కథలో బరువుంది, దరువుంది, నవ్వులున్నాయి, పువ్వులున్నాయి – నవరసాలనూ మిళితం చేసి ఆ చిత్రం రూపొందించారు ఇ.వి.వి. ఈ సినిమాలో శ్రీకాంత్ వడ్డే నవీన్ హీరోలుగా నటించగా, మాళవిక ఆషా షైనీ



హీరోయిన్స్. ఈ సినిమాలో మాళవిక తండ్రిగా నటించిన ప్రముఖ రచయిత ఎల్.బి.శ్రీరామ్‌మంచి మార్కులు సంపాదించారు. ఆ తరువాత రచనకు దూరంగా జరిగి, నటనలోనే సాగారు ఎల్బీ శ్రీరామ్.తొలి చిత్రంతోనే విజయం సాధించిన 'ఇ.వి.వి. సినిమా' బ్యానర్, తరువాత "మా ఆవిడ మీదొట్టు మీ ఆవిడ చాలా మంచిది, తొట్టి గ్యాంగ్, ఆరుగురు పతివ్రతలు, నువ్వంటే నాకిష్టం, కితకితలు, అత్తిలి సత్తిబాబు, ఫిట్టింగ్ మాస్టర్, కత్తి కాంతారావు" వంటి చిత్రాలను నిర్మించింది. ఈ చిత్రాలన్నీ ఇ.వి.వి. సత్యనారాయణ దర్శకత్వంలోనే రూపొందాయి. ఈ చిత్రాలలో సింహభాగం ఇ.వి.వి. తనయుడు అల్లరి నరేశ్ హీరోగా నటించడం విశేషం! వీటిలో'నువ్వంటే నాకిష్టం' సినిమాలో ఇ.వి.వి. సత్యనారాయణ ఇద్దరు తనయులు ఆర్యన్ రాజేశ్ అల్లరి నరేశ్ హీరోలుగా నటించడం మరో విశేషం! ఇ.వి.వి మరణానంతరం ఆయన తనయులు 'ఇ.వి.వి. సినిమా' పతాకంపై మళ్ళీ సినిమాలు తీసే ప్రయత్నం చేశారు. తన అన్న ఆర్యన్ రాజేశ్ నిర్మాతగా, తాను హీరోగా 'బందిపోటు' అనే చిత్రంలో నటించారు.

# సలార్ గురించి పృథ్వీరాజ్ మరోసారి కామెంట్..



ఈ మధ్యకాలంలో తరచూ హీరో ప్రభాస్,సలార్ గురించి ఎక్కువగా మాట్లాడుతున్నారు పృథ్వీరాజ్ సుకుమారన్. ప్రభాస్‌తో ఆయన సలార్ చిత్రంలో నటించారు. 2023 ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం కలెక్షన్ల సునామీ సృష్టించింది. గత ఏడాది ఫిబ్రవరి 16న ఓటీటీలోకి అందుబాటులోకి వచ్చింది. ఈ యాక్షన్ థ్రిల్లర్ అప్పటినుంచి ఇప్పటికీ ట్రెండింగ్‌లో ఉంది. ఓటీటీలో టాప్ 10లో స్థానంలో ఉంది. దీనిపై పృథ్వీరాజ్ సుకుమారన్ స్పందించారు."365 రోజుల నుంచి ఇప్పటికీ ట్రెండింగ్‌లో ఉంది. అద్భుతమైన థియేటర్ రన్ తర్వాత మా చిత్రం ఓటీటీలోకి అడుగుపెట్టింది. అక్కడ కూడా రికార్డ్ తిరగరాసింది. ఇది నేనెప్పుడూ ఊహించలేదు. ఇది కేవలం రికార్డు కాదు.. మా ప్రేక్షకుల ప్రేమ, వారి అభిమానానికి నిదర్శనం. ఈ ప్రయాణం నిజంగా మరపురానిదిగా చేసినందుకు అన్ని ప్రాంతాల ప్రేక్షకులకు ధన్యవాదాలు" అని అన్నారు. మొదట నెట్‌ఫ్లిక్స్ వేదికగా తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో 'సలార్' స్ట్రీమింగ్ అయింది. ఆ తర్వాత జియో హాట్‌స్టార్ వేదికగా హిందీ వెర్షన్ స్ట్రీమింగ్‌లోకి వచ్చింది. ఇది గతేడాది నుంచి ఇప్పటివరకూ టాప్ 10లో ట్రెండింగ్ అవుతోంది. దీంతో ప్రభాస్, పృథ్వీ, ప్రశాంత్ నీల్ ఫ్యాన్స్ ఆనందిస్తున్నారు. సోషల్ మీడియా పెడుతున్నారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861